# పాత పాటలు



**PATHAPATALU**

First Edition : 2006



**Price**: Rs-40/-



ఈ పుస్తకం కోసం ఎన్నో జాగ్రత్తలు తీసుకోవటం జరిగింది. అయినా పొరపాట్లు జరగడానికి
అవకాశం ఉండవచ్చు. మాకు తెలిపిన మలిముద్రణలో సవరించగలము.

# పాత పాటలు

**SARASWATHI PUBLICATION**

VIJAYAWADA - 520 002.

## పాండురంగ మహాత్మ్యం హే కృష్ణా ఘంటసాల

సాకీ: హేకృష్ణా ముకుందా! మురారీ
జయకృష్ణ ముకుందా మురారీ
జయగోవింద బృందావిహారి ॥కృష్ణా॥
దేవకీపంట వసుదేవువెంటా యమునననునడిరేయిదాటితివంటా
వెలసితవంటా నందునియింటా రేపల్లె యిల్లాయెనంటా
నీ పలుగాచి పనులకు గోపెమ్మ కోపించి
నినురోట బంధించెనంటా
ఊపునపోయి మాకులగూలిచి శాపాలు బాపితివంటా ॥కృష్ణా॥
అమ్మాతమ్ముడుమున్నతినెను- చూడమ్మాఅని రామన్న తెలుప
అన్నా అని చెవి నులిమి యశోద యేదన్నా నీ నోరుచూపుమనగా
చూపితివట నీనోట బాపురే పదునాల్గు భువనభాండమ్ముల
ఆ రూపము గనిన యశోదకు
తాపము నశించి జన్మధన్యతగాంచెన్ ॥కృష్ణా॥
కాళీయఫణిపధ జాలానఝణఝణ కేళిఘటించిన గోపకిశోరా
సంసాదిదావన గర్వాపహారా హింసావిదూరా
పాపవిదారా ॥కృష్ణా॥

2



కస్తూరీతిలకం లలాట ఫలకే వక్షస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌక్తికం కరతలే వేణురి కరే కంకణం
సర్వాంగే హరీచందనంచ కలయున్ కంఠేచముక్తావళీం
గోపస్త్రీ పరివేష్టితో విజయతే గోపాల చూడామణి
లలిత లలిత మురాళిస్వరాళి పులకిత వనపాళీ గోపాళీ ॥కృష్ణా॥
విరళికతనవ రాసకేళీ వనమాలీ శిఖిపించమౌళి

## రంగులరాట్నం నడిరేయి ఘంటసాల,ఎస్.జానకి

ప) నడిరేయి ఏజాములో స్వామి నినుచేర దిగివచ్చునో
తిరుమల శిఖరాలు దిగివచ్చునో ॥నడి॥
చ) మముగన్న మాయమ్మ అలివేలు మంగమ్మ
పతిదేవు ఒడిలోన మురిసేటివేళ
స్వామి చిరునవ్వు వెన్నెలలు కురిసేటివేళ
విభునికి మామాట వినిపించవమ్మా
ప్రభువుకు మా మనవి వినిపించవమ్మా
చ) ఏడేడు శిఖరాలు నే నడువలేను ఏ పాటీ కానుకలందించగలను
వెంకన్న పాదాలు దర్శించలేను
నేను వివరించి నా బాధ వినిపించలేను
అమ్మా! మముగన్న మాయమ్మ అలివేలు మంగా ॥విభుని
చ) కలవారినేగాని కరుణించలేడా- నిరుపేదమొరలెవినిపించుకోడా
కన్నీటి బ్రతుకుల కనలేనివాడా
స్వామి కరుణామయుడన్న బిరుదేలనమ్మా
అడగవె మా తల్లి అనురాగవల్లి- అడగవె మాయమ్మ
అలివేలుమంగా ॥నడి॥

## రాము రారా కృష్ణయ్య ఘంటసాల

సాకి: దీనుల కాపాడుటకు దేవుడే ఉన్నాడు
దేవుని నమ్మినవాడు ఎన్నడూ చెడిపోడూ

ఆకలికి అన్నము వేదనకు ఔషదం
పరమాత్ముని సన్నిధికి రావే ఓ మనసా

ప) రారా కృష్ణయ్యా రారా క్రిష్ణయ్యా
దీనులను కాపాడ రారా క్రిష్టయ్యా ॥రారా॥

చ) మా పాలిటి ఇలవేలుపు నీవేనయ్య
యెదురుచూచు కన్నులలో కదిలేవయ్యా
పేదల మొరలాలించే విభుడవు నీవే
కోరిన వరముల నొసగే వరదుడు నీవే ॥పేద॥

అజ్ఞానపు చీకటికి దీపము నీవే
అన్యాయము నెదిరించే ధర్మము నీవే
నీవే క్రిష్ణా నీవే క్రిష్ణా నీవే క్రిష్ణా ॥రారా॥

చ) కుంటివాని నడిపించే బృందావనం
గుడ్డివాడు చూడగలుగు బృందావనం
మూఢునికి జ్ఞానమొసగు బృందావనం
మూగవాని పలికించే బృందావనం
అందరిని ఆదరించు సన్నిధానం
అభయమిచ్చి దీవించే సన్నిధానం సన్నిధానం ॥రారా॥

చ) కరుణించే చూపులతో కాంచవయ్యా
శరణొసగే కరములతో కావవయ్యా
మూగవాని పలికించి మురిసేనయ్యా
కన్నతల్లి స్వర్గంలో మురిసేనయ్యా
నన్నుచూచి బాధలన్నియు మరిచేనయ్యా
ఆధారము నీవేరా రారా కృష్ణా ॥నిన్ను॥ ॥రారా॥

**అప్పుచేసి పప్పుకూడు** **కాశీకిపోయాను** **ఘంటసాల,లీల**

3



ప)అ: కాశీకిపోయాను రామాహరే
గంగతీర్థము తెచ్చాను రామాహరే **2**

ఆ: కాశీకిపోలేదు రామాహరే
ఊరి కాల్వలో నీళ్ళండి రామాహరే
మురుకుకాల్వలో నీళ్ళండి రామాహరే

చ)అ. శ్రీశైలమెళ్ళాను రామాహరే
శివుని విబూది తెచ్చాను రామాహరే

ఆ. శ్రీశైలం పోలేదు రామాహరే
శివుని విబూది తేలేదు రామాహరే
ఇది కాష్టంలో బూడిద రామాహరే

చ)అ. అన్నమక్కరలేదు రామాహరే
నేను గాలి భోంచేస్తాను రామాహరే
ఉత్తగాలి భోంచేస్తాను రామాహరే

ఆ. గాలితోపాటుగా రామాహరే
వీరు గారెలే తింటారు రామాహరే
నేతిగారెలే తింటారు రామాహరే

చ) కైలాసమెళ్ళాను రామాహరే
శివుని కళ్లారా చూసాను రామాహరే
రెండు కళ్ళారా చూసాను రామాహరే

ఆ. కైలాసమెళితేను రామహరే
నంది తన్ని పంపించాడు రామాహరే
బాగా తన్ని పంపించాడు రామాహరే

చ)అ. ఆలుబిడ్డలు లేరు రామాహరే
నేను ఆత్మయోగినండి రామాహరే

ఆ. ఆ మాట నిజమండీరామాహరే

నేను అందుకే వచ్చాను రామాహరే 2

**భీష్మ** **మనసులోని** **శ్రీనివాస్.సుశీల**

ప)ఆ. మనసులోని కోరిక తెలుసు నీకు ప్రేమికా 2
అ. మనసులోని కోరిక తెలుసు ప్రేమ మాలికా 2
చ)ఆ. ప్రియుని పఠము పాడుట వింత వింత వేడుక
అ. ఆ....ఆ.......ఆ...... ॥ప్రియుని॥
ఆ. పడతి చేతి మహిమవలన 2
పఠము పాడే గీతికా ॥మనసు॥
చ)ఆ. చెలియనీదు ప్రేమయే విలువలేని కానుక
ఆ. ఆ.....ఆ.....ఆ.... ॥చెలియ॥
అ. మనసు తీరా హాయి హాయి 2
మన సుధా కధానిక ॥మనసు॥

**మంచి మనిషి** **ఓ గులాబీ బాలా** **శ్రీనివాస్**

సాకి: ఓహో గులాబి 3
వలపుతోటలో విరిసినా దానా
లేత నవ్వుల వెన్నెల సోన
ప) ఓహొ గులాబీ బాలా అందాల ప్రేమమాలా
సొగసైన కనులదానా సొలుసైన మనసుదానా
నీవా రెవరో తెలుసుకో తెలుసుకో
చ) కొంటెతుమ్మెదల వలచేవు జుంటె తేనెలందించేవు 2
మోసము చేసి మీసము దువ్వే
మోసగారులకు లొంగేవు





చ) రూపం చూసి వస్తారు చూపులగాలం వేస్తారు
రేకులు చిదిమి సొగసులు నులిమి
చివరకు ద్రోహం చేస్తారు

**ఆడబ్రతుకు** **కనులు పలకరించెను** **శ్రీనివాస్**

ప)ఆ. కనులు పలకరించెను పెదవులు పులకించెను
బుగ్గలపై లేతలేత సిగ్గులు చిగురించెను
చ) నిన్ను నేను చూసేవేళ నన్ను నీవు చూడవేల 2
నేను పైకి చూడగానే నీవు నన్ను చూడవేల 2
తెలిసిపోయే నీలో ఏదో వలపు తొంగి చూసేను ॥కనులు॥
చ) మొలక నవ్వు దాచుకోకు జిలుగుపైట జారనీకు
కురులచాటు చేసుకోకు తెరలు లేవు నీకు నాకు
తెలిసిపోయే నీలో ఏదో
వలపు తొంగి చూసెను
చ) అందమైన ~~ఈ~~ జలపాతం ఆలపించే
తీయని గీతం ఓహొూ హొూ
కనిపించని నీ హృదయంలో వినిపించెను నా సంగీతం
తెలిసిపోయే నీలో ఏదో వలపు తొంగిచూసెను ॥కనులు ॥

**లక్ష్మీనివాసం** **ఊరించే అమ్మాయి శ్రీనివాస్, సుశీల**

ప)అ. ఒహొూ ఊరించే అమ్మాయి నేనేమి చేసేది
అందాల కన్నుల నన్ను తొందర చేసాయి నీ 2
ఓ హొూవేధించే అబ్బాయి నేనేమి చేసేది
చూపుల్లో కైపులు బిత్తర చేసాయి నీ 2 ॥ ఓహొూ॥

చ)అ. నీ పైట చెంగు కొన ఎగిరింది
నా పడుచు గుండె ఉసిగొలిపింది
ఆ నీ చిలిపి పెదవి నను పిలిచింది
నా చెక్కిలి ఓ యని పలికింది నీ ఓహూ ఊరించి

చ)ఆ. నీ ఓరచూపులో వగరుంది
నీ దోరమనసులో పొగరుంది
అ. నీ కోడె వయసులో వేడుంది
నా కొంటె తలపుతో రగిలింది నీ ఓహొ వేధించే

చ)అ. నీ లేత వలపు చిగురేసింది
విరజాజిలాగా పెనవేసింది
ఆ. నా మేని సొగసు విరబూసింది
నీ కంటికి కానుక చేసింది

**అసాధ్యుడు** **చిట్టెమ్మ చిన్నమ్మా** **శ్రీనివాస్**

ప) చిట్టెమ్మ చిన్నమ్మా ఓహొ 4 చూడవమ్మా నన్ను
అవునన్నా కాదన్నా వీడనమ్మ నిన్ను ఓ చిట్టెమ్మా
ఓహొహొ బేబీ నడిచే గులాబీ

చ) ఆ వన్నె సొగసు ఆ జున్ను వయసు ఆ కన్నె మనసు ఔరా
ఆ చెంప మెరుపు ఆ పెదవి విరుపు ఆకన్ను గెలుపు
ఆ వగైరా వగైరా
అమ్మమ్మమ్మ గుండె జల్లుమన్నది చిట్టెమ్మా

చ) ఆ జడలబారు ఆ నడకజోరు ఆ నడుము తీరు ఔరా
ఆ పైట చెంగు ఆ లోనిపొంగు ఆ మేనిరంగు
ఆ వగైరా వగైరా వగైరా
అమ్మమ్మమ్మ గుండె జల్లుమన్నది

5



చ) అందాలనవ్వు అందించునువ్వు ఆపైన సామిరంగ
నన్ను చూడు చూడు జతగూడి చూడు ఆపైన చూడు
ఆ వగైరా వగైరా వగైరా
అమ్మమ్మమ్మ గుండె జల్లుమన్నది చిట్టెమ్మా

**విప్రనారాయణ** **చూడుమదే చెలియా** **ఎ.ఎం.రాజా**

ప)అ. చూడుమదే చెలియా కనులారా 3
బృందావనిలో నందకిశోరుడు 2
అందంగా దీవించేలేలా

చ) మురళీకృష్ణునీ మోహనగీతికి 2
పరవశమైనవి లోకములే 2
విరబూసినవి పొన్నలు పొగడలు 2
పరిమళ మెగసెను
వలమా నిలముల సాలెనుయమునా చూడు

చ) నారీనారీ నడుమమురారి 2
హరికి హరికి నడుమవయ్యా
తానొకడైనా ఆ.........
తలకొక రూపై తానొం
మనసులు దోచే రాధా మాధవ కేళిసటకా చూడు

**అప్పచేసి పప్పకూడు** **సుందరాంగులను**

**ఎ.ఎం.రాజా. ఘంటసాల,లీల**

ప)అ. సుందరాంగులను చూసినవేళల
బంగారు ముచ్చట పడనేల కొందరు పిచ్చునుపడనేల
రాజా) అ.అందము ప్రాయము ఐశ్వర్యముగల

సుందరి దొరకుటే అరుదుకదా ॥అందము॥
ముందుగ ఎవరికి వరించునోయని
తొందరలో మతిపోవుకదా ॥సుందర॥

చ)అ. హృదయం నందలి ప్రేమ గీతమే
ఘంటసాల) మధురముగా వినిపించు గదా
మందహాసమున మనసును దెలిపే
ఇందువదన కనువిందుగదా

ఆ. ప్రేమ పరీక్షలు జరిగే వేళల
బంగారు పరవశపడనేల
కొందరు కలవరపడనేల

అ. యువతిచెంత పరపురుషుడు నిలిపిన
రాజా) భావావేశము కలుగుగదా
ప్రేమ పందెమును గెలుచేవరకు
నా మది కలవరపడునుగదా
ఘంటసాల)అ. కోమలి పలుకులు కోమలి గాంచిన
తీయని తలపులు కలుగుగదా
వరము లొసంగే ప్రేమేదేవిగన
పరవశమే మది గలుగుగదా
ఎ.ఎం. సుందరాంగులను

## మిస్సమ్మ బృందావనమిది ఎ.ఎం.రాజా,లీల

ప)అ. బృందావనమిది అందరిది గోవిందుడు అందరివాడేలా 2
ఎందుకే రాధా ఈ శునసూయలు
అందము అందరి ఆనందములే 2

చ)అ. పిల్లనగ్రోవి పిలుపును వింటే ఉల్లము ఝల్లన పొంగదటే





రాగములో అనురాగము చిందిన
జగమే ఊయలలూగదటే ॥రాగ॥

చ)అ. రాసక్రీడల రమణుని గాంచిన ఆశలు మోశులు వేయనటే
ఎందుకేరాదా ఈశు నసూయలు
అందము అందరి ఆనందములే ॥బృందా॥

## సువర్ణసుందరి ఏరా ఏరా మాధవపెద్దిసత్యం

పిఠాపురం నాగేశ్వరరావు

ప) ఏరా ఏరా మనతోటి గెలిచే ధీరులెవ్వరురా
రణ శూరులెవ్వరురా భళా భళీ ॥ఏరా॥
అద్దిరబన్నా గుజ్జుల చెల్లంగ బిగుబిగిబిగుచి వీపుకు సున్నక
బాదుదు దేవుడు ఆ దెబ్బకు తోకవీరుడు
అదే ఆంజనేయుడుకి అన్నదమ్ములం
భీమసేనుడికి పెద్దకొడుకులం అద్దిరిబన్నా
లోభులనెత్తిని మొట్టెవాళ్లు లోకుల కెప్పుడు పెట్టెవాళ్లు
ఈ సీమకు మేమే రాజులం ఆ తిండికి పోతురాజులం
అరె తాగితే మహారాజులం అరే చతికిలపడితే
సరాజలం 2 ॥ఏరా॥

చ) చిన్నా పెద్దా భేదం లేదు కొద్ది గొప్పా తేడా లేదు అద్దిరబన్నా
జుట్టుజుట్టు ముడిపెడదాం చెవులకు తాటాకులు కడతాం
మా సొంతమన్నదే కాదు లేదు చుప్పనాతులం కాదుకాదు
ఎప్పుడు కోపము రాదురాదు
అది వచ్చిందంటే పోదు 2 ॥ఏరా॥

## జమిందార్ కస్తూరీ రంగ రంగ ఘంటసాల

ప)అ. కస్తూరి రంగ రంగ చిన్నారి కావేటి రంగరంగా
బంగారు ముద్దు కొండా బజ్జొరా

నీ కడుపు చల్లగుండా
నీ ఇల్లు నేలగట్టబాబూ
నీ నోట బెల్లమ్ముకొట్ట
నీ ఇంట సిరులు పుట్ట చీమలై చుట్టాళ్ళు చుట్టుముట్టి ॥క॥

చ) రామయ్య వంటి తండ్రి అచ్చముగా సీతమ్మవంటి తల్లి
లక్ష్మణుడనే నుండగా ఒరేయ్ చిట్టితండ్రి ఇటు చూడరా
నా తండ్రి నీకింక లోటేమిరా

**వెలుగునీడలు** **శివగోవిందా** **మాధవపెద్ది సత్యం**

ప) శివగోవిందా గోవిందా హరిగోవిందా గోవిందా

చ) తమ బాగుకోసమై తంటాలు పడలేరు
ఎదుటి కొంపకు ఏసరు పెడతారయా
పొరుగు పచ్చకు ఓర్వలేని వారిగతి
శ్రీమతే రామానుజాయన్ననుతి

చ) ఒరులకోసం త్యాగమొనరించువారొకరు
పరులమోసం చేసి బ్రతుకు వారింకొకరు ॥ఒరుల॥
ఉపకారికే కీడు తలపెట్టు వారి గతి
శ్రీమద్రామారమణ గోవిందో ॥హరి॥

చ) కలిమిలేనన్నాళ్ళు కలిసి మెలిసుంటారు
కలిమి చేరిననాడు కాట్లాడుకుంటారు
కలిమిపెంచే కాయ కష్టజీవుల పని
శ్రీమతే రామానుజాయన్న మతి

చ) ఆనాడు శ్రీయోగి వీరబ్రహ్మంగారు
కాలజ్ఞానం బోదచేసారయా ॥ఆనాడు॥
ఈనాడు సొగసరి వెంగల్పమాట
అక్షరాలా జరిగి తీరేనయా ॥శివ॥

7



**జీవనతరంగాలు** **పుట్టినరోజు** **పి.సుశీల**

పుట్టినరోజు పండుగే అందరికి మరి
పుట్టింది ఎందుకో తెలిసేది ఎందరికి.....

చ) కలిమిలేమి వలసినంత వున్నా..మనసు
చెలిమి కొరకు చేయి చాచుతుంది ఆ మనసే ఎంత పేదదైనా
అనురాగపు సిరులు పంచుతుంది...
మమత కొరకు తపియించే జీవనం దైవ
మందిరంలా పరమపావనం...

చ) పువ్వెందుకు తీగపై పుడుతుంది
జడలోనో గుడిలోనే నిలవాలని
ముత్యమేల కడలిలో పుడుతుంది.
ముచ్చటైన హారంలో మెరవాలని.....
ప్రతి మనిషి తన జన్మకు పరమార్థం తెలుసుకుని
తన కోసమే కాదు, పరుల కొరకు బతకాలి
తానున్నా లేకున్నా తన పేరు మిగలాలి ॥పుట్టిన॥

**మిస్సమ్మ** **కరుణించు** **పి.లీల**

ప) కరుణించు మేరీమాత శరణింక మేరీమాతా
నీవే శరణింక మేరీమాత ॥కరు॥

చ) పరిశుద్ధాత్మ మహిమ వరపుత్రుగంటి వమ్మ 2
ప్రభుయేసునాథుకృపచే మా భువికి కలిగే రక్ష ॥కురు॥

చ) భువి లేని దారిచేరి పరిహాసమాయే బ్రతుకు
క్షణమైన శాంతిలేదే దినదినము శోధనాయే ॥కురు॥

**లక్ష్మీ నివాసం** **సోడా సోడా** **పిఠాపురం నాగేశ్వరరావు**

ప) సోడా సోడా ఆంధ్రసోడా

గోలిసోడా జిల్ జిల్ సోడా
సోడా తాగు తెలుగోడా చల్లని సోడా
దీనిమహిమ చెప్పలేడు దేవుడు కూడా
చ) నెత్తిమీద గంగున్న ఈశ్వరుడైనా అహ
నిత్యగసుధలు తాగుతున్న దేవతలైనా
ఆంధ్రసోడా కోరికోరి తాగుతారోయ్ - అది
లేకుంటే వడదెబ్బకు వాడుతారోయ్ ॥సోడా॥
చ) నాయకులు చెప్పేది ఉత్తగ్యాసు- వి
నాయకుల చప్పట్లు శుద్ధగ్యాసు
పాసుకోలు పాలిటిక్స్ పరమ గ్యాసు
వాటికన్న ఉపయోగం సోడాగ్యాసు ॥సోడా॥
చ) ఒక్కగుక్కతాగి చూడు మండుటెండలో - ఆహా
హిమాలయం చల్లదనం నీ గొంతుకలో
రాళ్ళు తిని తాగితే జీర్ణమవ్వాలి - ఆ
నీళ్లు త్రాగితే సగం కడుపు నింపాలి ॥సోడా॥

**భక్తప్రహ్లాద** జీవము నీదేకదా

ప) జీవము నీవేకదా దేవా 2 బ్రోచేభారమునీదేకదా
చ) జనకుడు నీపూ కినుక వహించి
నను వధియింప మదినెంచే
చంపేదెవరు సమసేదెవరు 2
సర్వము నీవే కదా 2
చ) హే ప్రభో లక్ష్మి వల్లబా దీనశరణ్యా 2
కరుణా భరణా కమలలోచనా
కన్నుల విందువు చేరువరావే 2
ఆశ్రిత భవబంధ నిర్మూలన 2





లక్ష్మి వల్లభా

**చదువుకున్న అమ్మాయిలు** వినిపించని పి.సుశీల

ప) వినిపించని రాగానే కనపించని అందాలే
అలలై మదినే తలచే కలలో ఎవరో పిలచే ॥విని॥
చ) తొలిచూపులు నాలోనే వెలిగించే దీపాలే
చిగురించిన కోరికలే చిలికెంచెను తాపాలే
వలచి మనసే మనసే
చ) వలపే వసంతములా పులకించి పూసినది
చెలరేగిన తుమ్మెదలే గిలిగింతలు రేపినవి
విరిసే వయసే వయసే
చ) వికసించెను నా మనసే బులిపించు ఈ సొగసే
విరితేనెల వెన్నెలలో కొరతేదో కనిపించే
ఎదలో ఎవరో మెరిసే

**బాలరాజు కథ** మహాబలిపురం పి.సుశీల

ప) మహాబలిపురం మహాబలిపురం మహాబలిపురం
భారతీయ కళాజగతికిది గొప్ప గోపురం
కట్టించాడు ఈఊరు పల్లవరాజు
ఆ కథ చెప్పగ వచ్చాడు బాలరాజు 2 ॥మహా॥
చ) కంచిరాజధానిగా పాలించాడు ఇది మంచిరేవుపట్నంగా
కట్టించాడు 2
తెలుగుసీమ శిల్పుల్ని రప్పించాడు 2
పెద్దశిలలన్నీ శిల్పాలుగా మార్పించాడు ॥మహా॥
చ) పాండవుల రథాలని పేరుపడ్డవి
ఏకాండి శిలల నుండి మలచపడ్డవి ॥పాండవ॥
వీటిమీద బొమ్మలన్నీ వాటమైనవి 2

తాము సాటిలేని వాటిమంటూ చాటుతున్నవి 2 ॥మహా॥

చ) మహిషాసుర మర్దనం గోవర్ధన మెత్తడం 2
మహావిష్ణు వరాహంగా అవతారంగా దాల్చడం 2
పురాణాల ఘటాలు పొందుపర్చిరి 2
ముచ్చటగా కన్నులకు విందు నిచ్చిరి ॥మహా॥

చ) పాశుపతం కోరెను పార్థుని మనసు
పరమశివుని కోసము చేసెను తపసు
సృష్టంతా కదలివచ్చి చూడసాగెను 2
ప్రతిసృష్టించి శిల్పమనే పేరు వచ్చెను 2 ॥మహా॥

చ) సంద్రంలో కలసినవి కలిసిపోయెను
ఒంటరిగా ఈ కోవెల మిగిలిపోయెను
దేవుని పాదాలను కెరటాలు కడుగును నిత్యం 2
మనుషుల పాపాలు ఇవి కూడా తొలగును సత్యం సత్యం 2
జీవితమే చరితార్థమురా
కృష్ణయ్యా... కృష్ణయ్యా... కృష్ణయ్యా

## మనసే మందిరం తలచినదే పి.బి.శ్రీనివాస్

ప) తలచినదే జరిగినదా దైవం ఎందులకు
జరిగినదే తలచితివా శాంతిలేదు నీకు ॥తలచి॥
ముగిసినగాథ మొదలిడదు దేవుడి రచనలలో
మొదలిడుగాథ ముగిసేదేవుడు మనుజుల బ్రతుకులలో॥తలచి॥

చ) మనసునకెన్నో మార్గాలు కనులకు ఎన్నో స్వప్నాలు
ఎవరొస్తారో ఎవరుంటారో ఏమౌనో మనకలలు ॥మనసు॥
ఎదలో ఒకరే కుదిరినవాడు మనసే ఒక స్వర్గం





ఒకరుండగ వేరొకరొచ్చిరా లోకం ఒక నరకం ॥తలచి॥

చ) ప్రేమ పవిత్రం పెళ్ళి పవిత్రం యేది నిజమౌబంధం
యేది అనురాగం యేది ఆనందం బ్రతుకున కేది గమ్యం
మంచి చెడు మారేదే మనదన్నది మాసేదే
ఇది సహజం ఇది సత్యం ఎందులకీ భేదం ॥తలచి॥

## శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణు కథ

**వసంతగాలికి మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్.జానకి**

ప) ఆ.ఆ...ఆ....ఆ...
అ. వసంతగాలికి వలపుల రేగే వరియించుమాలిక మయూరికాదా
ఆ-ఆ-ఆ-ఆ
ఆ. తనువు మనసు ఊగితూగి
ఒక మైకం కలిగేనులే
ఆ. ఈ మహిమ నీదేనులే అ. ఈ ప్రేమ ఇంతేనులే 2
చ)అ. రవ్వంత సోకిన చల్లని గాలికి
మరింత సోలిన వసంతుడనగా ॥రవ్వంత॥
ఆ. తనువు మనసు ఊగితూగి
ఈ లోకం మారెనులే ॥ఈ మహిమ॥
చ)అ. విలాస మాధురి వెన్నెలకాగా
ఆ. విహారవీణలు విందులుకాగా
అ. యేకాంతంలో నీవు నేనే
ఆ. ఒక స్వర్గం కనిపించేనే

## గాలిమేడలు ఈ మూగచూపేలా ఘంటసాల, వసంత

ప)ఆ. ఈ మూగచూపేలా బావా మాటాడగా నేరవా
అ. ఓ ఓ మాటాడదే బొమ్మా

నీ దరినే చేరి మాటాడవా
ఆ ఓ..                ॥ ఈ మూగ॥

చ)ఆ. రెప్పేయకుండా ఒకే తీరున
నువ్వు చూస్తే నాకేమో సిగ్గవుతుంది. ఆ.ఓహెూ ॥రెప్పేయ॥
అ. ఈ సిగ్గు యీ ఎగ్గు ఎన్నాళ్ళు
చేయి చేయి చేరా విడిపోవురీ ॥మూగ॥

చ)ఆ. చల్లగ నీచేయి నన్నంటితే
తడుపున నామేను ఝల్లంటది అ.అహ. ॥చల్లగ॥
అ. నా ముందు నిలుచుండి నువ్వు నవ్వితే
నా మనసే అదో లాగా జిల్లంటదే ॥యీ మూగ॥

చ)ఆ. జాగర్త బావా చెలిగాజులు
ఇవే కన్న చిన్నారి తొలిగాజులు ఆ.ఓహెూ ॥జాగర్త
అ. చాటేలే ఎలుగెత్తి యీ గాజులే
యీ వేళ మరేవేళ మనరోజులూ ॥యీ మూగ॥

**అక్కా చెల్లెలు** **పాండవులు** **పి.సుశీల**

ప) హోయ్ పాండవులు పాండవులు తుమ్మెద
పంచపాండవులోయమ్మ తుమ్మెద 2 ॥పాండ॥

చ) కన్నెగానే బతుకు గడిచిపోతుంది
నన్నెవరేలు కుంటారు అనుకున్నది ॥కన్నె॥
జానకి అనుకున్నది అయ్యో 2
శ్రీరామచంద్రుడే చేసుకుంటాడని విన్నది
ఒళ్ళంతా జల్లన్నది ఓయమ్మో 2 హహెూయ్ హెూయ్
॥పాండ॥

చ) నవమన్మథు నీవంటి నాథుని కనులారా ఒక్కసారి చూడగా

10



ఉబలాటపడ్డది ॥నవ॥
తుమ్మెద ఉబలాట పడ్డది హెూయ్ హెూయ్ 2
పెళ్ళిపీటల మీద వెళ్ళీ కూర్చున్నది
కళ్ళల్లో కాని సిగ్గు కమ్మేసింది హెూహెూ ॥పాండ॥
ఓయమ్మో బుగ్గలకు పాకింది

చ) నీ గుండెలోనే నేనుండిపోవాలి
నా నోము పంట పండిపోవాలి
నా నోము పంట పండాలి
రాముడే రాముడు జానకే జానకని
ముందువెనకందరు మురిసిపోవాలని
జానకి మొక్కుతూ మొక్కుకుంది హెూ ॥పాండ॥

**పెళ్ళిరోజు** **పెళ్ళివారమండి** **పి.బి.శ్రీనివాస్**

ప)ఆ. పెళ్ళివారమండి ఆడపెళ్ళివారమండి
మా బాధ వినె వారెవరండి
అ. పెళ్ళివారమండి మగపెళ్ళివారమండి ఓ:॥పెళ్ళి॥

మా పాట్లు వినెదెవరండి
చ) ఉడికి ఉడకని వడ్డనలు చాలీచాలని కట్నాలు
పరుగులుతీసే పద్ధతులన్నీ
చాలు చాలు ఒక మార్చాలి ఇక 2 ॥పెళ్ళి॥

చ) అడిగిన కట్నం కట్టాలి అడుగులు మడుగులు వొత్తాలి 2
నోటికి వచ్చిన కోరికలన్నీ
నోరుమూసుకుని తీర్చాలి
చ)అ. సీమ చదువులు మా అబ్బాయికి లక్షలకట్నం ఏదండి ఏదండి
ఆ. చక్కదనాల చుక్కల నుంచే పరువే లక్షల విలువండి విలువండి

అ. ఘుమఘుమలాడే పన్నీరు అత్తరు వాసన లేవండి
ఆ. కమ్మని పువ్వులు కురిపించే
అమ్మాయి చూపులే చాలండీ ॥పెళ్ళి॥
చ)అ. ఆడిన మాటలు తప్పేవారితో సంబంధం మా కొద్దండి
ఆ. మాటలు కంటే కోటలుకంటే మనసే ఎంతో విలువండి
ఇద్దరు: ఆలుమగలు హాయిగా ఉంటే కావలసినదిక ఏముంది
ఒకరిని ఒకరు తెలుసుకుని
ఉంటేనే కదా హాయి ఉన్నది
ఒకరిని ఒకరు తెలుసుకుని
ఉంటేనేకదా హాయి ఉన్నది
పెళ్ళివారమండి మేము పెళ్ళివారమండి

**భక్తప్రహ్లాద** **కనులకు** **పి.సుశీల**

ప) హే జ్యోతిస్వరూపా నారాయణా
కనులకు వెలుగువు నీవే కదా
కనబడు చీకటి మాయేకాదా
నినుగనలేని ప్రాణిబ్రతుకే
నిజముగా చీకటి ఔనాదేవా ॥కను॥
చ) పేరుకు నేను తల్లినిగాని ఆదుకొనాలేనైతి
పాలను త్రాగి ఆకలిబాసి
భాగ్యమునైనా నోచనినాకు
ఏల జనించితివయ్యా నాకేల 2
చ) అండగ నుండ విభాసనీవు
ఆకలి దప్పుల బాధేలేదు
నారాయణా నామామృత రసమే 2
అన్నము పానము గావా దేవా ॥ఆకలి॥

**దొంగరాముడు** **భలేతాత** **బి.వసంత**





బృందం
ప) భలేతాతమన బాపూజీ బాలలతాత బాపూజీ
చ) కులమత భేదం వలదన్నాడు కలసిబతికితే బలమన్నాడు
మానవులంతా ఒకటన్నాడు మనలో జీవం పోసాడు ॥భలే॥
చ) నడుం బిగించి లేచాడు అడుగు ముందుకు వేసాడు
కదం తొక్కుతూ పదం పాడుతూ దేశం వేగం కదిలింది
గజగజలాడెను సామ్రాజ్యం మనకు లభించెను స్వారాజ్యం॥భలే॥
చ) సత్యాహింసలే శాంతమార్గమని జగతికి జ్యోతిని చూపించాడు
మానవధర్మం బోధించాడు ఆ...2
మహాత్ముడై ఇల వెలిసాడు ॥భలే॥

**జగదేకవీరుని కథ** **వరించి వచ్చిన** **పి.సుశీల**

ప) వరించివచ్చిన మానవవీరుడు ఏమైనాననని విచారమా 2
ఔనా చెలీ ఔనా సఖీ 2 అయితే వినవే మా మాట 2
చ) నీవు చేసిన మాయలమించిన నవమన్మథుడే ఆమెనే
కోరస్: అహ నవమన్మథుడే ఆమెనే
ఓహొ హొ మన్మథుడై ఆమెనే
ఓహొ మన్మథుడై నిన్నావేసించి
మైమరపించే నేహాలా నను 2 ॥వరించి॥
చ) అలిగిన చెలిని లాలన సేయ మలయానిలుడే ఆమేనే
కో: ఓ మలయానిలుడే ఆమెనే
ఓహొూ.. వలయానిలుడై చల్లగ చెలిపై
వలపులు విసిరే ఓ హలా అహ 2
చెలి అడుగులలో పూల చల్లగా లలిత వసంతుడే ఆమెనే వరించి
కో: ఆహా లలిత వసంతుడే ఆమెనే
కూ కూ కుకుకుకుకూ

వసంతుడై నిను కోయిలపాటల చెంతకు పిలిచేని హాలలాన 2

## ఆత్మీయులు     మదిలో     సుశీల

ప) ఆ.....ఆ.....ఆ
మదిలో వీణలు మ్రోగే ఆశలెన్నో చెలరేగే 2
కలనైనా కనని ఆనందం ఇలలోన విరిసే ఈనాడు ॥మదిలో॥

చ) సిగ్గుచాటున నా లేత వలపు మొగ్గ తొడిగింది
పాల వెన్నెల స్నానాలు చేసి పూలు పూసింది ॥మదిలో॥
చ) కెరటాల వెలుగు చెంగలువ నెలరాజు పొందుగోరెను 2
అందాల తారయై మెరిసి చెలికాని చెంత గోరెను ॥మదిలో॥

చ) రాధలోని అనురాగమంతా మాధవునిదేలే 2
వేణులోలుని రాగాల కోసం వేచి ఉన్నదిలే ॥మదిలో॥

## రాజమకుటం     ఏడనన్నాడో     జిక్కి

ప) ఓ....ఓ.... హై ఏడనున్నాడో ఎక్కడున్నాడో
నా చుక్కలరేడు ॥ఏడ॥
చూడచక్కని చుక్కలరేడు
ఈడు జోడు కలిసినవాడు ॥ఎడ॥ ॥హై॥
చ) ఓహెూహెూ-హా గాలిరెక్కల పక్షులారా 2
పాలవన్నెల మబ్బుల్లారా ఓ -
పక్షుల్లారా మబ్బుల్లారా
మనసు చూడగొని మాయమయిన మక్కువరేడే ॥ఏడ॥
చ) పొగడ పొన్నల పువ్వుల పొడ 2
పూలవీధిలో తుమ్మెదున్నాడా
గున్నమామిడి కొమ్మలగూడా
గూటిలోనా గండు కోయిలలేడా కూ కూ
కోయిలలేడా తుమ్ముదున్నాడా



కులుకుబెళుకుగల కోడెప్రాయపు కొంటెగాడే ॥ఎడ॥

## భలే రంగడు     అబ్బబ్బ

**పిఠాపురం నాగేశ్వరరావు,ఎల్,ఆర్**

**ఈశ్వరి**

ప)అ. అబ్బబ్బబ్బో చలి అహ ఉహు 2 ॥గిలి॥
నీ ప్రేమకు నే బలి బలి బలి బలి
ఆ. అబ్బబ్బబ్బో చలి అహ ఉహు 2
ఈ దెబ్బతో నువు ఖాళీ ఖాళీ ఖాళీ ॥అబ్బ॥
చ)అ. నిండు ప్రేమలో పడ్డాను నిట్టనిలువునా తడిసాను 2
తడిసి తడిసి దారికానక నీ కౌగిలిలో తేలాను
ఆ. నీతో నేను తడిచాను నీపై జాలి తలిచాను 2
ఈ భాగ్యానికే వణుకుతు ఉంటే చేయి చేయి కలిపాను ॥అబ్బ॥
చ)అ. రంగేలీపై నాకుంది అందుకే ఊపిరి నిలిచింది 2
కొంగు పట్టుకుని నాలో ఉంటే వెచ్చ వెచ్చగా ఉంటుంది
ఆ. బళ్ళు చల్లబడిపోయిందా వేడి వేడి అని ఉంటుందా 2
ఒంటిగా కూర్చుని మంటలేసుకుని ఇంట్లో ఉంటే
సరిపోతుంది ॥అబ్బ॥
చ) దివానుకే మస్కావేసాను బంగారపు నగకొట్టేసాను 2
రంజుగ నా మెళ్ళో రంజురంజుగా చూసాను
బంగారపునగ లొద్దయ్యో సింగారం పనిలేదయ్యో 2
బొంగరమ్ములా ఉన్న నీవే నా హంగుకి సరిపోతావయ్యో ॥అబ్బ॥

## పెంకి పెళ్ళాం     నన్నుపెండ్లాడవే     ఎ.ఎమ్.రాజా,జిక్కి

ప)అ. శ్రీకృష్ణ మూర్తినే చెంచి 2
నన్ను పెండ్లాడవే చెంచితా శ్రీకృష్ణస్వామినే చెంచితా 2
ఆ. ఓహో పోవోయీ పోవోయీ నాసామీ 2
శ్రీకృష్ణుడైయితే నాకేమీను నీవు యేకృష్ణుడైతే
అ. నన్ను పెండ్లాడలే 2చెంచితా నీకు బహుపుణ్యా
ముంటుంది చెంచితా నీకు 2
చ)అ. చెట్టులెక్కగలవా నీవు పుట్టలెక్కగలవా ఓ... 2
చిట్టిడివి మధ్యనా చెట్టెక్కి పుట్టెక్కి
పుట్టతేనె పట్టుకు రాగలవా 2
అ. చెట్టులెక్కగలనే నేను పుట్టలెక్కగలనే ఓ.. 2
నట్టడవి అడవిలో చెట్టెక్కి పుట్టెక్కి 2
పుట్టతేనె పట్టుకుని రాగలనె నేను 2 ॥పోవోయి॥

**రాజనందిని** **అందాలుచిందు** **ఎ.ఎమ్.రాజా,జిక్కి**

ప)అ. అందాలచిందు సీమలో వుందాములే హాయిగా 2
అ. ఆ....ఆ......ఆ....ఆ....
చ)అ. చూసిన చూపు నీ మనసు నన్నేలు రాజు నీవేనీవే 2
చిన్నారి బాలుడా ॥అందాలు॥ఆ....ఆ......ఆ.....ఆ...
చ)అ. ఆనందసీమ ఈ లోకము ఈ తీరుగానే నీవు నేను 2
ఏలేము హాయిగా ॥అందాలు॥
చ)ఆ. నిలువెల్ల నిండే ఆనందము
అ. నీలోను గోమునాదే నాదే
అ. ఔనోయి బాలుడా ॥అందాలు॥

**ఆడబ్రతుకు** **బుజ్జి బుజ్జి** **పి.బి.శ్రీనివాస్**

ప) బుజ్జిబుజ్జి పాపాయి బుల్లిబుల్లి పాపాయి

13



నీ బోసి నవ్వులలో పూచే పున్నమి వెన్నెలలోయి ॥బుజ్జి॥
చ) పాలుగారు ప్రాయంలో నీలాగే ఉన్నాను
బంగారు ఊయలలో పవళించి పూగాను
ఆనాటి అచ్చటలే ఈనాటి ముచ్చటలై
మనసే మురిసెనురా మమతే పెరిగెనురా
నీ బోసినవ్వులలో పూచే పున్నమి వెన్నెలలోయి
చ) ఒక హృదయం పొంగితే ఉరికేది కవితరా
ఇరుహృదయాలొకటైతే పాడేది లాలిరా ॥ఒక॥
ఏ తల్లి కన్నదో ఏ బంధమున్నదో
మనసే మురిసెనురా మమతే పెరిగెనురా
నీ బోసి నవ్వులలో పూచే పున్నమి వెన్నెలలోయి
చ) ఒక హృదయం పొంగితే ఉరికేది కవితరా
ఇరుహృదయాలొకటైతే పాడేది లాలిరా ॥ఒక॥
ఏతల్లి కన్నదో ఏ బంధమున్నదో
మనసే మురిసెనురా మమతే పెరిగేనురా ॥నీబోసి॥బుజ్జి॥
చ) పువ్వంటి మనసులో ముల్లున్న జగతిరా
మోసాలు ద్వేషాలు ముసిరే బ్రతుకురా ॥పువ్వంటి॥
నమ్ముకున్న నావాళ్ళు నాకిదే నేర్పారు 2
పాపాయిగా ఉంటే బాధలే ఉండవురా ॥నీ బుజ్జి॥

**అనార్కలి** **జీవితమే** **జిక్కి**

ప) జీవితమే సఫలము 2 జీవితమే సఫలము
రాగసుధా భరితము ప్రేమకథామధురము ॥జీవి॥
చ) హాయిగా తీయగా ఆలపించు పాటలా గొలుపు
వరాల సోయగాల ప్రియుల వలపు మాటలా 2

ఆనాడు పూలతోటలా ఆ-2
ఆనాడు పూలతోటలా ఆ-2
ఆశగెలుపు ఆటలా ॥జీవితమే॥
చ) వసంత మధుర సీమలా ప్రశాంత సంజవేళలా 2
ఆశ దెలుపు ఆటిలా ॥జీవితమే॥
అంతులేని వింతలా అనంత ప్రేమ ప్రేమ లీలగా 2
వరించు భాగ్యశీలుల ఆ....2
తరించు ప్రేమజీవుల ॥జీవితమే॥

**పూలరంగడు** **యైరా సిన్నోడైరా** **పి.సుశీల**

ప) యైరా సిన్నోడైరా 2 యైరా నీ సోకుమాడ
యైనా సిన్నోడైరా దరువైరా సిన్నోడైరా
ముద్దుముద్దుగా పెరిగినవురా విద్యల్లో బలేమొద్దువురో యైరా
చ) తెలివిలేని దద్దమ్మవురా తిండిపోతు రామన్నవురా
తెలివిలేని దద్దమ్మవురా యైరాసిన్నోడైరా
తిండిపోతురామన్నవురా యైరాసిన్నోడైరా
దిక్కులు చూసేవేమిటో బిక్క ముఖము వేసావురో
టక్కరి చూపులు మానరో చక్కగ వరసలు చేయారో యైరా
చ) చిరునవ్వులోలకబోసి అదేసిగ్గుగాలమేసి
ఒలికించు తీపివాడ పూరించు సొగసుకాడ
పసివాడా పసివాడా పుట్టెడు బుద్దులు కూడా
చ) కంటిలోకి కాపురమొస్తా కన్ను చూసే కల్లోకొస్తా
సొగసంతా రాసియిస్తా దారికొస్తే నీ దాన్నావురా
మాటవినక మారాం చేస్తె చిటికలోనా దౌడుతీస్తా 2
చెప్పకుండా దౌడుతీస్తా ॥యైతో॥

**పెండ్లి పిలుపు** **తెలుసుకో** **పి.బి.శ్రీనివాస్**





ప)అ. తెలుసుకో ఓ ఓ జవరాలా
అలుకతో నో నో అనుటేలా ॥తెలు॥
చ)అ. ఎందుకో మది లోపల బిగివు
ఎవరితో ఈ తీరాని తగవు ॥ఎందుకో॥
పెదవి వెనక దాచుకొనక 2
వెలుగ నీమోము నీ చిరునగవు 2
చ) కనులలో పగయె రగిలేవే
మనసులో వగలే మెరిసేనే ఆహ ఓహూనీ
క్షణములోనే తెలివిగానే 2
వలపు కానుక కోరితినేనే ॥తెలు॥

**ఆత్మ బంధువు** **దక్కనులే** **పి.బి.శ్రీనివాస్,జమునారాణి**

ప)ఆ. దక్కనులే నీకు నా సొగసు
నీ టక్కులెందుకో తెలుసు ॥దక్కె॥
చ)ఆ. దారులలో పలువంకలు పెడదారి ప్రమాదం మనకథలో 2
అ. నీ అండగా డియర్ నేనుండగా
ఇక ఏ గండము లేదు ఇది సినలు ॥నీ॥
ఆ. ఏనుగు గోటిని దిగబడదా
మరి ఎందుకు మిష్టర్ ఈ పొగరు ॥ఏనుగు॥దక్కె॥
చ)ఆ. నిలకడ లేనిది మగహృదయం
అది తలచాలంటే నాకు భయం ఆ.ఎందుకు నిల
అ. అగాధమైనది స్త్రీ హృదయం
అది అందగలుగుటే నా విజయం ॥అగా॥
ఆ. కాలం యోగం కలియాలి నీ ఆగంవేగం తగ్గాలి 2 ॥ దక్కె॥

**తాసిల్దారు గారి అమ్మాయి** **కనపడని** **రాఘవులు**

ప) కనబడని చెయ్యేదో నడుపుతోంది నాటకం

ఆ నాటకాన నువ్వు నేను ఆటబొమ్మలం కీలు బొమ్మలం
నాది నా వాళ్ళనే తాళ్ళతో కడుతుంది **2**
ఆ తాళ్ళు లాగి లాగి నీ చేత తై తక్కలు ఆడిస్తుంది
కనబడని చెయ్యి కాదు నడిపేది నాటకం
కనపడుతూ ఉంటూనే ఆడుదాము బూటకం ॥కన॥

చ) తలచింది జరిగిందంటే నీ తెలివేనంటావు
చెదిరిందా తలరాతంటూ విధిపై నెడతావు
మనము మనవాళ్ళని మాటల్లో అంటావు
నేను నేనన్న అహంలో తెంచుకుని పోతావు

చ) కల్మను నల్మన వాళ్లెవరు కలిమిని స్థిరమనుకోరు
కళ్లు మూసుకోరు
మనసు తెలిసిన వాళ్ళెవరు మమత చంపుకోరు
మనిషి నొదులుకోరు
ఉన్నదాని విలువెరుగని వాళ్లు
పోగొట్టుకుని విలపిస్తారు ॥కన॥

చ) మనిషిలాగా జీవించేది చేతలోనే ఉంది
మంచిచెడు ఏదైనా నీ చేతులలోనే ఉంది ॥మనిషి॥
కావాలని నిప్పుతాకితే చేయికాలక మానదు
కాలినందుకు కర్మముంటే గాయమై అది ॥కన॥

## భలే రాముడు **ఓహో మేఘమాలా ఘంటసాల,పి.లీల**

ప)అ. ఓహో మేఘమాలా నీలాల మేఘమాలా
చల్లగ రావేల మెల్లగ రావేలా **2**
వినీల మేఘమాలా **2**
నిదురపోయే రామచిలుకా





బెదిరిపోతుంది కల చెదిరిపోతుంది ॥చల్లగ॥

చ)అ. ప్రేమసీమలలో చరించే బాటసారి ఆగవోయి **2**
పరవశంతో ప్రేమగీతం పాడబోకోయీ **2** ॥నిదుర॥చల్లగ॥

చ)అ. ఓహో- ఆ. ఓహో....

అ. ఆటలన్నీ తారకులుగా హారమొనరించి
అలంకార మొనరించి
మాయచేసి మనసుదోచి **2**
పారిపోతావా దొంగా పారిపోతావా ॥చల్లగ॥

## ప్రేమ లేఖలు **పందిట్లో జిక్కి**

చ)ఆ. ఆ....పందిట్లో పెళ్ళవుతుది కనువిందవుతున్నది
పందిట్లో పెళ్ళవుతున్నది కనువిందవుతున్నది
నటనమే ఆడెదను... ఓ.. పందిట్లో

చ) పెళ్ళి కుమార్తెకు పూజాఫలము చేతికందెను చేతికందెను
గోరింటాకు పూయగా పూచే గోళ్ళకందెను నాగోళ్ళకందెను
కోరికలు తీరుచున్నవి అవి తీరుచున్నవి
నటనమే ఆడెదను ఓ ॥పందిట్లో॥

చ) వధువు వరుడు పల్లకిలోనా అరగక వూగెదరు
వారిని తలచి బంధువులంతా సతతము వగచెదరు
సతతము వగచెదరు
కన్నీరు కురియుచున్నది మది కరుగుచున్నది
ఒంటరిగా ఆడెదను ఓ..2 ॥పందిట్లో॥

## ఆత్మబంధువు **చదువురాని పి.సుశీల**

ప) చదువురాని వాడవని దిగులు చెందకు
మనిషి మదిలోన మమతలేని చదువులెందుకు ॥చదువు॥

ప) మంచు వంటి మల్లెవంటి **2** మంచి మనసుతో **2**

జీవించలేని పనికిరాని బ్రతుకులెందుకు ॥చదువు॥

చ) ఏమి చదివి పక్షులు పైకెగురుగలిగెను
యే చదువువల్ల చేపపిల్ల ఈద గలిగెను
అడవిలోన నెమలికెవడు ఆటనేర్పెను 2
కొమ్మపైన కోకిలమ్మ కెవడు పాటనేర్పెను

చ) తెలివిలేని లేగదూడ పిలుచును అంబాయని
ఏమెరుగని చంటిపాప యేడ్చును అమ్మాయని ॥తెలివి॥
చదువులతో పనియేమి హృదయమున్న చాలు 2
కాగితపుపూవు కన్న గరిక పూవు మేలు ॥చదువు॥

## సంబరాల రాంబాబు పారుగింటి

**పిఠాపురం నాగేశ్వరరావు, పి.సుశీల**

ప)ఆ. పారుగింటి మీనాక్షమ్మను చూసారా
వాళ్ళ ఆయనచేసే ముద్దుముచ్చట విన్నారా మిమ్మల్నే ॥పారు॥
పగలంతా ఇద్దరకు తగవులు ఎన్నున్నా 2
చీకటిపడితే పక్కకుచేరి రాజీకొస్తాడు
కోరిన చీరలు ఇస్తాడు ॥పారు॥

ఆ. పారుగింటి పుల్లయ్య గొడవ ఎందుకులేవే
వాడికి జీతం కంటే వీసం ఎక్కువ తెలుసుకోవే
ఆండాలు ॥పారు॥

చ)ఆ. పెళ్ళయి మూడు ఏళ్ళు గడిచినా పొందిందేమిటిఆండాళ్ళు॥పారు॥

అ. తల్లితండ్రి ప్రేమగుర్తుగా పుట్టె బుల్లినామాలు

ఆ. వగలను చూపినారేగాని నగలెప్పుడైనా పెట్టారా 2
ఓ ముత్యాలబేసరి ఇచ్చి ముక్కుకు అందం తెచ్చారా

అ. ఉద్యోగం ఒకమెట్టు దాటనీ కోరినదిస్తా నీకు

ఆ. ఇష్టంలేదని చెప్పగూడదా ఎందుకులెండి పాపం ॥పారు॥

16



చ)అ. మాటలతోటే రెచ్చగొట్టకే నన్ను

ఆ. బెదిరింపులకు లొంగేదాన్ని కాను
కోపం వస్తే మనిషినికాను నేను

ఆ. ఏం చేస్తారు అ. చెవులు మెలేస్తా

ఆ. ఇంకేం చేస్తారు అ. దుంప తెంచేస్తా

ఆ. ఆ.....ఆ..... అ. తాట వలుస్తా
॥పారుగింటి॥ ఆ ఆ ఆ ఆ

## సంఘం సుందరాంగ పి.లీల

ప) సుందరాంగ మరువగలేను రావేలా
నా అందచందములు దాచితినీకై రావేలా ॥సుంద॥

చ) ముద్దు నవ్వుల మోహనకృష్ణా రావేలా 2
నవ్వుల రాగాలు తరంగాలు రాగమయ రతనాలు ॥సుంద॥

చ) నీలి కొనలలో వాలుచూపుల రావేలా
నను చూసి కనుసైగ చేసితివోయి రావేలా ॥నీలి॥

చ) కాలిమువ్వల సవ్వడి పాటరావేలా 2
ఆ మువ్వల సవ్వడి పాట రావేలా 2

చ) హృదయవీణ తీగలు మీటి రావేలా
అనురాగ రసములే పిండితివోయి రావేలా ॥హృదయ॥

చ) మనసు నిలువదోయ్ మధుసంతమోయ్ రావేలా 2
పూవులు వికసించే ప్రకాశించే ప్రేమతో కలగంటే॥సుంద॥

## కథానాయిక మొల్ల మనిషిని బాలు

ప) మనిషికి మట్టికి బంధమున్నదిరా 2
మట్టిలో ఎంతెంతో మహిమ ఉన్నదిరా 2
మనిషిని బ్రహ్మయ్య మట్టితో చేసెనయ్య
ఆడించుతున్నాడు బొమ్మలాగా
నిజం తెలుసుకు మెలగాలి మనిషిలాగా 2

చ) దేవుని కోవెలలో దివ్వెగా గంజీనీళ్ళ ముంతగా **2**
పాలకు దాకగా మధువుకు పాత్రగా **2**
రూపం ఏదైనా మన్నొకటేరా ॥మనిషికి॥

చ) రాజులు రైతులనే భేదమేలా జగాన నరులంతా ఒక్కటేరా
ఎందుకు రోషాలు దేనికి ద్వేషాలు
అంతా ఒకటైతే మంచిదిరా
దేవుని నమ్ముకుని సాగిపోరా ఆ......

చ) నీటి బుడగేరా జీవితము జగతిని కాదేది శాశ్వతము
దీనుల సేవించి మంచిగ జీవించి
మనిషే దేవుడుగా మారాలిరా
మనకు మిగిలేది మంచొకటేరా ॥మనిషిని॥



**ఆరాధన** **ఏమంటావు** **పి.నాగేశ్వరరావు,తిలకం**

ప)ఆ. ఏమంటావు వేమంటా ఓయిబావా
ఈ మాటకేమంటావు ఓయిబావా
నువ్వు నామాట కేమంటావు ఓయి బావా
పదహారేళ్ళ పడుచుచిన్నది బంగారుఛాయతో కులుకుచున్నది
నీపైనే కన్నేసానంటే **2** నీవే నాకు కావాలంటే ॥ఏమంట॥

ఆ. అవునంటా అవునంటా నోసిపిల్లా
నీమాటకవునంటా నోసిపిల్లా
నువ్వు యేమన్నా సై అంటా నోసిపిల్లా

చ)అ. అందము చిందే సుందరియైతే
అన్ని విధాల నచ్చిదైతే ఆహా ఆ
వయసు గల్ల మగవాడినిగానా **2**
వయ్యారి బొమ్మను వదిలి పెడుదునా ॥అవు॥

చ)ఆ. బస్తీలోనా పెరిగినపిల్ల ఫేషనులెన్నో నేర్చినపిల్ల
తళుకు బెళుకులతో తమాషాచేసి



బావా నిన్నే వలచానంటే ॥ఏమం॥

చ)ఆ. పై వేషాలకు భ్రమసిపోదునా ఒట్టి షోకులకు మురిసిపోదునా
మంచి మనసుగల మగువే అయితే
తాళిపట్టుకుని తయారుగానా ॥అవు॥ఏమం॥

**ఆడపడుచు** **రిక్షావాలాను** **ఘంటసాల**

ప) రిక్షావాలాను నేను పక్షిలాగా పోతాను
కాళ్ళు మాత్రము రెండే అయినా
కదిలానంటే ఆగను చిన్న కారునైనా కొట్టేస్తాను ॥రిక్షా॥

చ) ఒంటిగా తిరిగే ఎంతోమందిని జంటకలిపి పంపించాను
ఒక ఇంటివాళ్ళుగా చేసాను
యేకాకిగా అల్లాడే నాపై ఎవ్వరూ జాలిచూపరు
నవ్వుతూ జారిపోతారు

చ) ఆకాశానికి నిచ్చెనవేసి గాలిమేడలే కట్టాను
పూలబాటలే వేసాను
అంతా కలయై దుమ్ముధూళితో
రోడ్డుపట్టుకుని వున్నాను హైరోడ్డుమీద పడిఉన్నాను ॥రిక్షా॥

చ) రేయింబవళ్లు శ్రమపడువాళ్లకు పాడుతిండి కరువెందుకు
ఈ రేషను బాధలు ఎందుకు
పైన ఉన్న వాడెవడో వాడీ ప్రశ్నకు జవాబు చెప్పాలి
ఈ తేడాలేమిటో తేల్చాలి ॥రిక్షా॥

**వెలుగు నీడలు** **ఓ రంగయో** **ఘంటసాలపి.సుశీల బృందం**

ప)అ. ఓ రంగయో పూలరంగయో
ఓరచూపు చాలించి సాగిపోవయో
పొద్దువాలిపోతున్నదోయి ఇంత మొద్దునడక నీ కెందుకోయి
**2** ॥ఓ॥

చ)అ. పగలనకా రేయనకా పడుతున్న శ్రమనంతా
పరులకొరకు దారబోయు మూగజీవులు
ఆ. ఆటలలో పాటలలో ఆయాసం మరచిపోయి
ఆనందం పొందగలుగు ధన్యజీవులు
చ)ఆ. కడుపారగా కూడులేని తలదాచగ గూడులేని
ఈ దీనుల జీవితాలు మారుటెన్నడో ॥కన॥
అ. కలవారలు లేనివారి కృష్టాలను తీర్చుదారి
కనిపెట్టి మేలుచేయగలిగినప్పుడే ॥ఓ॥

**జయసింహ** **ఈనాటి** **ఘంటసాల,జిక్కి**

ప)ఆ. ఈనాటి ఈ హాయి కలకాదోయి నిజమోయి 2
చ)అ. నీ ఊహతోనే పులకించిపోయే
ఈ మేను నీదోయీ
నీ కోసమే ఈ అడియాసలన్నీ
నా శ్వాస ఆశ నీవే కదా ॥ఈనాటి॥
చ)అ. యే నోముఫలమో యేనాటి వరమో
నీ ప్రేమజవరాలా
మనియేములే ఇక విరితావిలీల
మనప్రేమ కెదురేది లేదే సఖీ ॥ఈనాటి॥
చ)ఆ. ఊగేములే తులతూగెములే
ఇక తొలి ప్రేమ భోగాల ఆ.... ॥ఊగే॥
ఇద్దరు: మురిపాలతేలే మన జీవితాలు 2
దరహాసలీలా విలాసాలులే ॥ఈనాటి॥

**సంసారం** **కలనిజమాయెరా** **జిక్కి**

ప) కలనిజమాయెరా కోరిక తీరెగా





సాటిలేని దాటిగా మదినెంచు హాయిగా ॥కల॥
చ) ఓ.... కోయిలపాటే నోటిని తోచే
చిత్రం కాదా ప్రేమ 2 ॥ఓ॥
హృదయమునేదో తలంచుగాదా
తీయని బాధ ప్రేమ ॥హృదయ॥కల॥
చ) ఓ- ఏమో తెలియని భావమదేమో
ఇంపుగ మెరిసే నాలో 2
నిజమిదిగాని విశేషమేమో
నా మది మైమరపించే ॥నిజ॥2 ॥కల॥
చ) ఓ..... ప్రేమాలయమే హృదయమే కాదా
సుందరనందన సీమ 2 ॥ఓ॥
నేడో రేపో సుఖించదనుగా
ప్రేమ ఫలించునుగాదా ॥కల॥

**పాతాళ భైరవి** **వినవేబాలా** **రేలంగి**

ప) వినవేబాలా నా ప్రేమగోలా 2
నినుగనువేళ నిలువగజాలా ॥వినవే॥
చ) గుబుల్ గుబుల్‌గా గుండెలదరగా
దిగుల్ దిగుల్‌గా ఇది ఇదిగా ॥గుబల్॥ ॥వినవే॥
చ) చిరునవ్వు చాలే చిత్తయిపోతానే 2
మురిపిస్తె చాలే ముద్దయిపోతానే
చ) జోడుగూడి తోడిరాగం పాడుకుంటూ 2
మేడమీద పైడి బంగార్ తూగుటుయ్యాల్ వేడుకలగా
వూగరావా వూగరారా 2
చ) చెట్టుబట్టి జట కోలాటం తొక్కుడు బిళ్ళ ఆడే నాతో 2

తొక్కుడు బిళ్ల ఆడే నాతో 2
ఆడే నాతో ఆడే నాతో ఆడోనాతో 2

**శభాష్ రాజా** **ఓ వెన్నెల వయ్యారి** **జమునారాణి**

ప) ఓ వెన్నెల వయ్యారీ ఎవరిదారి చూచేవు 2
మదిలోన మొదలు మధురాతి మధుర
కథలేమిలే చకోరి ఓ
ఆ...ఆహా...

చ) పులకించు నాదుమేను ఉలికించే నేటిరేయి
ఆహా ఆహా ఆ- ॥పుల॥
ఊరించు నిదుర కనుదోయి మాయా
రాదేల అలిగిపోయి
విరహాల అలిగిపోయి వేగేవు చలియు చేరి
చెలికాని గెలువ తొలిసారి వలపు
వరలేయనేమితారి
ఆహా....ఆ

చ) మత్తయిన పిల్లగా నెత్తాలి చేరురోజావి
పోపోవే తారా పోవేమిరాజా
రాలేదు నాదు రాజా
చెలికాడు రాకపోడే తెలవారి పోవులోలా
పులకింతలైన గిలిగింతలందు
కులికేవు తనివితీరా
ఆహా....ఆహా..... ॥ఓ॥

**బంగారు తిమ్మరాజు** **నాగమల్లి** **జమునారాణి**

ప) నాగమల్లి కొనలోనా నక్కింది లేడికూన 2
ఎరవేసి హ గురిచూసి హ పట్టాలి మావా 2





పట్టాలి మావా

చ) చూపుల్లో కైపుంది మావా సొగసైన రూపుంది మావా
వయ్యారం వొలికిస్తుంది వన్నెలు చిన్నెలు నేర్పింది మావా 2
ఒ- ఉడుకుమీద ఉరికావంటే జడుసుకుంటది మావా 2
దాని వడుపుచూసి మచ్చిక చేస్తే వదలనంది మావా 2॥నాగ॥

చ) నడకలో హొయిలుంది మావా నాట్యంలో నేర్పుంది మావా 2
మలిసంజె చీకట్లోన నీటికి యేటికి వస్తుంది మావా
ఓ జాడచూసి కాచేవంటే దారికొస్తది మావా 2
దాన్ని జాలిచూపు నమ్మావంటే దగా చేస్తది 2

**అంతస్తులు** **నినువిడని** **పి.సుశీల**

ప) నిను వీడని నీడను నేను
కలగా మెదిలే కథ నేనే

చ) నును లేతపూవై విరిసి నిను నమ్మిచేరినా వలచి
వలపంతా ధూళిలో కలిసే 2 బ్రతుకే బలియై ముగిసే ॥నిను॥

చ) నిరుపేద కెందుకొ వలపు కలవారి ఆటనే గెలుపు 2
మృతియైన మాయని తలపు 2 బ్రతుకే చితియౌతుదకు ॥నిను॥

**చక్రపాణి** **ఉయ్యాల** **పి.భానుమతి**

ప) ఉయ్యాల జంపాలలూగ రావయా 2
తులలేని భోగాల తూగి ॥ఉయ్యాల॥

చ) తాతయ్య సిరువెల్ల వేరగ పెంపా
జాములో పుట్టిన బాబు నీవయ్య 2 ॥ఉయ్యాల॥

చ) మామను పరముక్కాయై మదిలోన మేరిసి
ఎదురింటి ఇల్లాలి ఒడినా వెలసి
ఎత్తుకుని ముత్తాత ఎంతెంతో మురిసి

నా వోరపు తారలతో నవ్వురా కలిసి 2

చ) మా మదిలోన కోర్కెను మన్నింపదయతో
అవతరించినావయ్యా అందాలరాశి
చిన్ని నా తండ్రికి శ్రీరామరక్ష 2
తప్పకా ఇచ్చురా తాతయ్య లక్ష 2 ॥ఉయ్యాల॥

**బొబ్బిలి యుద్ధం** **శ్రీకర** **పి. భానుమతి**

ప) శ్రీకర కరుణాలవాల వేణుగోపాలా 2
సిరులు యశము సోకేలా దీవించుమమ్ముల ॥శ్రీకర॥

చ) కాకతీయ వైభవం హంపివేంగి కాదటం
కన్నతండ్రి కలలు నిండేయో 2
కనకాల మర్థిల్లగా ॥శ్రీకర॥

చ) పెరిగి మాబాబు వీరుడై
ధరణీ సుఖాల ఏలగా
తెలుగుకీర్తి తేజరిల్లి 2
దిశరా విరజిల్లగా ॥శ్రీకర॥

**బాటసారి** **ఓ బాటసారి** **పి.భానుమతి**

ప) ఓ బాటసారీ నను మరువకోయీ
మజిలీ యెటయినా మనుమా సుఖాల ॥ఓ॥

చ) సమాజానికి దైవానికి బలియైతి నేను వెలియైతినే
వగేగాని నీపై పగలేనిదానా
నీ ఆదరణే నే నోచుకోనా ॥ఓ॥

చ) శృతిచేసి నానో ఈ మూగవీణ
సుభామాధురి పరిచూపినా
సదా మాసిపోయి శృతే నాకు వీడి



మనువీణ నీవుకొని పోయిదోయీ

**తోడు నీడ** **ఎన్నో రాత్రులు** **పి.భానుమతి**

ప) ఎన్నోరాత్రులు వస్తాయి కాని ఇదియే తొలిరేయి
ఎన్నో బంధాలున్నాయి కాని ఇది శాశ్వతమోయి ॥ఎన్నో॥

చ) ప్రక్కన అతడు నిలబడితే పరువం ఉరకలు వేస్తుంది 2
వయసుకు తగ్గది ఆ మొగ్గ వల్లమాలినది ఈ సిగ్గు ఎన్నో

చ) వస్తాడమ్మా నీరేడు ఏమిస్తాడో రుచిచూడు 2
మల్లెలమంచం పిలిచింది ఉయ్యాల తెరలో రానుంది ॥ఎన్నో॥

చ) ఎవరో చెబితే విన్నాను విన్నది నీతో అన్నాను 2
నాకు ఇంతే తెలిసినదే నీకే తెలియును మిగిలినది ॥ఎన్నో॥

**అనురాగం** **ప్రేమపిచ్చి** **పి.భానుమతి**

ప) ప్రేమ పిచ్చి ఒకటే నువ్వు నేను వేరే 2

చ) కథ చెబుతాను ఊ కొడతావా ఊ కొడతావా
జోకొడతాను బజ్జుంటావా బబ్బో ॥కథ॥
అదియిది కాదని అమ్మను కానని
అల్లరి చేస్తావా నన్నరి చేస్తావా

చ) నిండు మనసనే వెండిగిన్నెలో
నెయ్యి నెయం కలిపాను
పసిడిగిన్నెలో పాలబువ్వలో ఆశపాశం నిలిపాను ఆ....ఆ ॥ప్రేమ॥

**లైలా మజ్నూ** **ప్రేమేనేరమౌనా** **పి.భానుమతి**

ప) ప్రేమే నేరమౌనా 2 మాపై ఈపగేలా

వేదనగానే మా వలపంతా  వేసారునా మా ॥ప్రేమే॥

చ) ఏ పారనోములు నోచుకున్నానో 2 నేను
కూలే నిరాశై లైలా బ్రతుకే

చ) ప్రియుడే వగపాలై మతిమాలెనే
ననుకానక నిలిచాయోనా
రగిలే మదితో ఈలైలా మనువా ॥ప్రేమే॥

చ) నా ఆశయే మాసిపోయే మరువలేను నేడు చిన్ననాటి బావ
తుదియేదియైనా నీ ధ్యానమే లైలా పాట ॥ప్రేమే॥

**అంతా మన మంచికే** **అమ్మాయిలూ** **పి.భానుమతి**

ప)సాకీ: నాగరికత పేరుతో నవ్వుల పాలయ్యేరు
దోరవయసు జోరులో దారితప్పిపోయేరు
నా మాటలోని నిజం వింటారా మీరు

పాట: అమ్మాయిలూ అబ్బాయిలూ
నా మాటలో నిజం వింటారా మీరు

చ) దమ్మరో దమ్మంటూ పాడేరులే
ఆడామగా కలిసి ఆడేరులే ॥దమ్మరో॥
ఇదే గానమంటూ ఇదే నాట్యమంటూ
పెడదారిలో మీరు పడిపోతున్నారు

చ) ప్రతివారు లవ్‌పేరు చెబుతారురే
పైమోజుకే లొంగిపోతారులే
ఇదే ఫేషనంటూ ఇదే కల్చరంటూ
పెడదారిలో మీరు పడిపోతున్నారు

చ) ప్రతి జంట యీలాగే వర్ధిల్లాలి
ప్రతిఇల్లు ఈలాగే విలసిల్లాలి

21



ఈ చిరునవ్వుచిందే ఈ పసిపాపలుండే
సంసారమే గాదా సౌభాగ్యసీమ ॥అమ్మా॥

**మల్లీశ్వరి** **పిలిచినా** **పి.భానుమతి**

ప) పిలచినా బిగువటరా ఔరారా
చెలువలు తామే వలచివచ్చిన
భళిరారాజా

చ) ఈ నయగారము ఈ వయ్యారము
ఈ నవయవ్వన మారం నినునే
(పై చరణం మరలవస్తుంది)

చ) గాలుల తేనెల వాడని మమతల 2
నీలపు మబ్బుల నీడనుగనను
అందెల రవళుల సందడి మరిమరి
అందగాడా ఇటు తొందరచెయగా ॥పిలచినా॥

**దాగుడు మూతలు** **డివ్విడివ్వి** **పి.నాగేశ్వరరావు,బి.లత**

ప)అ. డివ్వి డివ్వి డీవ్విక్కం నువ్వంటేనే నాకిష్టం 2
డీడిక్కంది అదృష్టం గట్టెక్కింది మనకష్టం 2

అ. బాజాలతో బాజాలతో

ఆ. పందిట్లో ఇద్దరం ఒకటౌదం ॥బాజా॥డివ్వి॥

చ)అ. అందరు చుట్టాలు వస్తారు ఆనందమానంద మంటారు 2

ఆ. అబ్బాయి తొందర చూస్తారు
తాము అటు తిరిగి పకపకా నవ్వుతారు ॥డివ్వి॥

చ)ఆ. కవ్వించి సిరులన్ని కలిసొచ్చినా
కాబోవు పెళ్ళామే కరుపచ్చన

అ. కొండకు వేసాము ఒక నిచ్చెన
నీ కొంగు తగిలితే ఒళ్లు నులివెచ్చన ॥డీడీ॥

చ)ఆ. చుక్కావసంతాలు చల్లుకుందాం
ఎంచక్కా తలంబ్రాలు పోసుకుందాం
అ. దీవించి వేస్తారు అక్షింతలు
ఇక అవుతాయి సౌఖ్యాలు అక్షింతలు ॥దీవించి॥డివ్వి॥

**మంచి మనిషి** **పొన్నకాయల** **మాధవపెద్దిసత్యం, జానకి**

ప)అ. ఓ పొన్న కాయలవంటి పోలీసెంకటస్వామి
నిను నేను మరువజాలరా ॥ఓ పొన్న॥
బుట్టటోపి నెత్తిన పెట్టి పులిలాఠీ జంకనపెట్టి 2
జం అంటూ నువ్వంటే సరదాగా వస్తుంటే
వేషం చూసి వింతగాతోచి 2
డి.యస్.పి అనుకుంటినిరా
నాగూని ఎంకటసామి యేడి వెంకటసామి
మైన రెంకటసామి ॥నిను॥
అ. ఓ ఉల్లిపూవులాంటి బుజ్జినరసమ్మ
నిను ఎటుల మరచి ఉందునే ॥ఉల్లి॥
తెల్లాతెల్లాని గౌనులో నిన్ను చూస్తేను 2
ఆ ఒంపు ఆ సొంపు ఆ నునుపు ఆ మెరుపు
మైమరపించి మనసూరించి 2
మైకంలో పడతోసెవే
నా నవ్వులరాణి లైలాను ఓణీ నాజూకు జిగిణీ
నిను ఎటుల మరచి ఉందునే ॥పొన్న॥
చ)అ. రేయి పగలనకుండా డ్యూటీకి పోకుండా 2
నీ కోసం చూస్తుంటే నీకోసం చస్తుంటే
గుబులు గుబులుగా గుండె లదురుగా
కంటికి నిద్దుర రాదురా

22



నారాజా వెంకటస్వామి తాజా ఎంకటసామి
పెద్ద ఎంకటసామి నిను నేను మరువజాలరా ॥ఉల్లి॥
చ)ఆ. పగలంతా డ్యూటి నీకు రేయంతా బీటు నాకు 2
అ. నీదారి నాదారి కావేరి గోదారి
ముద్దుముచ్చట తీరాలంటే
అ. లగ్గంచూసే దెన్నటికో ఓ వయ్యారిభామా
ఆ. ఓ వరహాల మావా
అ. నా కలకత్తా జామా నిను ఎటులమరచి ఉందునే ॥ఓపొన్న॥

**పెళ్ళికానుక** **ఆడేపాడే** **పి.సుశీల**

ప) ఆడేపాడే పసివాడా ఆడేనోయి నీతోడ
ఆనందం పొంగేనోయీ దీపావళి
ఇంటింట వెలుగు దీపాల మెరుగు
ఎనలేని వేడుకరా 2
చ) చిరునవ్వు వెన్నెల్లు చిలికేటివాడా
అరుదైన చిరుముద్దు అరువీయరా
నా మదిలో నీకు నెలవే కలదా 2
బదులే నాకు నీవీయ వలదు
నీపై మేము నిలిపిన ఆశలు నిజమైన చాలునురా
చ) చిన్నారి జయమంచు మ్రోగే పటాను
చిటపటమని పూలు చిందే మతాబు
నీ రూపమే ఇంటిదీపముగాదు
మాలో పెరిగే మమతవు నీవు
మంచిని పెంచి మము మురిపించిన
మరి వేరే కోరమురా 2 ॥ఆడే॥

**తోడు నీడ** **అత్తవడి** **పి.సుశీల**

అత్తవడి పువ్వువలే మెత్తనమ్మా
ఆదమరచి హాయిగా ఆడుకోమ్మా
ఆడుకుని ఆడుకుని అలసిపోతివా
ఆడుకుని ఆడుకుని అలసిపోతివా
అలుపుతీరా బజ్జో మా అందాల బొమ్మ ॥అత్త॥
చ) అమ్మలు కన్నుల్లో తమ్మి పూవుల్లు 2
తమ్మి పూవులు పూయు కలిరు వెన్నెల్లు 2
ఆ వెన్నెలను మూసేసి కన్నీటి జల్లు
కన్నీరు రానీకు కరుగు నెండల్లు
లులులు లుహాయి ॥అత్త॥
చ) కనిపించే దేవుళ్లు కమ్మని పాపల్లు 2
కనిపెంచే తల్లికి కన్నుల జ్యోతుల్లు 2
వేయాలి పాపాయి తప్పటడుగుల్లు 2
చేయాలి ఆపైన గొప్పచేతలు
లులులులు హాయి హాయి హాయి హాయి
లాలి లాలి లాలి లాలి

**ముందడుగు** **కోడెకారు** **మాధవపెద్దిసత్యం, జానకి**

ప)అ. కోడెకారు చిన్నవాడా వాడిపోని వన్నెకాడా 2
కోటలోన పాగా లేసావా
చల్‌పూవులరంగా మాటతోనే మనసుదోచావా 2
అ. చింతపూల రైకదానా చిలిపిచూపుల చిన్నదానా
కోరికలతో కోటే కట్టావా
చల్ నవ్వులరాణి దోరవలపుల దోచుకున్నావా 2





చ)ఆ చెట్టుమీద పిట్టవుంది పిట్టనోటా పిలుపు ఉంది
పిలుపు ఎవరిదో తెలుసుకున్నావా
చల్ పూవులరంగా తెలుసుకుంటే కలిసి ఉంటావా 2
అ. పిలుపువిన్నా తెలుసుకున్నా పిల్లదానా నమ్ముకున్నా
తెప్పలాగా తేలుతున్నావే
చల్ నవ్వులరాణి నాకు జోడుగా నావ నడిపేవా 2
చ)ఆ. నేల వదిలి నీరు వదిలి నేను నువ్వను తలపుమాని
ఇద్దలొకటై ఎగిరిపోదామా
చల్ పూవులరంగా గాలిదారుల తేలిపోదామా 2
అ. ఆడదాని మాటనించే తేలిపోవటం తేలికంటే
తేల్చి తేల్చి ముంచుతారంట
చల్ నవ్వులరాణి మునుగుతుంటే నవ్వుతానంట 2 ॥కోడె॥

**నర్తనశాల** **నరవరా** **ఎస్.జానకి**

ప) నరవరా ఓ కురువరా ఆ
నరవరా ఓ కురువరా 2
వీరుల నీకు సరిలేరని
సరసులలో జాణవని విన్నారా కన్నారా
విన్నారా కన్నారా కనులారా ఓ.....
చ) ఓ సురపతి నేదిరించివగాన
పశుపతి మురిపించి బలాన ॥సుర॥
సాటిలేని వీరుండన్నా యశమునుగన్నా 2
అర్జున ఫల్గుణ పార్థకిరీటి బిరుదుగన్నవిజయా
చ) ఓ నినుగని తల పూచే ఉలూచి
కొనుమని చెయి ఛాచే సుభద్ర ॥నిను॥
నాదువన్నె చిన్నె గన్న చెలువలమిన్న 2
అలరులు నిలుచుని మొలకల గుర్తియై
పల్లవులల్లు కొకరా ॥నర॥

**అప్పచేసి పప్పకూడు** **మరదలా** **ఘంటసాల, పి.సుశీల**

ప)అ. ఓ మరదలా నా మదిలో పొంగిపొరలే ప్రేమవరదలా
నీరుపాలు కలిసి ఒకటైనటులే
నీవు నేను ఒకటేగదా
ఓ పంచవన్నెల చిలకా నీ కెందుకింత అలక 2
మాటాడవేమే 2 నీ నోటి ముత్యాలలొలక ॥పంచ॥
ఆ. ఓహొ బావా మార్చుకో నీ వంకర టింకర దోవా
ఉరికే నీవు నేను ఒకటే ననుకుంటే
ఒప్పుతుందా-ఈ లోకం
ఓ కొంటె బావగారూ.... హోయ్
ఓ కొంటెబావగారూ మనకెందుకింత పోరు 2
మా నాన్నగారు చూస్తే 2 మీ దుమ్ముదులుపుతారు
చ)అ. సీమటపాకాయలాగా చిటాపటా లాడేవు 2
ప్రేముందా లేదా ఓ మరదలా నా మీద
చ)ఆ. మరదలినైతే మాత్రం మరి అంతచనువా 2
మర్యాదకాదు నీ బావమరిది చొరవ ॥కొంటె॥

**పాపం పసివాడు** **అమ్మా చూడాలి** **పి.సుశీల**

ప) అమ్మా చూడాలి నిన్ను నాన్నను చూడాలి
నాన్నకు ముద్దు ఇవ్వాలి నీ వడిలో నిద్దుర పోవాలి
అమ్మా అమ్మా 2 అమ్మా
చ) ఇల్లు చేరే దారేలేదమ్మ నిన్ను చూసే ఆశేలేదమ్మ
నడవాలంటే ఓపికలేదు ఆకలివేస్తుంది
అమ్మా అమ్మా
చ) పలికేందుకు మనిషే లేడు నిలిచేందుకు నీడేలేదు 2
బాధగ ఉందీ భయమేస్తుంది ప్రాణం లాగేస్తోంది
అమ్మా అమ్మా ॥అమ్మా॥

24



**మంచి మనసులు** **ఎంతటక్కరివాడో** **జమునారాణి**

ప) ఆహ్ ఆహ్ ఆహ్
ఎంతటక్కరివాడు నారాజు ఏ మూలనో నక్కినాడు
పంటచేను గట్టుమీద ఒంటిగానే పోతుంటే
వెంటవచ్చినట్లున్నది ఎవరో వెనక నిలిచినట్టున్నది 2
గుబులు గుబులుగా గుండెజల్లుమని
బిక్కు బిక్కుమని చూసాను ఫక్కున ఫక్కని నవ్వేను
ఎవరు.... నా నీడ ॥ఎంత॥
చ) పొర్లిపొలు యేటేలోన బుటుకుబుటుకు మునుగుతుంటే
బుగ్గతాకినట్టున్నది ఎవరో పైటలాగి నట్టులున్నది
గిలిగింతలు పెట్టినట్టు ఒళ్ళంతా పులకరించే
నీళ్ళంతా వెతికినాను తుళ్ళి తుళ్ళి పారిపోయెను
ఎవరు.... హ చేప ॥ఎంత॥
చ) అర్ధరాత్రి వేళ నేను ఆదమరచి నిదురపోతే
వద్దచేరి నటులున్నది ఎవరో ముద్దులాడి నటులున్నది
చిక్కినాడు దొంగ అనుకుని సేయిచాచి పట్టబోతే
కంటికేమి కానరాక కరిగిపోయెను
ఎవరు.....కల ॥ఎంత॥

**ప్రేమలేఖలు** **పాడు జీవితము** **ఎ.ఎమ్.రాజా**

ప) పాడు జీవితము యవ్వనం
మూడునాళ్ళ ముచ్చటలోయీ
అయ్యయ్యో నీవు పరుగు లెచ్చటకోయీ ॥పాడు॥
చ) చీకటి దారి చుట్టు ఎడారి
చేయునదేమి నీ చెలియులు చేరితే
యతి ఇలువేరి
దారిలో మూడా తడబడకోరి 2 ॥పాడు॥

చ) కాని దానికి నీ రుణమే చెల్లు నీ రుణమే చెల్లు కంటికి
ఏడబాటంటే ఎదలో ముల్లు ఎదలో ముల్లు ॥పాడు॥

**పెళ్ళికానుక** **పులకించని** **జిక్కి**

పులకించని మది పులకించు వినిపించని కథ వినిపించు
కనిపించని ఆశలనింపు మనసునే మరపించు
గానం మనసునే మరపించు

చ) రాగమందమరాగమొలికి రక్తినొసగును గానం
రేపు రేపను తీపి కలలతో రూపమిచ్చును గానం
చెదిరిపోయె భావములను చేర్చి కూర్చును గానం
జీవ మొసగును గానం మదిచింత బాపును గానం

చ) వాడిపోయిన పైరులైనా నీరుగని నర్తించును
కూలిపోయిన తీగలైనా కొమ్మనలను తాకును
కన్నెమనసే ఎన్నుకున్న తోడుదొరికిన మదిలో
దోరవలపే ఎన్నుకున్న మదిదోచుకొమ్మని పిలుపు ॥పుల॥

**దొంగరాముడు** **లేవోయి** **జిక్కి**

ప) లోవోయి చిన్నవాడా లేలేవోయి చిన్నవాడా
నిదురలేవోయి వన్నెకాడా 2 ॥లేవోయి॥

చ) పొడిచింది చందమామ చేరి పిలిచింది వయ్యారిభామా 2
కురిసింది వెన్నెలవాన ఆహా విరిసింది పన్నీటివాన ॥లేవోయి॥

చ) కన్నుల్లో కళమూసేనీల నీ మదిలో మబ్బుమూసేనేలా 2
వ్యధచెంది సుఖపడలేవురా నీ బ్రతుకెల్లా కలమైపోవురా ॥లేవో॥

చ) నిన్నకలిసే మొన్న నాలోన ఉన్న నేడు రేపున్నా 2
ఉన్ననాడే మేలుకో నీ తనివితీరా యేలుకో ॥లేవోయి॥





**మర్మయోగి** **రావాలి రావాలి** **ఘంటసాల, జమునారాణి**

ప)అ. రావాలి రావాలి రమ్మంటే రావాలి రావాలి రావాలి
రకరకాల రసికతలెన్నో రాణీగారు తేవాలీ
రాణిగారు తేవాలి

ఆ. ఆగాలి ఆగాలి ఆగమంటే ఆగాలి ఆగాలి
ఆలుమగల మయ్యేదాకా అయ్యగారు ఆగాలి 2

చ)అ. మదిలోన నేను మనువాడినను మరిజాలమేలా

ఆ. ఆ మనసులోనే అరుదైన హాయి ఊహించుకోవోయి

అ. ఊహాలోకానికైనా నీవు ఓదార్చరావే ॥ఆగాలి॥

చ)ఆ. మగవారులయ్యో మది తెలుసుకోరు తమమాట తమదే

అ. ~~ఈ~~ ఆడవారు ఎవరైనా ఇంతే మురిపించినారు

ఆ. ఒక్కసారి వచ్చిన వనిత మరల తిరిగిపోదు ॥రావాలి॥

చ)అ. సరదాలపైన చన్నీళ్లు చల్ల మరియాదాకాదే

ఆ. పగ్గాలులేని ప్రణయాలలోనా సొగసేమి కలదోయి

అ. సొగకంటి సైగలు తెలిసే సాధించరాదే ॥ఆగాలి॥

**మర్మ యోగి** **నవ్వుల** **ఘంటసాల,జిక్కి**

ప) ఆ.....ఆ....ఓ నవ్వుల నదిలో పువ్వుల పడవకదిలే
ఇది మైమరపించే హాయి ఇక రానేరాదీ రేయి ॥నవ్వుల॥

చ) అనుకోని సుఖము పిలిచేను అనురాగ మధువు ఒలికేను 2
కొనగోటితో నినుతాకితే పులకించవలయు నీమేను॥నవ్వుల॥

చ) నిదురించవోయి ఒడిలోనా నినువలచెనోయి నెరజాణ 2
అరచేతిలో వైకుంఠము దొరికెను నీకు నిముషాన ॥నవ్వుల॥

**మూగనోము** **తల్లివినీవే** **పి.సుశీల బృందం**

ప) తల్లివినీవే తండ్రివి నీవే ॥తల్లివి॥
చల్లగ కరుణించే దైవము నీవే
చ) వేడుకున్న దయతలచే వేంకటరమణా
తోడునీడవై మాపై చూపుము కరుణ
వేంకటరమణా వేంకటరమణా 2
నీకన్న మాకెవరు లేనేలేరు
నీ దీవెనలే మాకుచాలు వేంకటరమణా ॥వెంకట॥ ॥తల్లి॥
చ) గాలిలోన దీపములా వున్నామయ్యా
నీ గాలివల్లనే వెలుగు నిలిచేనయ్యా ॥వెంకట॥ ॥గాలి॥
నీ పూజ కొరకు పూచిన పూవులమయ్యా
నీ పాదలే మాకు శరణం వేంకటరమణా
జుం జుం జుం

**బ్రహ్మచారి** **ఓ బ్రహ్మచారి** **ఎస్.జానకి బృందం**

ప) ఓ బ్రహ్మచారీ నినుకోరి
నిలుచున్నది చిన్నది నినుచేరి
ఆడపిల్ల కనబడితే అదిరి అదిరిపోతావు
ప్రేమ పాటములు చెబితే బెదిరి బెదిరి పోతావు
పడక పడక ఆ గొడవలోనా
నువ్వు పడనే పడ్డావు
చ) గడుసుపిల్ల గురిచూసింది
పడుచుదనం వలవేసింది
చూసి చూసి నినుచేరి పెనవేసుకుపోతుంది ॥ఓ॥
చ) బెండకాయ ముదిరిందంటే దండగ దండగ
బ్రహ్మచారి ముదిరాడంటే దండగ దండగ
తాపం కుదిరిన పరువంలోనే పండగ పండగ ॥ఓ॥

26



**భట్టి విక్రమార్క** **కొమ్ములు** **జిక్కి**

ప) కొమ్ములు తిరిగిన మగవారు కొంగు తగిలితే పోలేడు మా 2
కత్తులు దూసే మగవాడు ఎత్తులువేసే మొనగాడు
గాజుల గలగల గజ్జెలు గణ గణ 2
విన్నాడంటే తిన్నాడే కన్నెకు దాస్యం చేసాడే ॥కొమ్ము॥
చ) కన్నులు సైగలు చేసాయంటే పెదవులు నవ్వులు నిలిపాయంటే
ముదుసలియైనా ముచ్చట పడులే పడుచుదనమ్మే కోరునులే
ప్రణయంలో పడిపోవునులే ॥కొమ్ములే॥
చ) పడతుల తీయని కౌగిలో ప్రభువైనా పసిబాలుడని
మంచిని చెడుగా చెడును మంచిగా మార్చేశక్తి
ఆడముక్తి ఆడువారిదే ఈ జగతి ॥కొమ్ములే॥

**శ్రీకృష్ణతులాభారం** **మీరజలాగలడా** **పి.సుశీల**

ప) మీరజాలగలడా 2
నా యానతి వ్రత విధాన మహిమన్ సత్యావతి ॥మీర॥
చ) నటన సూత్రధారి మురారీ
ఎటుల దాటగలడో నా సత్యాపతి
వ్రత విధాన మహిమన్ సత్యాపతి
చ) సుధాప్రణయ జలధిన్ వైధాత్రికే
ఈదసాముగలడే నాతో నిక ॥సుదా॥ ॥మీర॥
వాదులాడగలడా సత్యాపతి
చ) మధుర మధుర మురళీ గానరసా స్వాదనమున ఆ....2
అధర సుధారిస మదినే గ్రోలగ 2 ॥మీర॥

**ఇద్దరుమిత్రులు** **శ్రీరామ** **మాధవపెద్ది సత్యం బృందం**

ప) శ్రీరామ నీ నామమెంతో రుచిరా

ఎంతో రుచి ఎంతో రుచి ఎంతో రుచిరా ॥శ్రీరామ॥

చ) పాలు మీగడలకన్నా పంచదార చిలకలకన్నా
పాలు మీగడకన్నా, కో:పంచదార చిలకలకన్నా
శ్రీరామ ఓ హెూ ॥శ్రీరామ॥

చ) అప్పులు చేయుటమావంతు దండన పొందుట మావంతు

కో: క్షమ దండన పొందుట మావంతు
పాపం చేయుట మావంతు దయ చూపించటమే నీ వంతు ॥శ్రీ॥
శ్రీ ముద్ర రమారమణ గోవిందో హరి

**ఇల్లరికం** **మధుపాత్ర** **జిక్కి బృందం**

ప) మధుపాత్ర నింపనోయి ఆ-
సుఖయాత్ర సాగునోయి ఆ-
ఇంపైనది సొంపైనది ఇకపోదు నిన్నువీడి ॥మధు॥

చ) నియమాలు ఏలనోయీ నీ స్వేచ్ఛ వీడవోయి
అనుకున్నది మనసైనది క్షణమైన మానకోయీ ॥మధు॥

చ) వరలోకమున్నదంటే అదినమ్మ రాని మాట 2
ఇహమందునే సుఖమున్నది ఇది నిత్యసత్యమోయి ॥మధు॥

చ) నవయవ్వనాన్ని గ్రోలి పవళింపు చేయి స్వామి 2
వలప్రాయము చెలి సాయము ఇల సాటిలేనివోయి ॥మధు॥

**విప్రనారాయణ** **ఎందుకోయి** **పి.భానుమతి**

ప) ఎందుకోయి తోటమాలి అంతులేని యాతనా 2
ఇందుకేనా నీవు చేసే పూజలన్నీ తపోధనా

చ) వన్నె వన్నె చిన్నెవాడు ఈ విలాసం 2
చందమామ చిన్నబోవు ఈ ప్రకాశం
నిన్నేలువాని వీలలేరా 2





కన్నా కనరా ఏలుకోరా 2

చ) అందరాని విందుపై ఆశలేదా 2
పొందుకోరు చిన్నదాని పొందనేల
అందాలరామా అందరారా 2
ఆనందమిదయే అందుకోరా 2

**అంతస్థులు** **దులపరబుల్లోడా** **పి.భానుమతి బృందం**

ప) దులపరబుల్లోడా హెూయ్ హెూయ్
దులపరబుల్లోడా దుమ్ము దులపరబుల్లోడా
చిలిపికళ్ళలో షికార్లుకొట్టే
మలపరాయులను పిలకపట్టుకుని
వన్ టు త్రి చెప్పి ॥దులపర॥

చ) సిరిగల చుక్కల చీరకట్టుకుని
జవ్వాది కలిపిన బొట్టు పెట్టుకుని
వరాలబొమ్మ ముద్దులగుమ్మ
కాలేజీకి కదిలిందంటే
వెకిలి వెకిలిగా వెర్రి వెర్రిగా
వెంటపడే రౌడీల పట్టుకుని అ.పట్టుకుని
తళాంగు తధికిణ తకతోం తోంమని 2 ॥దులపర॥

చ) సాంప్రదాయమగు చక్కనిపిల్ల
సాయంకాలం సినిమాకొస్తె వస్తే
ఇదే సమయమని ఇంతే చాలునని
పక్కసీటులో బైఠాయించుకుని అ:ఎట్టా
చీకటి మరుగున చేతులువేసే
శిఖండిగాళ్లను ఒడిసిపట్టుకుని

చింతబరికను చేతపట్టుకుని

చ) రోడ్డుపట్టని కారులున్నవి
మూడంతస్తుల మేడలున్నవని
డబ్బు చూసి ఎటువంటి ఆడది
తప్పకుండా తమ వలలో పడునని
ఈలలువేసి సైగలు చేసి
గోలచేయు సోగ్గాళ్ళను పట్టి ఆ.పట్టి
వీపుకు బాగా సున్నం పెట్టి ।దులపర॥

చ) మాయామర్మం తెలియని చిన్నది
మంగళగిరి తిరుణాళ్ళకుపోతే పోతే ॥మాయా॥
జనం వత్తిడికి సతమతమవుతూ
దిక్కుతోచక తికమకపడితే అయ్యయ్యో
సందుచూసుకుని సరసాలకుదిగు
గ్రంథ సాంగులను కాపుచేసుకుని

అ. రమారమణ గోవిందా హరి 2 ॥దులపర॥

## మురిపించే మువ్వలు   నీలీల   ఎస్.జానకి

ప) ఆ......ఆ....

అ. శాంతా కూర్చో ఏం పాట ఆపివేసావు ఆ.ఉహు
కోమలమైన నీ గాన వాహినిలో ఈదులాడు
కుతూహలపడేనన్ను వారించకు శాంతా

ఆ. నా గానం నీ దివ్య నాదస్వరం ముందు

అ. కోయిలతో పాడే గోరువంక
ఈ శృంగార మర సంగీత విద్యను సార్థకం
చేస్తాయి పాడు పాడు శాంతా

ఆ. నీ లీల పాడెదదేవా మనవి ఆలించ లేడెదదేవా





నను లాలింపు మా ముద్దుదేవా ॥నీ లీల॥
సింధూర రాగంబుదేవా ఆ....
దివ్య శృంగార బావంపుదేవా
వైణీ చెలువాలు నినుకోరు నీవురావా ఎనవి ॥నీ లీల॥

చ) అనుపమ వరదాన శీలా 2
వేగ కనిపించు కరుణాలవాలా ఎనని
సగమపని ॥నీ లీల॥
నిసనిదపమగమగరిసని
సానిపరమప మగరిస నిదమపగరిని
సారిసనిసరిస నినిస పపనినిస
మమపప నినిస గరిప గరిస నినిప పపని
మమప దదమ మమప నిసదరిని
పానిదపమగరిసని సగద సగన సగమప గరిస నిరసస
నినిస మమప నిపనిసన పనిపస నిదప మగరిసస
గమపనిసా నిసగరిసని నినిరి నిససని
సరి ని సరిద నినిగరిని దని
నిరిరి నిసస నిరిరి నిసస నిదపా
నినిసా ఆ.... రిససమా నిమపస మపసనిరి ఆ....
సాని సాని ససని ససరి
పనిమ సమరి మపపని నిసస
పనిపనిసస మగసమ
పనిని నిదమ సరిని
పసి సరి సరి తది సరిగని తరికితట
దిననిదప తరికిటతోం నిరపమ
తరికిటిక సగమప దకిటతోం

సనిదరి సరిస నిథరికిటతోం
గరిరిసనిద మపరి ॥నీలి॥

**ఆడబ్రతుకు** **తనువుకెన్ని** **పి.బి.శ్రీనివాస్**

ప) తనువుకెన్ని గాయాలైనా మాసిపోవు నేలాగైనా
మనసు కొక్కగాయమైనా మాసిపోదు చితిలోనైనా ॥తనువు॥
చ) ఆడవాళ్ళు ఆడుకునే ఆటబొమ్మ ఈ మగవాడు ఆ.... 2
ఆడుకున్న ఫరవాలేదు పగులకొట్టి పోతారెందుకో 2॥తనువు॥
చ) మగువలను పుట్టించారే మాసుఖమునకే అన్నారే
అందుకు ధరతెమ్మన్నారే బ్రతుకే బలి ఇమ్మన్నారే 2 ॥తనువు॥

**అమ్మమాట** **మాయదారి** **ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) మాయదారి చిన్నోడు మనసే లాగేసిండు
నా మనసే లాగేసిండు
లగ్గమెప్పుడ్రా మావా అంటే
మాఘమాసం ఎల్లేదాకా మంచిరోజు లేదన్నాడే
ఆగేదెట్టాగా అందాక వేగేదెట్టాగా 2
కావమ్మ చెప్పవే రావమ్మ చెప్పవే రత్తమ్మ చెప్పవే
అత్తమ్మ చెప్పవే ॥ఆగే॥ ॥మాయ॥
చ) చింత చెట్టెక్కి చిగురు కోస్తుంటే
చిటిచిటిగాజుల్లు తాళం ఏస్తుంటే
చిగురుల్లో చిగురుల్లో
చిగురుల్లో మాటేసి కనుగీటిండే
జివ్వున ప్రాణాలు తోడేసిండే
ఎప్పుడ్రా మావా అంటే
సంకురాతిరి పొయ్యేదాకా మంచి ఘడియే లేదన్నాడే





ఆగేదెట్టాగా అందాకా వేగేదెట్టాగా
ఎల్లమ్మ చెప్పవే మల్లమ్మ చెప్పవే పుల్లమ్మ చెప్పవే
బుల్లెమ్మ చెప్పవే ॥ఆగే॥
ఊరి చెరువులోనే నీదులాడు తుంటే
నీటి నురుగులో తేలి తేలిపోతుంటే
బుడుంగున బుడుంగున
బుడుంగున మీదికి తేలిండే
నా తడి కొంగు పట్టుకుని లాగిండె ॥బుడుం॥
ఎప్పుడ్రా మావా అంటే
శివరాతిరి ఎల్లెదాకా శుభలగ్నం లేదన్నాడే
ఆగేదెట్టాగా అందాక ఏగేదెట్టాగా
ఉన్నమ్మ చెప్పవే గున్నమ్మ చెప్పవే
కన్నమ్మ చెప్పవే చిన్నమ్మ చెప్పవే ॥అగే॥
చ) కందిచేనులో కానని కాపేసి
సందెకాడ ఒంటరిగా దొంకదారి నొస్తుంటే ॥కంది॥
గబుక్కున గుబుక్కున
గబుక్కున కళ్లు రెండు మూసిండే
రివ్వున వాటేసి నవ్వేసిండే
ఏందిరా మావా అంటే
కోడికూసి కూయంగానే తాళీకడతనన్నాడే
ఆగేదెట్టాగ ఈ రాతిరి వేగేదెట్టాగా
అమ్మమ్మ చెప్పవే అయ్యమ్మ చెప్పవే
పెద్దమ్మ చెప్పవే పిన్నమ్మ చెప్పవే ॥ఆగే॥ ॥మాయ॥

**రౌడీలకురౌడీలు** **తీస్కోకోకో** **ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) తీస్కో కోకో కోలా ఏస్కో రమ్ముసారా
చూస్తే మజా గుటకేస్తే నిషా

కలిపికొట్టు మొనగాడా ॥తీస్కో॥

చ) మతిచెడితే హ మందుంది మనసైతే హ నేనున్నా 2
రెండూ కై పిచ్చే రేయి బలే హాయి
హాయి మగడా నువ్వు బిగించు
నీ సగం సగం తెగింపులు సుఖం లేదురా ఇయ్యి ॥తీస్కో॥

చ) ఊరించె వంపులు ఉడికెత్తే సొగసులు 2
జతగా నేనుంటా జల్సా చేయిస్తా
కులాసాగా ఒక తమాషా ఈ ఉమర్‌కయ్యాం
సరాగమమే పసందని రా ఇయ్యి ॥తీస్కో॥

## భలే రంగడు  పగటి కలలు  ఎల్.ఆర్.ఈశ్వరి

ప)ఆ. పగటి కలలు కంటున్న మావయ్యి
గాలిమేడలెన్ని నువ్వు కట్టావయ్యి
మావయ్యా ఓ మావయ్యా 2

అ. గల గల నవ్వేటి గంగమ్మ బంగారు మేడలెన్నో కట్టానమ్మ 2
గంగమ్మా గంగమ్మా

చ)ఆ. అందని కొమ్మకు నిచ్చెన ఏస్తున్నాడు అబ్బాయి ఏడేడో చూస్తున్నారు
లక్షలు వచ్చేదాకా కాసుకున్నాడు అందాక మోజులన్నీ దాచుకున్నాడు 2
మావయ్యా ఓ మావయా హెూయ్ హెూయ్ ॥మావయ్యా॥

చ)అ. పైసాలేంది దేవుడైనా పలకరించడే అసలు పలకరించడే
చూసీ చూడనట్టు మొగం తిప్పుకుంటాడే
ముప్పయి లక్షలు వచ్చేరోజు ఉన్నదే
నీకు నాకు జతలేదని రాసి ఉన్నదే
గంగమ్మా ఓ గంగమ్మా 2

చ)ఆ. డాబుసరిగ కూసుంటే డబ్బులొస్తాయా





మాటలు దులిపేస్తుంటే మూటలొస్తాయా
మావయ్యి నీ సంగతి తెల్సులేవయ్యి
పిచ్చి పిచ్చి వేషాలు మానుకోవయా హై 2
మావయ్యా ఓ మావయ్యా హే హై 2

చ)అ. రంగడంటే అల్లాటప్పా రంగడుకాడే భలేరంగు వీడు
నలుగుర్లో దర్జాగా వెలిగిపోతాడే
అత్తకొడుకు ఎంతవాడో అప్పుడు చూస్తావు
అబ్బో అబ్బో అని మెచ్చి జేబు కొటతావు
గంగమ్మా గంగమ్మా 2 ॥పగటి॥

## తోడికోడళ్ళు  టౌనుపక్క  ఘంటసాల,జిక్కి

ప)అ. మూటాముల్లే కట్టేయి  ఆ.ఎక్కడికి అ.బస్తీకి

అ. తింటానికి కూడు చాలదే జాంగిరీ ఉంటానికిల్లు చాలదే
బస్తీకి పోదాము జల్సా చేద్దామే రావే నా రంగసానీ

ఆ. టౌను పక్కకెళ్ళొద్దురో డింగరీ డాంబికాలు పోవద్దురా
టౌను పక్కకెళ్ళావో డౌనై పోతావోరబ్బీ బంగారు సామీ

చ)అ. రెక్కలన్ని విరుచుకుంటూ రిక్షాలు లాక్కుంటూ 2
చిల్లరంతా చేర్చుకుంటా సినిమాలు చూసుకుంటా
షికార్లు కొడదామే పిల్లా జల్సా చేద్దామే
బస్తీకి పోదాము పైసాచేద్దామే రావే నా రంగసాని

ఆ. కూలి దొరకదు నాలిదొకరదు గొంతు తడుపుకొన నీరు దొరకదు 2
రేయిపగలు రిక్షాలాగిన అద్దెకుపోను అణామిగలదు
గడప గడపకుకడుపు పట్టుకుని
ఆకలాకలని అంగలార్చితే
వేపుకుతింటే కొట్టిస్తారు కుక్కలనే ఉసిగొల్పేస్తారు చాల్లే ॥టౌ॥

చ)ఆ.ఫ్యాక్టరీలో పని సులవంట గంటైపోతే ఇంట్లో ఉంటా

కాఫీతోటే గడపాచ్చంట కబుర్లు చెప్పి బతకొచ్చంట
ఆ. అట్టాగా
అ.చూడచిత్రమంట పిల్లా సోద్యమవతదంట
బస్తీకి పోదాము పైసా చేద్దామే రావే నా రంగసారి ॥టౌన్॥
చ)ఆ. పిచ్చిపోయే పిచ్చి ఖర్చులు పోకిరి మూకలు సావాసాలు
చీట్లపేకలు సిగసిగపట్టు తాగుడు వాగుడు తన్నులాటలు
ఇంటిచుట్టిన ఈగలు దోమలు ఇరుకు సందులు మురుకు
వాసనలు అంటురోగములు తగిలి చచ్చినా అవతల
కీడ్చే దిక్కేవుండదు.
ఆ. అయ్యబాబోయ్
చ)అ. ఏలికేస్తే నువ్వు కాలికేస్తవు ఎనక్కి రమ్మని గోలచేస్తావు
ఏదారంటే గోదారంటావు ఇరుకునపెట్టి గోలచేస్తావు
దిక్కుతోచనీవే పిల్లా తికమక చేసేవే
బస్తీకి నేపోను నీతో ఉంటానే రాణీ నా రంగసాని
చ)అ. గొడ్డుగోదా మేపుకుందాం కోళ్లు మేకలు పెంచుకుందాం
ఆ. కూరనార జరుపుకుందాం పాలు పెరుగు అమ్ముకుందాం
ఇద్దరు: పిల్లాజెల్లాను చూసుకుందాం కలోగంజియో తాగిపడుకుందాం
టౌను పక్క కెళ్ళొద్దండోయి బాబులు
డాంబికాలు పోవద్దండోయ్
టౌన్‌పక్కకెళ్ళారో డౌనైపోతారు తానితన్ననతానాతన్నానతానా

**దొంగరాముడు** అందాల చందాల జిక్కి

ప) అందచందాల సొగసరివాడు 2
విందు భోంచేయ వస్తాడు నేడు
చందమామ ఓహెూ చందమామ 2 ॥ఓ॥
చ) ఓ చూడచూడంగా మనసగువాడు
యీడు జోడైనా వలపులరేడు



సొగ్గాడు నీకన్నా సోకైనవాడు
విందు భోంచేయవస్తాడు నేడు ॥చందా॥ ॥ఓ॥
చ) ఓ... వానికన్నుల్లో వెన్నెల జాము
వాని నవ్వులో ముత్యాలురాలు
సొగ్గాడు నీకన్నా చల్లనవాడు
విందు భోంచేయవస్తాడు నేడు ॥చందా॥ ॥ఓ॥
చ) నేటి పోటీల గడుసరివాడు
మాటతో గెలచు మగసిరివాడు
సొగ్గాడు నీకన్నా సిరిగలవాడు
విందు భోంచేయునేడు ॥అందచందాల॥

31 **చెంచులక్ష్మి** పాలకడలిపై పి.సుశీల

ప) పాలకడలిపై శేషతల్పమున
పవళించేవా దేవా ॥పాల॥
బాలుని నను దయపాలించుటకై
కనిపించేవా మహానుభావా ॥బాలుని॥ ॥పాల॥
చ) అలకలు అల్లల నాడుచు ముసరగ ॥ 2
నెలనవ్వులు పలకించే మోము ॥ 2
తెలికన్నుల కరుణారస వృష్టి ॥ 2
తిలకించిన మైపులకించే స్వామీ ॥ ॥పాల॥
చ) ఆదిలక్ష్మి నీ పాదము లొత్తగ
వేదమంత్రములు వివరించి చదువ ॥ఆది॥
నారదాది ముని ముఖ్యులు చేరి ॥ 2
మోదమలర నినుగానము చేయగ ॥పాల॥

**లేతమనసులు** అందాల పి.బి.శ్రీనివాస్,సుశీల

ప)అ. అందాల ఓ చిలకా అందుకో నాలేఖ
నామదిలోని కలలన్నీ ఇకచేరాలి నీదాకా
ఆ. అందాల చెలికాడా అందుకో నా లేఖ
నా కనులతో రాసాను ఈ మదిలోన దాచాను
చ)అ. మిసమిసలాడే వెందుకని తళతళ లాడే వేమిటని॥ 2
కురుల మోముపై వాలెనేలనో
విరులు కురులలో నవ్వెనెందుకో
అడుగుతడబడే చిలక ఏలనో
పెదవి వణికెను చెలియకెందుకో ॥అందాల॥
చ)అ. మిసమిసలాడే వయసోయి తళతళలాడెకనులోయి ॥2
కురులు మోముపై మరులు గొనెనులే
విరులు కురులలో సిగ్గులు నింపితే
అడుగు తడబడె సిగ్గు బరువుతో
పెదవి వణికెలే వలపు పిలుపుతో ॥అందాల॥
చ)ఆ. నీవే పాఠం నేర్పితివి నీవే మార్గం చూపితివి
అ. ప్రణయ పాఠము వయసు నేర్పులే
మధుర మార్గము మనసు చూపులే
ఆ. నీవు పాడగా నేను ఆడగా
యుగము క్షణముగా గడిచిపోవుగా ॥అందాల॥

## తోడు నీడ ఎందులకీ పి.సుశీల

ప) ఎందులకీ కన్నీరు ఎందుకిలా ఉన్నారు
నేనేమై పోయాను ఉన్నాను
నీడై ఉన్నాను మీ నీడై ఉన్నాను ॥ఎందు॥
చ) తనువు వదలిపోయినా తలపు విడిచి పోలేదు
కనుల ఎదుట లేకున్నా మనసు నిండి ఉన్నాను
వేరొకటై రూపంలో చేర వచ్చినది నేనే
కన్నులుంటే చూడలేక కలతపడుట ఏలనో ఏలనో ॥ఎందు॥





చ) నన్నింకా మరువలేక నలగి కలగి పోతారా
నమ్ముకున్న కన్నెబ్రతుకు నరకం చేస్తారా। నన్నింక
మరచిపోండి మమతలన్ని మరచిపొండి గతాన్ని
ఎదునుమదిని చేసుకుని ఏలుకోండి ఆసతిని మీ సతిని ॥ఎందు॥

## ఆస్తిపరులు సోగ్గాడే చిన్ని నాయనా పి.సుశీల

ప) సోగ్గాడే చిన్ని నాయనా
ఒక్క పిట్టలైన కొట్టలేడు సోగ్గాడు
చ) కట్టెతుపాకెత్తుకుని గట్టుమీద నడుస్తుంటే
కాలుజారి పడ్డాడే సోగ్గాడు
పగటి వేషగాడల్లే పల్లెటూళ్ళో తిరుగుతుంటే
కుక్కపిల్ల భౌ అంది కన్నెపిల్ల పక్కుమంది ॥సోగ్గాడే॥
చ) కళ్ళజోడు వేసుకుని గళ్లకోటు తొడుక్కుని
పిల్లగాలి కొచ్చాడే సోగ్గాడు
చిట్టివలస వాగుకాడ పిట్టతుర్రుమంటే 2
బిక్క మొఖమేసాడు చుక్కలొంక చూసాడు 2 ॥సోగ్గాడే॥
చ) మూతిమీసం గొరుక్కుని బోసి ముఖం పెట్టుకుని
వేటకోస మొచ్చాడే సోగ్గాడు ॥మూతి॥
బుల్లిదొర వచ్చెనని కుక్కపిల్ల ఎక్కిరిస్తే
ఎర్ర మొగం వేసాడు మిర్రి మిర్రి చూసాడు ॥సోగ్గాడే॥

## మూగమనసులు ముక్కుమీద జమునారాణి

ప) ముక్కుమీద కోపం నీ ముఖానికే అందం
నా బుంగమూతి చందం నీ ముందరి కాళ్ళ బంధం ॥ముక్కు॥
చ) అడప తడప ఇద్దరు అలిగితేనే అందం 2
అలకతీరి కలిసేదే అందమైన బంధం 2 ॥ముక్కు॥
చ) చిన్నవాని బుగ్గలకు సిగ్గొస్తే అందం 2
బుగ్గమీద చిటికేసి దగ్గరకొస్తే బంధం ఆ 2

చ) ఈడొచ్చిన పిల్లకు తోడుంటే అందం 2
ఈడుజోడు కుదిరినాక మూడు ముళ్ల బంధం 2 ॥ముక్కు॥
చ) తల్లి గోదారికే ఎల్లువస్తే అందం 2
ఎల్లువంటి బుల్లోడికి పిల్లగౌరి బంధం 2 ॥ముక్కు॥

### పవిత్ర హృదయాలు — శ్రీవేంకటాచల — ఎస్.జానకి

ప) శ్రీవేంకటాచల శిఖరాగ్రవాసా
ఆశ్రిత మందార హే శ్రీనివాసా ఆ- హే శ్రీనివాసా
శరణన్న వారిని కరుణించే తిరుమలవాసా జగదీశా
తిరుమలవాసా జగదీశా
చల్లని నీ చూపే చాలును స్వామీ ఆ.... ॥2॥
సురుచిర సుందర దరహాసా ॥తిరు॥
చ) అందరు నీ కనుపాపలేగాదా
ఈ దీనులపై నీ దయరాదా
ఇలవేలుపుపై వెలసిన దేవా 2
ఈ ఇంటి చీకటి తొలగించరావ ॥తిరు॥
చ) ఏ సిరులు కోరి నిను కొలువలేదు
ఏ వరములు నేను ఆశించలేదు
కలతలు కనరాని కన్నీరేనేని ॥2॥
బ్రతుకుంటే చాలు అదే పదివేలు

### దేవదాసు — తానే మారెనా — బాలసరస్వతి

ప) తానే మారెనా గుణమ్మే మారెనా
దారి తెన్ను లేనేలేక ఈ తీరాయెనా ॥తా॥
తొలిచూపు నాటి రూపుమారే ధోరణి మారే 2
నిలువెల్ల పెళ్ళునాయే నిట్టూర్పే సుధాయే
యేదిలేని పేదై పోయే ఈ తీరాయెను





చ) వలపు తీరు ఈ తీరెనా
మా చెలిమి కలలో పెన్నిదానమా ఆ
పెనుచీకటైన జీవితాన వెలిగిన జ్యోతి 2
మరుపోయే మాసిపోనా అంతమ్మే ఫలమ్మా
యేరికోరు ఉల్లాసాలు ఈ తీరెయెనా
చ) నా సేవలకు ఇంతే వరమా
బాకిదే కడసారి దరిశనమా ఆ
ఆడియాశపాలు చేసినారు కోరినవారు?
మనసైన చేరలేని ఈ దాసి ఇకయే
గాలిమేడ కూలిపోయె ఈ తీరుయెనా ॥తానె॥

### దేవదాసు — అంతా భ్రాంతియేనా — బాలసరస్వతి

ప) అంతా భ్రాంతి యేనా జీవితాన వెలుగింతేనా
ఆశా నిరాశేనా మిగిలేది చింతేనా ॥అంతా॥
చ) చిలిపితనాల చెలిమే మరచితివో 2
తలితండ్రుల మాటా మరచితివో 2
పేదరికమ్మ్మ ప్రేమపదమ్మ్మ మూసివేసినదా
నా ఆశే దోచినదా ॥అంతా॥
చ) మనసున లేని వారి సేవలతో 2
మన సేయగలేని నీపై మమతలతో 2
సంతాలపాలై చింతిల్లుటేనా వంతాదేవదా
నావంతా దేవదా ॥అంతా॥

### జయం మనదే — వినవోయీ — జిక్కి

ప) వినవోయీ బాటసారి కనవోయీ యిందుదారి 2
వినవోయీ కనవోయీ ॥విన॥
చ) కష్టాలు ఎవరికైనా కలకాలం ఉండవోయి 2

ఆనందం అనుభవించు అవకాశం కలుగునోయి
తగదోయి పరితాపం కదలిరావోయి ఎదుటలేదోయి ॥వి॥
చ) నిదురబోవు లోకాన్ని తట్టిచేయి లేపవోయి
అంధకార మంతరించి వెలుగు జాడనోచునోయి
కాలం నీ  కనుకూలం కలుసుకోవోయి తెలుసుకోవోయి
చ) నీరసించు శక్తినంతా చేరదీయ పూనవోయీ 2
జీవితాన సార్థకమ్ము చేయుదారి నడపవోయి
జనవాక్యం మనదేనోయి
భయము లేదోయి జయము నీదోయి ॥వి॥

**శాంతినివాసం** రావేరాధా ఘంటసాల,జిక్కి

ప)అ. రావేరాధా,  రాణీరావే రాధనీవే  కృష్ణుడు నేనే
రమ్యమైన శారదరాత్రి రాసలీల వేళ ఇదే 2
ఆ. రారా కృష్ణా రారా కృష్ణా రాధ నేనే కృష్ణుడు నీవే
రమ్యమైన శారదరాత్రి రాసలీల వేళ ఇదే 2
చ)ఆ. ఒంపులతో సొంతమని ఇంపాసగే యమునేది
అ. సుందరి నీ వాలుజడే సొగసైన ఆ యమునా
ఆ. హోయి నాటి తీరా కోర్కెలే నీడే పున్నమి జాబిలివీడె
రాధ నేనే కృష్ణుడు నీవే రాసలీల వేళ ఇదే
చ)ఆ. విరిసిన పూపొదలేవి విరిపనిలో విభుడేడి
అ. వికసించే నీ కనుల వెలిగేనే నీ విభుడు
ఆ ఓయి మూగబోయే మానసమురళి మురిసిమోగే
మోహనరవళీ
అ. రాధ నీవే కృష్ణుడ నేనే రాసలీల వేళ ఇదే 2
ఇద్దరు: దేవి రాధా మాధవలీల పావనమ్ము బృందావనము
మనము రాధా కృష్ణులమే మధారిమాయె ఈవనము

**పసిడి మనసులు** నిన్నే పి.సుశీల





ప) నిన్నే వలచితినోయీ కన్నుల్లో దాచితినోయీ
వెన్నెల్లో వేచితినోయీ
నీకై- అభిసారికనై ఓ ప్రియా ॥నిన్నే॥
మదిలో కోయిలపాడా మమతల ఉయలూగా
ఈరేయి నీకోసం వేచితి అభిసారికనై ఓ ప్రియా నిన్నే
చ) వెన్నెల కురిసేవేళ మల్లెలు పూచేవేళ
విరిసే నిండు వెన్నెలో వేచితి అభిసారికనై
ఓ ప్రియా-- ॥నిన్నే॥

**అక్కా చెల్లెలు** పాండవులు పి.సుశీల

ప) పాండవులు పాండవులు తుమ్మెదా
పంచ పాడవులోయమ్మ తుమ్మెదా
చ) కన్నెగానె బతుకుగడిచిపోతుంది
నన్నెవరేలుకుంటారు అనుకున్నది
జానకి అనుకున్నది
శ్రీరామచంద్రుడే చేసుకుంటాడని విన్నది
ఒళ్ళంతా జల్లన్నది
ఓ యమ్మా ఒళ్ళంతా జల్లన్నది ॥పాండవు॥
చ) నవమనధ్ముడునివంటి నాథుని కనులార
ఒక్కసారి చూడగ పుబలాటపడ్డది ॥నవ॥
తుమ్మెదా ఉబలాటపడ్డది ॥తుమ్మెదా॥
పెళ్ళిపీటల మీద వెళ్లి కూర్చున్నది
కళ్ళలో కాని సిగ్గు కమ్మేసింది
ఓ యమ్మా బుగ్గలకు పాకింది ॥పాండ॥
చ) నీ గుండెలోనె నే నుండిపోవాలి

నీ అండనె నేను పండిపోవాలి
నా నోము పంట పండాలి
రాముడే రాముడు జానకే జానకని
ముందు వెనకందరూ మురిసేపోవాలని
జానకి మొక్కుతో మొక్కుకుంది

**వివాహబంధం** **విన్నావా** **పి.భానుమతి**

ప) విన్నావా, విన్నావా, మనసులోన దాగియున్న మధురగీతి
చ) తొలి చూపులు నా మదిలో తలుపు తీసెనే
పెదవులపై చిరునవ్వులు నిదురలేచెనే ॥విన్నావా॥
చ) తలపులన్ని వేణువులై పిలువసాగెనే ॥విన్నావా॥
హృదయమై- యమునా నదియై కదలసాగెనే ॥విన్నా॥
చ) అందరావి చందమామ ముందు నిలిచెనే
అణువణువేప వెన్నెలే ఆర పోసెసే
వలపులు విరజాజులుగా పరమళించెనే ॥విన్నావా॥

**అందాలరాముడు** **పలుకు**

**బాలమురళీ కృష్ణ, మాధవపెద్ది, రాఘవులు**

ప) పలుకే బంగార మాయెరా- అందాల రామ
పలుకే బంగార మాయెరా
చ) ఖగరాజగమన నీవే జగముల సృష్టించావు
జగమంతా ఒక ఇల్లని జనులంతా సోదరులనే
పలుకే బంగార మాయెరా
చ) లక్షాధికారులైన లవణమన్న మే గాని
బంగారు కణికలు మింగిలే రనుమంచి
పలుకే బంగార మాయెరా





చ) చిన్ని నా బొజ్జకు శ్రీరామరక్షనుకొన్నా
అన్నపానాదులన్ని అందరి కుండాలనే
పలుకే బంగార మాయెరా
చ) బిరుదులు పదవులమీద పరనారి పెదవులమీద
బుద్ధంతా నిలిపేవాడు బూడిదైపోతాడన్న
ఎరుకే బంగార మాయెరా
చ) పంచదారను మించే పాలూ మీగడల మించే
పరమ మధార నాకు స్మరణౌ మంచిదనే
పలుకే బంగార మాయెరా
అందాల రామ పలుకే బంగారమాయెరా

**దేవాంతకుడు** **గోగోగో** **శ్రీనివాస్-జానకి**

ప) గో-గో-గో-గో-గోంగూర
జె జె జె జె జె ఆంధ్రా
గోంగూర జై ఆంధ్ర
కోరుకో- కోరుకో మనసారా నీ మనసారా
చ) ఘాటు ఘాటు ఎర్రమిరపకాయలు
కమ్మనైన వెల్లుల్లిపాయలు
పిసరంత యింగువ పేరిన నెయ్యి
కలిపికొట్టు కలిపికొట్టు కావేటిరంగా ॥గోగో॥
చ) తనివితీర అన్నంతో కలుపు
దాని ముందు అమృతం దిగదుడుపు
తినరా గోంగూర యిది తెలిసి
తిన్నవాడు సాటిలేని ఉక్కు మనిషి ॥గో గో॥

**సిపాయి చిన్నయ్య** **ఒరే మావా** **ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) ఒరెమావ ఒరెమావా ఓహోయ్
ఒరె మావా ఏసుకోర సుక్కా

తెచ్చిపోసెను చక్కని చుక్క
యేసుకో యేసుకో సుక్క యేసుకోరా
ఒరె మావా ఆ మావా ఆ మావా
అరె బావా నంజుకోరా ముక్క
అది నవివేవు దాసన సెక్క
నంజుకో- నంజుకో- నంజుకోరా- ముక్క
చ) ఈరేతిరి సేయరా జలసా హోయ్ ఎక్కాలి తగ్గని నిషా
యేసీ సుక్కకొరికి ముక్క రెండు కలిత్తె వర్వెవా
మేగాలతో ఊగాలిరా తాగర మల్లీ మల్లీ
ఈ కైపులో మైమరపులో యాదుంచుకోరా పెళ్ళీ
చ) అహ పోకిరి చూపులు నీవి హై పొగరూ వగరూ నాది
వేడిచలవా తీపి కారం ఇద్దరిలోనా ఉన్నాయి
నీ కంటికి సోకైనది నేనే నేనే కాగా
రంగేళి సింగారిని రంభా మేనకా నవుతా
చ) ఆహ పిల్లే కదరా కులాసా అది కల్లుని మించిన
పిల్లాకల్లూ పెదిమల అల్లిబిల్లి తమాషా
మందెందుకు మగరాయుడా అందం అగ్గిబరాటా
అందాలనూ తాగెయ్యరా అప్పుడు సూడు మజాక

## శ్రీకృష్ణతులాభారము   ఇది   పి.సుశీల,ఎల్.ఆర్.ఈశ్వరి

ప) ఇది సరగాల తోట సమసరాగాల బాట
ఇటలేమి తీరుతుందట ట ట ట ట ట టా
చ) చిగురించే చిలిపి తనమట చిటికవే పడుచుదనమట
చెలరేగే మురిపాలందు కలబోసిన కమ్మదనమట ॥ఇది॥
చ) ప్రతి కొమ్మకులుకుతుందని ప్రతి రెమ్మ నవ్వుతుంట
ప్రతిపువ్వూ పుప్పొడి జల్లి జతగానితో కలుపుతుందట
చ) కెరటాల కేరింతలటా జలకాల పులకింతంటా
ఒకసారి ఓలలాడితే కలకాలం పరవసమ్మట

36



## లేతమనసులు   పిల్లలూ   పి.సుశీల

ప) పిల్లలూ దేవుడూ చల్లనివారే
కల్లకపట మెరుగని కరుణామయులే
తప్పులు మన్నించుట దేవుని సుగుణం ఇది
గొప్పవాళ్లు చెప్పినట్టి చక్కని జ్ఞానం ॥పిల్లలూ॥
చ) పుట్టినప్పుడు మనిషి మనసు తెరచియుండును
ఆ పురిటికందు మనసులో దైవముండును
వయసు పెరిగి యీసుకలిగి మదము హెచ్చితే-అంత
మనిషిలోని దేవుడే మాయమగునులే ॥పిల్లలూ॥
చ) పెరిగి పెరిగి పిల్లలే పెద్దలైదురు ఆ
పెద్దలేమొ కలహిస్తె చిన్నబోదురు
మాయమర్మ మేమిలేని బాలలందురు
ఈ భూమిపైన వెలసిన పుణ్యమూర్తులే ॥పిల్లలూ॥

## ముద్దుబిడ్డ   చూడాలని   పి.సుశీల

ప) చూడాలని ఉంది అమ్మా చూడాలని ఉంది నిన్ను
పొరపాటు పనులిక చేయబోనని నీతో చెప్పాలి
చ) కంటికి నిద్దుర రాదే-నే తింటే నోటికి పోదే
చేశా చిన్న తప్పు, నువ్వు వేశావెంతో ఒట్టు ॥చూడా॥
చ) ఒకసారి మాత్రం నిన్ను చూస్తే చాల్లే అమ్మా
కాళ్ళు అటే పోయెనా నా కళ్ళు అటేలాగెనే ॥చూడా॥
చ) చూడకపోతే దిగులు నిను చూస్తె ఏమౌతానో
చూడటం మరికూడదంటే ఏడుపొస్తుందమ్మా ॥చూడా॥

## అంతా మనమంచికే   నీవేరా   పి.భానుమతి

ప) నీవేరా నా మదిలో దేవా
తిరుమలవాసా! ఓ శ్రీనివాసా!

నీ పదదాసిని నేనేరా ॥నీవేరా॥

చ) యెంతో మధురం నీ శుభనామం
జగతికి దీపం నీ దివ్యరూపం
ఆశలపూలే దోసిట నింపే
వేచే భాగ్యమ్ము నాదేరా..... ॥నీవేరా॥

చ) నీ మెడలోన కాంతులు చిందే
కాంచన హారము కాలేను నేను
నీ పదములపై వాలిన సుమమై
నిలిచే భాగ్యము నాదేరా..... ॥నీవేరా॥

చ) నా జీవితమే హారతిచేసి
నీ గుడి వాకిట నిలిచేను స్వామీ
నీ సన్నిధియే నా పెన్నిధిగా
మురిసే భాగ్యము నాదేరా ॥నీవేరా॥

## పరమానందయ్య శిష్యుల కథ పరమ

**సర్వశ్రీ రాఘవులు, పి.నాగేశ్వరరావు,అప్పారావు,కృష్ణమూర్తి, భద్రం**

ప) పరమగురుడు చెప్పినవాడు పెద్దమనిషి కాదురా
పెద్ద మనిషి అంటేనే బుద్దులన్ని వేరురా
గుట్టుగ వెనకాల జేరి గోతులు తీసేవాడు
తిన్నగ రాత్రిళ్ళు వచ్చి కన్నం వేసేవాడు
మాటలేమీ లేకుండా మూటలు గట్టేవాడు
పెద్దమనిషి వాడేరా కొద్ది మనిషి కాడురా ॥పరమ॥

చ) దొంగ అంటే ఎవరురా? దొంగకు ఆనవలెనురా
డు ము వు లు చెప్పరా- వ్యాకరణం గొప్పరా
దొంగవాడ్ని దొరలాగా గౌరవించే దెట్లురా
తథికిణతక తకధోం అని వీపు చిట్ల గొట్టరా
తాళాంగుతోం తళాంగుతోం తదోం ॥పరమ॥
తళాంగుతోం తళాంగుతోం తతోం
పదపదపద పద సరిగా-మనము చేయునది సరిగా





సరిసరిగా రిగరిగసా సరిసరిగా రిగరిగసా గపగపదా పద పద
కచటతప గజడదబ- పచ్చడి బద్దలురా
లేకెం తెలుసును పోరా- నిమ్మకాయ పులుసురా
దబ్బకాయ పులుసురా
గురువుగారికేమి తెలుసు- గుమ్మడికాయ పులుసురా ॥పరమ॥

## లవకుశ రామకథను పి.లీల,పి.సుశీల

రామకథను వినరయ్యా
ఇహపర సుఖములనొసగే సీతా ॥రామ॥

సాకి. అయోధ్యా నగరానికి రాజు దశరథ మహారాజు
ఆ రాజుకు రాణులు ముగ్గురు, కౌసల్య,సుమిత్ర,కైకేయి
నోముఫలములై వారికి కలిగిరి కొమరులు నల్వురూ
రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు ॥రామ॥
గడియేమని రఘురాముని విడిచి గడుపలేని ఆభూజాని
కౌశిద యాగము కాచిరమ్మని పనిచెను నిరద శ్యాముని ॥రామ॥
తాటకి దునిమి జన్మముగాని తపసుల దీవనతలదాల్చి
జనకుని యాగము చూచినెపమ్మున
గనియెను మిథిలకు దాశరథీ ॥రామ॥
మదనకోటి సుకుమారుని కనుకొని
మిథిలను మిథిలయే మురిసినదీ
ధరణిజ మదిలో మెరపిన మోదము
కన్నుల వెన్నెల విరిసినది
హరుని విల్లు రఘురాముడు చేకొని ఎక్కడ పెళ పెళ విరిగినది
కళకళలాడే సీతారాముల కన్నులు కరములు కలసినవీ ॥రామ॥

## లవకుశ వినుడు వినుడు పి.లీల,సుశీల

వినుడు వినుడు రామాయణగాథ

వినుడీ మనసారా ఓ పౌరులారా
ఆలపించినా ఆలకించినా ఆనంద మొలకించే గాథ
శ్రీరాముని రారాజు సేయగా కోరును దశరథ బూజాని
పౌరులెల్ల ఉప్పొంగిపోయి రా మంగళవార్త
కారుచిచ్చుగా మారెను కైక మందర మాటవిని
అలుక తెలిసి ఏతెంచిన భూపతి నడిగెను వరములు అతన్నీ
నలుపవలయు పట్టాభిషేకమూ భరతునికీ పృథీవీ
మెలగవలయు పదునాలుగేడులూ రాముడు కారడవీ
చెలియ మాటకు ఔను కాదనీ పలుకడు భూజావి
కూలే భువిపైవి
కౌసలేయు రావించు మహీపతి ఆనతి తెలిపెను పినతల్లీ
యోనమెరిగి సౌమిత్రి కటారి రోసెను రోసిల్లి
దోసమని వెనుతీసే తమ్మునీ రాముడు నయశాలి వన
వానదీక్షా సెలవుకోరె పినతల్లి పదాల వ్రాలి ఓ ॥వినుడు॥
వెడలినాడు రాఘవుడు అడకేగగా
పడతి సీత సౌమిత్రి తోడునీడగా
ఘోడుఘోడునా అయోధ్య ఘొల్లుమన్నది
వీడకుమ మనలేమని వేడుకొన్నది
అడుగులబడి రాగవా ఆగమన్నది
అడలి అడలి కన్నీరై అరయుచున్నదీ ॥వినుడు॥

**లవకుశ** **శ్రీరాముని** **పి.లీల,పి.సుశీల**

శ్రీరాముని చరితమునూ తెలిపెదమమ్మా
ఘనశీలవతీ సీతకథ వినుడోయమ్మా ॥శ్రీ॥
చెలువుమీద పంచవటీ సీమతో
తమ కొలువు సేయ సౌమిత్రి ప్రేమలో





తను కొలువుతీరె రాఘవుడు భామతో
రాముగనీ ప్రేమగనీ రావణుచెల్లి
ముకుచెవులకోసె సౌమిత్రి రోసిల్లీ
రావణుడా మాటవిని పంతము పూనీ
మైథిలినీ గొనిపోయె మాయలు పన్నీ
రఘుపతినీ రవిసుతుని కలిపెను హనుమా
వృపుజేసెను సుగ్రీవుని రామవచన మహిమ
ప్రతి ఉపకృతీ చేయమని పనిచెను కవులా
హనుమంతుడు లంకజేరి వెదకెను నలుదెసలా ॥శ్రీ॥
పాహియని అశోకవనిని శోకించే సీత
దరికజని ముద్రకనిడి తెలిసె విభునివార్త
ఆ జనని శిరోమణి అందుకుని పావని
లంకకాల్చి రాముని కడకేగెను రివ్వురివ్వుమని ॥శ్రీ॥
దశరథసూనుడు లంకను బూసీ దశకంఠు తలనుకోసి
అతని తమ్ముని రాజునుజేసీ సీతను తెమ్మని పలికె
చేరవచ్చు యిల్లాలినీ చూసి శీలపరీక్షను కోరె రఘుపతీ
అయోనిజపైనే అనుమానమా
ధర్మమూర్తి రామచంద్రుని యిల్లాలికా యీ పరీక్ష
పతియానతి తలదాలిచి అగ్ని దూకె సీతా
హుతాహుతుడు చల్లబడీ శ్లాఘించెను మాతా
సురలు పొగడ ధరణిజనో పురికి తరలె రఘునేతా

**మదనకామరాజు** **నీలిమేఘ** **పి.బి. శ్రీనివాస్**

ప) నీలిమేఘమాలవో నీలాల తారవో
నీ సోయగాలతో మదిని దోచిపోదువో ॥నీల॥
నీ మోములోన జాబిలీ దోబూచు లాడెనే
నీ కురులు తేలి గాలిలో ఉయ్యాల లూగెనే

నిచురించు వలపు మేల్కొనిపి దాగిపోదువో ॥నీలి॥

చ) నీ కెంపు పెదవి తీయని కమనీయ కావ్యమే
నీ వలపు తనివి తీరని మధురాల రాగమే
నిలిచే వదేల నా పిలుపు ఆలకించవో ॥నీలి॥

చ) రాదేల జాల ఓ చెలీ ఈ మౌనమేలనే
రాగాల తేలిపోదమే జాగేల చాలునే
రాలే యుగాల ప్రేయసీ నన్నాదరించవో ॥నీలి॥

## బొబ్బిలి యుద్ధం ముత్యాల సుశీలబృందం

ప) ముత్యాల చెమ్మచెక్క రత్నాల చెమ్మచెక్క
ఓ చెలీ మురిపెముగా ఆడుదామా
కలకల కిలకిల నవ్వులతో గాజులు గలగలలాడ ॥ముత్యాల॥

చ) తళతళ తళ తళ మెరిసే సొగసు
ఇంపైన సంపంగ అమ్మాయి మనసు
పరువము వేసిన పందిరిలో
బుజబుజ రేకులు పూయవలె
ఒప్పులగుప్ప వయ్యారి భామ సన్నబియ్యం చాయపప్పు
చిన్న బువ్వ సన్నగాజు కొబ్బరికోరు బెల్లపచ్చు
గూట్లో రూపాయ్ నీ మొగుడు సిపాయి
రోట్లో తవుడు నీ మొగుడెవరు

చ) ఘుమఘుమ ఘుమఘుమ చారడేసి మొగ్గలు
గులాబి జవ్వాది అమ్మాయి బుగ్గలు
ఆడిన ఆటలు నోములయి కోరిన పెనిమిటి దొరకవలె

## మర్మయోగి నవ్వుల ఘంటసాల,పి.లీల

ప) నవ్వుల నదిలో పువ్వులు పడవా కదిలే
ఇది మైమరపించే హాయి రానే రాదీ రేయి





చ) అనుకోని సుఖము పిలిచేను అనురాగ మధువు ఒలికేను
కొనగోటితో నిను తాకితే పులకించవలెను నామేను

చ) నిదురించవోయి ఒడిలోన నినూ వలచెనోయి నెరజాణ
అరచేతితో వైకుంఠము దొరికెను నీకు నిమిషాన ॥నువ్వు॥

## మంచిమనసులు ఓహోఓహో పి.సుశీల

ప) ఓహో ఓహో పావురమా వయ్యారి పావురమా
మావారి అందాలు నీవైన తెలుపుమా ॥ఓహో॥

చ) మనసుమధురమైనది మమతలు నిండినది
సొగసు నేనెరుగనిది చూడాలని ఉన్నది
అరువుగ నీ కనులు కరుణతో ఇవ్వగలవా?
కరువుతీర ఒక్కసారి కాంతునమ్మ వారిని

చ) వలపుకన్న తీయని పలుకులు వారివి
తలచుకున్న చాలును పులకరించు నామేను
మగసిరి దొరయని మరునికి సరియని
అందరూ అందురే- అంత అందమైనవారా ॥ఓహో॥

చ) అందరి కన్నులు అయ్యగారి మీదనే
దిష్టితగల గలదని తెలిపిరమ్మ కొందరు
అన్నది నిజమేనా? అల్లిన కథలేనా
కన్నులున్న నీవైనా ఉన్నమాట చెప్పుమా ॥ఓహో॥

## నాగులచవితి ఓం నమో పి.సుశీల,బి.వసంత

ప) ఓం నమో నమో నటరాజ
నమో హర జటాజూటధర శంభో
ఓం నమో నమో నటరాజ ॥ఓం నమో॥

చ) గంగాగౌరి హృదయ విహారీ- లీలాకల్పిత సంసారీ
భళిరే బాసుర బ్రహ్మచారీ- భావజ మదసంహారి ॥ఓం నమో॥

చ) ఫణిభూషా భిక్షుక వేషా- ఈశా త్రిభువన సంపోషా
అఖిల చరాచర అమృతజారీ- హాలహాల కళాధరీ ॥ఓం నమో॥

చ) మహాదేవజయ జయశివశంకర జయత్రిశూలధర
జయ తిమరుక ధర
హే దేవాదీ దేవ మహేశ జయ జయ శ్రీగౌరీశ ॥ఓం నమో॥

## చిట్టి చెల్లెలు మంగళగౌరీ పి.సుశీల

ప) మంగళ గౌరీ మముగన్న తల్లి
నా మనవి దయతో వివమ్మా

చ) కులస్త్రీలు కొలిచే ఇలవేల్పు నీవు కలగన్న
ఆశ నెరవేర్చగలవు
వరదేవతా! పెద్ద ముత్తయిదువమ్మా
పసుపు కుంకుమ నిలబెట్టవమ్మా ॥మంగళ॥

చ) నీ పూజచేయ దీవించి వావు మనసైన పతిని దయచేసినావు
మా జంటయే ఇక నూరేళ్లపంట
కలలో ఇలలో విడదీయకమ్మ ॥మంగళ॥

## శ్రీ వేంకటేశ్వర మహాత్యం పదవే మాధవపెద్ది సత్యం

ప) పదవేపోదాము గౌరీ పరమాత్ముని చూడ
పదవేపోదాము గౌరీ ॥పదవే॥

చ) నువ్వు నాకున్నావు జోడు నీకు నేనున్నాతోడు
ఇద్దరినీ కాచేటివాడు ఏడుకొండల వెంకటేశుడు ॥పదవే॥

చ) అడుగడుగు దండాలయ్యా ఆపద మొక్కులస్వామి
చేరుకొమ్మని చేతునెత్తి తే చెయ్యందించి చేరేస్తాడో ॥పదవే॥



చ) కొంగు కొంగు ముడివేసి కొండలేడు ఎక్కేసి
సరిగంగ స్నానాలు చేద్దామె చల్లని సామిని
చూసొద్దామె ॥పద॥

## పెళ్లికానుక వాడుక ఎ.ఎమ్.రాజా,సుశీల

ప)అ. వాడుక మరచెదవేల- నను వేడుక చేసెదవేల
నిను చూడని దినము నాకొక యుగము
నీకు తెలుసును నిజమూ

ఆ. వాడుక మరువను నేను- నిను వేడుక చేయగలేదు
నిను చూడని క్షణము నాకొక దినమూ
నీకు తెలుసును నిజమూ

చ) సంజ రందుల చల్లని గాలుల
మధుర రాగము మంజుల గానము
తేనెవిందుల తీయని కలలూ మరచిపోయినవేళా
ఇక మనకీ మనుగడ ఏలా
నీ అందము చూసీ డెందము చూపి ఆశ రేపెదవేలా

ఆ. సంజెరంగులు సాగినా- చల్లగాలులు ఆగినా
కలసి మెలసిన కన్నులలోన మనము చూడగలేవా
మరులు తోడుగలేవా ॥వాడుక॥

చ)అ. కన్నులా ఇవి కలలు వెన్నెలా
నిన్నె వన్నెల చిలిపి తెన్నులా
మనసు తెలిసీ మర్మమేలా

ఆ. ఇంత తొందర యేలా- ఇటు పంతాలాడుట మేలా
నాకందరికన్నా ఆశలు ఉన్నా హద్దుకాదనగలనా

ఇద్దరు: వాడని నవ్వులతో
నడయాడెను పువ్వుల జాడ

అనురాగం విరిసీ లోకం మరచీ యేకమౌదముకలసీ ॥వా॥

**నర్తనశాల** సలలిత బాలమురళీకృష్ణ,లత(బెంగుళూరు)

ప) బృహన్నల: ఆ.....ఆ.....ఆ... సలలిత రాగ సుధారససారం
బృహన్నల: ఉత్తర: సలలితరాగ సుధారససారం
బృహన్నల: సర్వకళామయి నాట్య విలాసం
ఇరువురు: సర్వకళామయ నాట్య విలాసం
సలలిత రాగ సుధారససారం
బృహన్నల: మంజుల సౌరభ సమకుంజములా
ఇరువురు: మంజుల సౌరభ సమకుంజములా
బృహన్నల: రంజిలు మధుకర మృదు ఝుంకారం
సలలిత రాగ సుధారససారం
సర్వకళామయ నాట్యవిలాసం
బృహన్నల: కల్పనలో ఊహించిన హొయలు
ఇరువురు: కల్పనలో ఊహించిన హొయలు
బృహన్నల: శిల్ప మనోహర రూపమునొంది
ఇరువురు: శిల్ప మనోహర రూపమునొంది
బృహన్నల: పదకరణములా మృదుభంగిమలా
ఇరువురు: పదకరణములా మృదుభంగిమలా
ముదమారల మీర నిటనాలసాగే
సలలిత రాగ సుధారస సారం
బృహన్నల: ఝణన ఝణన ఝణ నూపురనాదం
ఇరువురు: ఝణన ఝణన ఝణ నూపురనాదం
బృహన్నల: భువిలో దివిలో రవళింపగా
ఇరువరు: భువిలో దివిలో రవళింపగా
బృహన్నల: నాట్యము సలిపే నటరాయన ఆనందలీల వినోదమే
సలలితరాగ సుధారససారం
సర్వకళామయనాట్య విలాసం





బృహన్నల: సలలిత రాగ సుధారససారం

**అక్కా చెల్లెలు** అమ్మా పి.సుశీల

ప) అమ్మా తులసీ నీకృప తెలిసీ నిన్ను నే కొలిచితినమ్మా ॥అ॥
చ) జగముల గాచే చల్లనితల్లిదీనుల బ్రోచే కామితవల్లి
నీ చలువే మా కాధారమమ్మా మా కులదైవము నీవే కదా ॥అ॥
చ) చీకటి వెలుగుల లోకాలనన్నీ నీ కన్నుల లాలించు తల్లి
జీవితమంతా నీపదసేవా
చేసెడి త్రోవా చూపించలేవా సమ్మతి నాయెద నిన్నేకదా ॥అ॥

**దొంగరాముడు** రారోయి జిక్కి

ప) రారోయి మా యింటికి
మావో మాటున్నది మంచి మాటున్నది ॥రారోయి॥
చ) నువ్వు నిలుచుంటె నిమ్మసెట్టు నీడున్నది
నువ్వు కూసుంటే కురిసీల సీటున్నది
నువ్వు తొంగుంటె పట్టిమంచం పరుపు ఉన్నది
మాటున్నది మంచి మాటున్నది- రారోయి మా ఇంటికి
మావో మాటున్నది- మంచి మాటున్నది
చ) ఆకలైతే సన్నబియ్యం కూడున్నది-నీకాకలైతే
అందులోకి అరకోడి కూరన్నది- అందులోకి
ఆపైన రొయ్యపొట్టు చారున్నది
మాటున్నది మంచి మాటున్నది- రారోయి మా ఇంటికి
మావో మాటున్నది మంచి మాటున్నది
చ) రంజైన మీగడ పెరుగున్నది
నంజుకోను ఆవకాయ ముక్కున్నది
నీకు రోగమొస్తె ఘాటైన మందున్నది
నిను సాగనంప వల్లకాటి దిబ్బున్నది

**ఆరాధన** A.N.R ఆడదాని ఎస్.జానకి

ప) ఆడదాని ఓరచూపులో- జగాన ఓడిపోని ధీరుడెవ్వడోయ్
నిజానికి జగేలని వయారి నిను చూడ కరిగిపోదునోయ్ ॥ఆ॥
చ) మిటారి నవ్వులే మిఠాయి- కటాక్షీవులు
రూపులైన కైపులున్నవి
రంగేళి ఆటకు రడీగున్నది- కంగారు ఎందుకోయి
ఖరీదు లేనివి ఖరారు అయినవి- గులాబి
బుగ్గలందు సిగ్గులున్నవి
మజాల సొగసులె ప్రెజెంటు చేసెద
సుఖాల తేలవోయి ॥ఆడ॥

**ఆరాధన** N.T.R ఓ ప్రియతమా
మహమ్మద్‌రఫీ

ప) ఓ ప్రియతమా ప్రియతమా ప్రియతమా
నా మది నిన్ను పిలిచింది గానమై
వేణుగానమై నా ప్రాణమై
చ) ఎవ్వరివో నే నెరుగలేను
నీ పేరున నిన్ను నే పిలువగలను ॥ఎవ్వ॥
తలపులతోనే నిలిచేవు నీవే ॥త॥
తొలకరి మెరుపుల రూపమై ॥నామది॥
చ) ఎన్ని యుగాలని నీ కొరకు వేచేను
ఈ మూగ బాధ ఎందాక దాచేను
వేచిన మదినే వెలిగింపరావే
ఆరని అనురాగ దీపమై ॥నామది॥

**ఆరాధన** నేడే తెలిసింది మహమద్‌రఫీ,ఎస్.జానకి

అ. నేడే తెలిసింది ఈనాడే తెలిసింది నేడే
కమ్మని కలకే రూపం వస్తే కమ్మని

42



అది నీలాగే ఉంటుందని ॥నేడే॥
ఆ. నేడే తెలిసింది ఈనాడే తెలిసింది ॥నేడే॥
తీయని పాటకు ప్రాణం వస్తే తీయని
అది నీలాగే ఉంటుందని ॥నేడే॥
చ)అ. ఇంతమంచి రూపానికి
అంతమంచి మనసుంటుందని ॥ఇంత॥
ఆ మనసున అంతరాలకు
తావన్నది లేనిలేదని ఆ మనసున
అది వలచే దొకసారేనని
ఆ వలపే విడిపో లేనిదని
అ. ఆం-
ఆ. మారుమూల పల్లెలోన
మధురగాన ఉదయించేనని ॥మారు॥
శిలలకైన ఆ గానం
పులకింతలు కలిగించేనని ॥శిలలకైన॥
అది జతగా నను చేరాలని
నా బ్రతుకే శ్రుతి చేయాలని ॥నేడే॥

**భలే తమ్ముడు** ఎంతవారు మహమ్మద్ రఫి

ప) ఎంతవారుగాని వేదాంతులైనగాని
వారు చూపు సోకగానే తేలిపోదురో
కైపులో కైపులో కైపులో ॥ఎంత॥
చ) చిన్నది మేనిలో మెరుపున్నది
చేపలా తళుకున్నది హోయిసై లేకున్నది ॥చిన్నది॥
ఏ వన్నెకాని వలపునమ్మి వలనుచిక్కునో
కైపులో కైపులో కైపులో ॥ఎంత॥

చ) ఆడకు వయసుతో చెలగాడకు
ఆడితే వెనుకాడకు కూడివిడిపోకు ॥అడకు॥
హాయ్ మనసు తెలిసి కలిసి మెలిసి వలపునింపుకో
కైపులో కైపులో కైపులో ॥ఎంత॥

**భలే తమ్ముడు** **ఇద్దరి మనసులు** **మహమ్మద్‌రఫీ,సుశీల**

ప)అ. ఆ- ఇద్దరి మనసులు ఒకటయె సరిహద్దులు లేనేలేవాయే
ఆ. ముద్దుల తలపులు మొదలాయే మరినిద్దుర రానేరాదాయె 2
చ)అ. కనులు కనులు కలిసినపుడే మనసు మనసు మాటలాడే
ఆ.....ఆ......ఆ...... ॥కను॥
మరులు విరబూసే ॥ఇద్దరి॥
చ)అ. చేయి చేయి తాకగానే హాయి ఏదో సోకగానే
ఆ. ఆ-ఆ-ఆ-ఆ ॥చేయి॥
పైట బరువాయే ముద్దుల
చ) కలత లెరుగని కోనలోన చెలిమిపండే సీమలోనా
ఆ. ఆ.....ఆ....ఆ....
ఇద్దరు: కలిసిపోదామా ఇద్దరి

**భలే తమ్ముడు** **గోపాలా** **మహమ్మద్‌రఫీ,సుశీల**

ప)ఆ. గోపాలా బాలా నిన్నేకోరి నీ సన్నిధిచేరి
నీ చుట్టే తిరుగుతూ ఉంటాను ॥గోపాలా॥
చ) నీ నామం వింటూంటే నిలువెల్ల పులకించేను
నీరూపం కంటూ ఉంటే నన్ను నేను మరిచేను
హే గీతా నాథా ॥నీ నామం॥
గారాల బాలా మారాము చేయొద్దు బైరాగి అనుకోవద్దు
నేను అనేనే ఈనేను ॥గోపాలా॥





చ)అ. ఏ మూడులు కాదంటున్నా నా మనసే నీదేనన్నా
పూజారి అడ్డం ఉన్నా నాదైవం నీవేనమ్మ
కృష్ణమ్మా ॥ఏ మూడులు॥
నిను నమ్మినవాణ్ణి నట్టేట ముంచేస్తావో
మరి గట్టుమీద చేరుస్తావు
అంతా నీ భారమన్నాను ॥గోపాలా॥
చ) సిరులుంటే ఆశలేదు వరమేమీ అక్కరలేదు
గీతాపారాయణమే నా జీవితలక్ష్యం అన్నాను ॥సిరు॥
నా ముద్దు మురిపాలన్ని తీర్చేదాకా
నీలో నన్నే చేర్చేదాకా
నీడల్లే నిన్నంటే ఉంటాను ॥గోపాలా॥

**అక్బర్ సలీం అనార్కలి** **తారలెంతగా** **మహమ్మద్ రఫీ**

ప) తారలెంతగా మెరిసెనో 2
చందురుని కోసం 2
రేయి వింతగా మురిసేనో 2
దినకరుని కోసం ॥తార॥
చ) చిగురుటాకులే చేతులుగా మిసిమిరేకులే పెదవులుగా
పరిమళాలే పిలుపులుగా మకరందాలే వలపులుగా
పూలెంతగా వేచేనో 2
తుమ్మెదలకోసం 2 ॥తార॥
చ) నింగిరంగులే కన్నులదాచి
కడటాపొంగులే ఎదలోదాచి ఆ..... ॥నింగి॥
గులాబికలలే బుగ్గలదాచి
మెరుపుల అలే మేనిలో దాచి
పరువాలెంతగా వేచేనో 2
పై ఎదలకోసం ॥తార॥

**ఉయ్యాల జంపాల** అందాల పి.లీల బృందం

ప) అందాల రాముడు ఇందిరశ్యాముడు
ఇవకులాబ్ది సోముడు ఎందువలన దేముడు ॥అంద॥
చ) తండ్రి మాటకై పదవుల త్యాగమే జేసెను
తన తమ్ముని బాసకే తాను బాధ పొందెను
అందాలరాముడు అందువలన దేవుడు
చ) అనుభవించదగిన వయసు అడవిపాలు చేసెను
అడుగుపెట్టినంత మేర ఆర్యభూమి చేసెను
అందాల రాముడు అందువలన దేవుడు
చ) ధర్మపత్ని చెర బాపగా దనుజుని దుమమాడెను
ధర్మము కాపాడుటకా సతినే వీడెను
అందాలరాముడు అందువలన దేముడు

**ప్రేమించి చూడు** కళకళ ఎమ్.ఎస్‌రాజు,ఎల్.ఆర్.ఈశ్వరి

ప)ఆ. కళకళలాడె కన్నులు- తహతహలాడె వూహలు
గుమగుమలాడె గుండెలు- కులుకుచు వేసెను చిందులు॥కళకళ॥
చ)అ. యూడీలీ- యూడిలీ- యూడిలీ
ఆ. పెదవలే దొండపండంట- హృదయమే పూలచెండంట
పలుకులే పసనతొనలట- తలపులే వలపు గనులట
మేము నీకై పూలతోటై- మినిటు యుగమై వేచేను
కనుల వేయి ఎదురుచూచి- కాయ కాచి పండేను ॥కళకళ॥

**కృష్ణప్రేమ** ఇల్లనియేవు మాధవపెద్ది సత్యం

ప) ఇల్లనియేవు ఇల్లాలు అనియేవు
ఇల్లేదిరా వెఱ్ఱి నరుడా
నీపాలి ఇల్లాలు ముల్లాయెగదరా





చ) తాళికట్టకముందు తళుకు బెళుకులనారి
తాళి కట్టిన పిదప తాను గయ్యాళీ
ఇంటిదానిని నమ్మి ఇరుకులో పడబోకు
ఇల్లు వీడితే ముక్తి గదరా- పామరుడా
చ) ఇల్లాలిపై మగడు ఇసుమంత కోపించ
ఇరుగు పొరుగు ఏకమౌతారురా- బాబు
పరువుకోసము భక్త పంచాయితీ కెడితే
పడతిదే పై చేయి గదరా- లోకాన
చ) సంసారమొక నూయి- సన్యాసమే హాయి
సచ్చిదానందమే శాంతిప్రదాయి
కోప తాపములనూ కోరికలనూ విడిచి
గురుపాదముల శరణు అనరా- భ్రాంతితో

**శ్రీకృష్ణావతారం** జయహే ఘంటసాల,లీల,సరోజిని,స్వర్ణలత

నారదుడు: జయహే కృష్ణవతారానందయశోద
పుణ్యావతారా ॥జయ॥
పాపులనణచీ- సాధుల బ్రోవగ
వ్రేపల్లె వెలసిన- గోపకిశోరా ॥జయ॥
యశోద: ఎన్నో జన్మల పున్నెము పండీ
నిన్ను కంటిరా చిన్నారి తండ్రి
పూతన: కన్నతల్లి నీ కడుపెరుగదు నా
చన్ను గుదువ కనుమూసెదు రారా
నారద: విషపూతన ప్రాణాపహారీ
శకటాసుర సంహారీ- గౌరీ ॥జయ॥
గోపికలు: కాపురమ్మ సేయలేమమ్మా- రేపల్లెలోన

ఓ యశోదా ఈ పాపమెందూ చూడలేదమ్మా
**2**పాలు వెన్న మనగనీడ **3**పడుచునారిటిగ చనగనీడు
**4** కలిమి ఉంటే కట్టికుడుతురు **4** కన్న
మరునిటువిడుతురా
కాపురమ్ము సేయలేమమ్మా

నారద: జయహే కృష్ణవతారా నందకుమారా నవనీత చోరా॥జ॥
కాళింగ మడుగున కాళీయు పడగల
కాలూని ధిమి ధిమి నాట్యముచేసి
సర్పాధీశుని దర్బ నణచిన
తాండవ నాట్యవినోదా
కాళీయమణిగణ,రంజిత చరణా జయహే కృష్ణవతార

చిన్నికృష్ణ: తనువులపై అభిమానము వీడినగాని
తరుణులారా ననుజేర తరముగాదులే
సిగ్గువదలి యిరుచేతులు జోడించండి
చెల్లింతును మనసుదీర మీ కోరికలా

నారద: జయహే కృష్ణవతారా గోపకుమారీ వస్త్రాపహారా ॥జ॥

చిన్నికృష్ణ: బాలుడితడనీ- శైలము చాల బరువనీ
మీ భయము వదలుకొండీ నా అండను చేరగరండి
ఈ కేలల్లాడదు నమ్మండి

నారద: గోవర్ధన గిరిధారీ మరనాయక గర్వపహారీ ॥జయ॥

రాధ: కృష్ణా: రాధా మానసచోరా
నీ మధుమురళీ గానము నా నా మనసు బృందావనము
నిలువున పోచీ- నీ పదపూజకు పిలిచేనోయీ -రావోయి
సేవలు చేశాక- రావోయీ ॥రాధ ॥ మానసచోరా





**భలేరాముడు** **ఓహో మేఘమాలా** **పి.లీల**

ప) ఓ.... ఓహో మేఘమాలా- నీలాల మేఘమాలా
చల్లగరావేలా మెల్లగా రావేలా- చల్లగా రావేలా
ఈలీలా దుడుకుతనమేలా యీలీల దుడుకుతనమేలా
ఊరుకోవే మేఘమాలా
ఊరుకో మేఘమాలా ఉరుముతావేలామెరువగానేలా
చల్లగరావేలా మెల్లగ రావేలా

చ) గూటిలోన రామచిలుక నిదురపోతుంది
గూటిలోన రామచిలుక నిదురపోతుంది చిలుక బెదరిపోతుంది
ఊరుకోవే మేఘమాలా ఊరుకోవే మేఘమాలా
ఉరుముతావేలా మెరవగానేలా చల్లగరావేలా మెల్లగరావేలా

చ) తీయతీయని కలలుకంటూ మురిసిపోతుంది మైమరచిపోతుంది
ఊరుకోవే మేఘమాలా ఉరుముతావేలా మెరవగానేలా
చల్లగా రావేలా మెల్లగ రావేలా

**గురువుని మించిన శిష్యుడు** **ఏడేడు**

**పి.బి.శ్రీనివాస్,పి.సుశీల**

ప) ఏడేడు జన్మలనుండి పడి ఉందీ బ్రహ్మముడి
మళ్ళీ పడబోతుందీ మనల నొకటిగా చేస్తుందీ

చ) ఎగిరేనను బంధించావూ పగడాలా పంజరమందూ
నా గుండెల గుడిలో నిలిపే దేవునిగా పూజిస్తున్నా
నోరారా పిలిచేవేళ దూరానా నిలిచేవేలా
గారాన చేరువకాగా మారాము చేయుట మేలా
మాటలతోనే మరపిస్తాలే
మాటలు కావు మనసే ఇచ్చా ॥ఏడేడు॥

చ) యే దేవుని దీవెన బలమో యీడేరెను మనవలపూ
మీ అడుగూ జాడలలోనే నా ఆశల దివ్వెల వెలుగూ

నీసిగలో- మల్లెగమారీ- ఊసులతో ఊరిస్తాను
మీ కన్నుల కాంతిని చేర మనసారా అలరిస్తాను
తీయని మన కల నిజమౌతుంది తప్పదు
వలపు పలియిస్తుందీ ॥ఏడేడు॥

### పండంటి సంసారం కోతినుంచి పి.భానుమతి

ప) కోతినుంచి పుట్టాడు మానవుడు
ఆ గుణములు అందుకే మానడు మారడు నేటికి నీడు ॥కోతి॥
చ) తోకను తొలగిస్తే వానరుడే నరుడేనని
దేవుడు తలచాడు కానీ బుద్ధికి తోకలు పుట్టుకురాగా
నిరాశ చెంది ధరాతలంపో దశావతారమెత్తాడు
చ) చేపగ పుట్టి వేదాలు తెచ్చాడు
తాబేలుగ వచ్చి కుండను ఎత్తాడు కుండ కాదురా కొండ
వరాహ రూపాన భూమిని కాచాడు
నారసింహుడై వామనుడై పరశురాముడై ఫలితంలేక
శ్రీరాముడై చిక్కులపాలై చివరికి కోతే దిక్కనుకున్నాడు ॥కో॥

### జయసింహ ఈనాటి ఘంటసాల,పి.లీల

ప)సుభద్ర: ఈనాటి యీ హాయి కలకాదోయి నిజమోయి
కలకాదోయి నిజమోయి
నీ ఊహతోనే పులకించిపోయే ఈమేను నీదోయీ
నీ కోసమే యీ అడియాసలన్నీ
నా ధ్యాస, నా ఆశ, నీవే సఖా ॥యీనాటి॥
అర్జున:ఏనోము ఫలమో యేనాటి వరమో ప్రేమ జవరాలా
మనియేము యిక విరితావి లీల
మన ప్రేమ కేదురేది లేదే సఖి
సం॥ ఆ ఊగేములే తులతూగేములే యిక తొలిప్రేమ భోగాలా

46



మురిపాల తేలే మన జీవితాలూ
దరహాస లీలా విలాసాలులే ॥యీనాటి॥

### నాదీ ఆడజన్మ కన్నయ్యా పి.సుశీల

కన్నయ్యా నల్లని కన్నయ్యా
నిను కనలేని కనులుండునా
నిను ప్రేమింతురే నిను పూజింతురే
నన్ను గనినతం నిందింతురే ॥కన్నయ్యా॥
గుణమెంద లేనింట పడవేతువా
నన్ను వెలవేయువారికే బలిచేతువా
సిరి జూచుకుని నన్ను మరిచేవయా
మంచి గుడి చూచుకుని నీవు మురిసేవయా ॥కన్న॥
బంగారు మనసునే ఒసగినావు
అందు అందాల గుణమునే పొదిగినావు
మౌమీపె సలుపునే పులిమినావు
ఇట్లు నన్నేల బ్రతికించ దలచినావు ॥కన్నయ్యా॥

### అత్తా ఒకయింటి కోడలే రమ్మంటే శ్రీనివాస్,జిక్కి

ప) రమ్మంటే వచ్చారు అమ్మాయిగారు- మన
సిమ్మంటే కమ్మగా యేమంటారు?
ఆ. రమ్మంటె వచ్చానా అబ్బాయిగారు ఇలా
రాలుగాయి మాటలంటె పొమ్మంటారు

చ)అ. కయ్యంతో మొదలైంది కలయిక ఇది
వియ్యంగా మారాలని నా కోరిక
ఆ. ఇద్దరమూ వియ్యానికి యిష్టపడినను
పెద్దవాళ్ళు లైన్క్లియర్ యివ్వాలిగా

అ. రమ్మంటె వచ్చారు అమ్మాయిగారు మన
సిమ్మంటె కమ్మగా యేమంటారు?
ఆ. మీరు ఇమ్మంటే యివ్వనండి అబ్బాయిగారు పెద్ద
లిమ్మంటెనే ఇస్తా యేమంటారు

చ) ముచ్చటలు మురిపాలు పెద్దవాళ్ళవి మన
సిచ్చి పుచ్చుకోడాలు చిన్నవాళ్ళవి
అ. ఇల్లలకిన వెంటనే పండుగయ్యేనా ఈ
ఇంపైన మాటలు నిలకడయ్యేనా అహహ
ఆ. పట్నంలో చదివారు అబ్బాయిగారు మీకు
కట్నం కావాలంటె పొమ్మంటారు
అ. కట్నం కావాలి నాకు అమ్మాయిగారు మిఠాయి
పొట్లంవలె నీ మనసే కట్నం నాకు
ఆ. యేనాడో మనసిచ్చా అబ్బాయిగారు మన
మిద్దరమూ హాయిగా జీవిద్దాము

## అన్నపూర్ణ — కులాసా — జిక్కి

ప) కులాసా రాదోయి రమ్మంటె
మజాకా కాదోయి వలపంటే
ఖలేజా అంటూ ఉండాలోయి రాజా
ఆదుంటే యెపుడూ నిన్ను ఎడబాయనోయ్
చ) గులాబీ చక్కదనం జిలేబీ తియ్యదనం
చలాకీ సొగసుల లేతదనం కలపిన యవ్వనం
నీదె చేసెద అందము
నీకు నాకు బంధము పోవోయి పొమ్మంటే ॥కులాసా॥
చ) వయ్యారం ఒలికిస్తా హుషారు కలిగిస్తా





వరించి నీచే వలపిస్తా ఓహో అనిపిస్తా
రావాలనుకుని వచ్చావుయిక
పోవాలన్నా, పోనీను మనసోయ్ నీవెంటే

## శ్రీకృష్ణార్జున యుద్ధం — అంచెలంచెలు

**మాధవపెద్దిసత్యం, సురభి**

ప)బ్రహ్మ: అంచెలంచెలు లేని మోక్షము చాలా కష్టమే భామినీ
చంద్రిక: కష్టమైనను ఇష్టమేనని కోరినిలిచితి వినమని
బ్రహ్మ: అయిన కుదురుగ ఎదుట కూర్చొని గాలి గట్టిగా పీల్చుమా
చంద్రి: స్వామీ-స్వామీ బ్రహ్మ: ఏమి?ఏమి
చంద్రి: నేనుపీల్చినగాలి నిలువక అకటా మీపై విసిరెనే
బ్రహ్మ: అందుకే మరి
బ్రహ్మ: అయిన కన్నులుమూసి చూపును ముక్కుకొనపైనిలుపుమా
చంద్రి: స్వామి-స్వామీ బ్రహ్మ: ఈమారేమి?
చంద్రి: ఆచట నిలువక చూపులన్నీ అయ్యో మీపై దూకెనే
బ్రహ్మ: అదేమరి ॥అంచె॥

## పవిత్ర బంధం — అట్లతద్దోయ్ — సుశీల బృందం

ప) అట్లదద్దోయ్ ఆరట్లోయ్ ముద్దపప్పోయ్ మూడట్లోయ్
ఆటలనోము అట్లతద్ది ఆడపిల్లలు నోచేతద్ది
వేడుక మీరగ, కోరిగ తీరగ ఓ చెలియా నోచనే
జీవితమే పూచునో ॥అట్ల॥
చ) చందమమా కన్న చాలా అందమైన మొగుడు
సన్నజాజి పొదలకన్నా చక్కనైన యిల్లు
ఈ బంగారు బొమ్మకు కావాలే
బావయ్య నేడే రావాలే- పన్నీరు జల్లేటి పచ్చాలకోసం
నోచిననో ఓ చెలీ- నీ మొగుడే జాబిలి ॥అట్ల॥

చ) గోరింటాకు పెట్టుకుంటే చేయి పండేనమ్మా
చేయి పండితే చేపట్టె వాడొస్తాడే
తమలపాకు వేసుకుంటే నోరు పండేనమ్మా
నోరుపండితే పండంటి మొగుడొస్తాడే
నీ కన్నెఫలమే పండాలి- ఆపైన నీ ఒడి నిండాలి
నీ ఆశ ఆకాశమే తాకి రాగ
ఊయలపై ఊగలే కోయిలవై కూయవే ॥అట్ల॥

**పంతాలు పట్టింపులు** **రమ్మంటె** **జానకి,ఈశ్వరి**

ప) రమ్మంటె రాడు పెద్ద సోగ్గాడొహొ-సోగ్గాడు
రమ్మంటె రాడు పెద్ద సోగ్గాడొహొ సోగ్గాడు
రంగేళినంటాడు సోగ్గాడు వట్టి కంగారు పడతారు సోగ్గాడు ॥ర॥

చ) ఈదులన్ని కాస్తాడు సోగ్గాడు
ఈలవేసి నక్కుతాడు సోగ్గాడు
ఊసులాడబోయి- ఆ పిల్లగాడు- భలే
ఉబలాటపడతాడు సోగ్గాడు ॥రమ్మంటే॥

చ) సిటికేసి పిలుస్తాడు పోరగాడు- కళ్ళు
సిట్లించి సూస్తాడు పోరగాడు
కొంగుతాకితే సాలు సక్కనోడు- ఒళ్ళు
సెమటబోసి వణుకుతాడు సోగ్గాడు

చ) అహ నడుము సిన్నది- నాజూకైనది
నా రాణి అంటాడు సోగ్గాడు
ఊరవతల పిల్ల ఊరిందిలే
అయ్యో ఉలకడు పలకడు సోగ్గాడు

చ) సెంటు పూసుకొస్తాడు పిలకరాజు
జంట కూడమంటాడు జమీందారు
తాళి కట్టమంటె ఆ దరమరాజు
తనదారి చూసుకుంటాడు సోగ్గాడు ॥రమ్మంటె॥





**ప్రతిజ్ఞాపాలన** **రామచిలుక** **సుశీల,లత**

ప) రామచిలుక తెలుపవే ప్రేమ ఏమిటో
అనురాగమో సరాగమో అదేమిలోకమో ॥రామ॥

చ) కలలో ఒక అందగాడు కన్ను కలిపి నవ్వెనే
కనుకలుపగ నా వన్నెలు కడలి పొంగులనే
కన్నెమనసు పొంగించిన వెన్నెల రాజెవ్వరే
భామరో: తనెవ్వరో వరించునాధుడే

చ) ఒకచోటను నిలువలేను ఒంటరిగా ఉండలేను
ఊహలోని చెలికాని వూపులాడి వేగలేను
జాబిలితో యీ తారక జత గూడుట ఎన్నడే
భామరో: నీ నోములు ఫలించునప్పుడే ॥రామ॥

**భూకైలాస్** **మున్నీట పవళించు** **పి.లీల**

ప) మున్నీట పవళించు నాగశయన
చిన్నారి దేవేరి సేవలుచేయ
నీవాభికమలాన కొలువుచేస్తూ- వాణీను భుజపీటబరువువేసి॥ము॥

చ) మీనాకృతి దాల్చినావు- వేదాల రక్షింప
కూర్మాకృతి బూనినావు వారదింప మధియింప
నరసింహుడై వెలసినావు ప్రహ్లాదు రక్షింప

చ) నతపాల మమునేల జాగేల.... పాల ॥మున్నీట॥
మోహినీ విలాస కలిత నవమోహన మోహదూర మౌనిరాజ

మనోమోహన
మందహాస మధురవదన రమానాయక
కోటిచంద్ర కాంతి శ్రీలోల ..... పాల ॥మున్నీట॥

**అడుగుజాడలు** **తూలీసోలెను** **ఘంటసాల, బి.వసంత**

ప)అ. తూలీసోలెను తూరుపుగానే గాలువాటులో సాగెనునావ
నావను నడిపే మాలిని నేనే- నన్నేనడిపే దేవతనీవే ॥తూ॥
చ) గాలి విసరి నీ కురులే- నీలి మబ్బునే గంతలు వేసె
బెదురు పెదవుల నవ్వులు చూచి చిరుకెడులే చిందులువేసే॥తూ॥
చెలి కన్నులలో చీకటి చూచి జాలిజాలిగా కదలెను నావా
ఆ. చీకటి ముసిరిన జీవితమందే నీ కన్నులలో వెదకెదత్రోవా ॥తూ॥

**సువర్ణసుందరి** **హాయిహాయిగా** **ఘంటసాల,జిక్కి, కృష్ణవేణి**

ఆ....ఆ...ఆ....హాయిహాయిగా ఆమనిసాగే
సోయగాల గననీ యీ సభా- హాయి సఖా ఆ ॥హా॥
అ. లీలగా పూవులు గాలికి వూగా - ఆ...ఆ... పనిదమ దనిసా
ఇద్దరు: రిసనిద సరిసని దచి సుదద మద గరిగ మదని
లీలగా పూవులు గాలికి వూగా కలిగిన తలుపులు వలపులురేగా
ఊగిపోవు మది ఉయ్యాలగా జంపాలగా ఆ ఆ
ఆ. ఏమో తటిల్ల తికమే మెరుపూ మైమరపేమో
ఆ. మెయిలు రాజు దర మురిసినవేమో
ఇద్దరు: వలపు కౌగిళుల వాలీసోలీ ఊగిపోవుమది ఉయ్యాల జంపాలగ
ఆ. ఆ ఆ ఆ చూడుమా- చందమామా- అటు చూడుమా
చందమామా
అ. కనుమా వయాలే- శారదయామినీ కవ్వించే ప్రేమా ॥చూడు॥
ఆ. వగలా తూలే విలహిణులా
అ. మనసున మోహము రేపు నగవులా ॥వూగిపోవు॥





ఆ ఆ ఆ కనుగనవా తనయగా ప్రియతమా
కలువలు విరిసెనురా- కనుగనవా తీయగా
ఆ. చెలువలూ కనుగొనా ఆ ఆ మనసానంద నాట్యాలు
సేయునోయీ ఆనంద నాట్యాలు సేయునోయి
ఇద్దరు: సరిదమదనిసా దనిసా సనిసగరిగ సరిసని దనిమదనిసనిరినిరి
దనిదని మదమద గమగమ గమ దనిసా- గమదనిసాదనిసా

**అనార్కలి** **రాజశేఖరా** **ఘంటసాల,జిక్కి**

అ. మదన మనోహర సుందరనారీ మధురస్మిత నయనచకోరి
మందగమన జితరాజ మరాళీ
నాట్యమయూరీ అనార్కలీ, అనార్కలీ
ఆ... రాజశేఖరా నీపై మోజుతీరలేదురా రాజసానయేలరా
ఆ. రాజశేఖరా నీపై మోజుతీరలేదురా రాజసానయేలరా
మనసు నిలువనీదురా మమత మాసిపోదురా
మధురమైన బాధరా మరపురాదు ఆ... ॥రాజశేఖరా॥
ఖానిదాన కానురా కనులనైన కానరా
అ. జాగుసేయనేలరా వేగరావదేలరా చేరరార చేరరార

**మాయాబజార్** **లాహిరిలాహిరి** **ఘంటసాల,పి.లీల**

ప)అ. లాహిరి లాహిరి లాహిరి ఓహో
జగమే ఊగెనుగా వూగెనుగా తూగెనుగా ॥లాహిరి॥
చ)ఆ. తారా చంద్రుల విలాసముతో విరిసే వెన్నెల వరవడిలో
అ. పూలవలపుతో ఘుమఘుమలాడే పిల్లవాయువుల లాలనలోకలా
ఆ. అలల ఊపులో తీయన తలపుల చెలరేగే ఈ కలలో
ఆ. అలల ఊపులో తీయన తలపుల చెలరేగే ఈ కలలో
ఆ. మిల మిలలో

అ.	మైమరపించే ప్రేమనౌకలో హాయిగచేసే విహరణలో ॥లాహిరి॥

**వారసత్వం**	**చిలిపి**	**ఘంటసాల,పి.లీల**

అ.	చిలిపి కృష్ణునితోటి చేసేవు పోటీ
ఆ స్వామితో నీవు అన్నింట సాటి
ఆ.	పలువేషములు పూని పగవారు హింసింప
బల్ పోకడలు చూపే బాలగోపాలుడు
అ.	ఈ ఈడుకే ఎన్నిగండాలు గడిచాయో
ఎంత జాతకుడమ్మ అనిపించినాడు
ఆ.	జో అచ్యుతానంద జోజో ముకుందా
రారా పరమనందా రామగోవిందా జోజో
కాళిందీ పొగరణచి కంసుణ్ణి పరమార్చి
కన్నవారికి చెరలు తొలగించినాడు
ఆ.	వసుదేవ తనయుని  వారసత్వము నిలిపి
నీవారి వెతలెల్ల నీవె తీర్చెకు	॥చిలిపి॥

**గుండమ్మకథ**	**వేషము**	**ఘంటసాల,పి.లీల**

ప)అ.	వేషము మార్చెనూ,భాషను మార్చెనూ, మోసము నేర్చెనూ
అసలే తానే మారెను
ఆ.	అయినా మనిషి మారలేదు అతని మమత తీరలేదు
చ)అ.	క్రూరమృగమ్ములకోరలుతీసెను ఘోరారణ్యములాక్రమించెను
హిమాలయముపై జెండాపాతెను- ఆకాశంలో షికారుజేసెను
అ.	ఐనా మనిషి మారలేదు అతని బాధ తీరలేదు
చ)అ.	పిడికిలిమించని హృదయంలో- కడలిని మించని ఆశలుదాచెను





వేదికలెక్కెను వాదమెచేసెను- తాగ్యమె మేలని బోధలు చేసెను
ఆ.	ఐనా, మనిషి మారలేదు అతని బాధ తీరలేదు
ఇద్దరు:	వేషమూమార్చెనూ భాషనూ మార్చెనూ మోసము నేర్చెనూ
తలలే మార్చెనూ భాషనూ మార్చెనూ మోసము నేర్చెనూ
తలలే మార్చెనూ ఐనా మనిషి మారలేదు
అతని భ్రాంతి తీరలేదు

**వరకట్నం**	**సై సై జోడెడ్లా**	**ఘంటసాల బృందం**

ప)	సై సై జోడెడ్లా బండి
హాయ్ షోకైన దొరలాబండి
ఉ.ప:	ఖంగు ఖంగుమని గంటలబండి
ఘల్లు ఘల్లుమని గజ్జెలబండి
చుట్టుప్రక్కల పన్నెండామడ దీనికి పోటీలేదండీ
వ్యక్తి:	(మహాప్రభో)
చ)	కంటికి కాటుకెట్టి గట్టున్న గడ్డికోసి	2
గుత్తంగ రైకతొడిగి కొడవలేసి కోతతుతంగీ
ఓగలాడి ఓరచూస్తే ఉలిక్కిపడతవి నా ఎడ్లు
వ్యక్తి:	(మహాప్రభో)
చ)	మత్తగోట గట్టిగతోసి మట్టితట్ట పైకిలేకి	2
చీరవేసి మనమిదొకడుగా జబ్బమీదపై దెబ్బవేసే
చిలకలు కొలికి కులుకుతు ఉంటే ఝల్లు ఝల్లు
మంటదినావొళ్ళు
వ్యక్తి:	మహాప్రభో	॥సై సై జోడెడ్లా బండి॥

**గుండమ్మకథ**	**లేచింది నిద్ర**	**ఘంటసాల**

ప)	లేచించి నిద్రలేచింది మహిళాలోకం
దద్దరిల్లింది పురుష ప్రపంచం

చ)　ఎప్పుడో చెప్పెను వేమనగారు అప్పుడే చెప్పెను బ్రహ్మంగారు 2
ఇప్పుడే చెబుతా యినుకో బుల్లమ్మా　2
విప్పన్న చెప్పిన వేదం కూడా　॥లేచింది॥
చ)　పల్లెటూళ్ళ-్ళలో పంచాయితీలు పట్టణాలలో ఉద్యోగాలు　2
అది ఇదీ ఏమని అన్నిరంగముల　2
మగధీరులను ఎదిరించారు నిరుద్యోగులను పెంచారు　॥పల్లె॥
చ)　చట్టసభలలో సీట్లకోసం　2 భర్తలతోనే పోటీ చేసి　2
ఢిల్లీసభలో పీఠంవేసి　2
లెక్చరులెన్నో దంచారు విడాకుచట్టంతెచ్చారు　॥లేచింది॥

**భార్యా బిడ్డలు**　**ఆకులు**　**ఘంటసాల,ఎల్.ఆర్.ఈశ్వరి**

ప)ఆ.　ఆకులు పోకలు ఇవ్వద్దు నెరు ఎఱ్ఱగ చెయ్యొద్దూ　2
ఆశలు నాలో రేపద్దు నా వయసుకు అల్లరి నేర్పద్దు పాపాపాపా
ఆ.　మావా మావా　డు. పా పా　ఆ. మా మా
చ)ఆ.　ఊరుకున్న నన్ను దువ్వి ఊరించావు
నే నోపలేనంతగా ఉడికించావు
అ.　ఊరించనా నిన్నుడికించానా　2
ఒట్టిట్టినిందలేస్తే ఒప్పుకోను
నాకుడుకెక్కిందంటే నేనూరుకోను　॥పాపా॥
చ)అ.　ఎఱ్ఱని పెదవిని పంటనొక్కకు
నన్ను వెఱ్ఱివాడ్ని చేసి నీవెంట తిప్పకు　॥ఎఱ్ఱ॥
ఆ.　పంటనొక్కానా నిను వెంట తిప్పనా
గజ్జల గుజ్జుమంటి కన్నెపిల్లకు
కళ్ళుతోటి కళ్ళేమేసి కదంతొక్కకు　॥మామా॥
చ)అ.　ముద్దుముద్దుగా నన్ను చూసుకున్నావు
ఒద్దు ఒద్దున్న నిన్ననే ఒదిలిపెట్టను　॥ముద్దు॥
ఆ.　ఒద్దన్నన్నా నన్నొదల మన్నావా　2

51



పొద్దంతా నీతోటే గడచిపోతాది
నీముద్దు మొఖముతోనే నాకు పొద్దుపొడిచేది　॥పాపా॥

**జీవిత చక్రం**　**కళ్ళల్లో కళ్ళుపెట్టి**　**ఘంటసాల,శారద**

ప)　కళ్ళల్లో కళ్ళుపెట్టి చూడు గుండెల్లో గుండెకలిపిచూడు
సందిట్లో బందివై చూడు　2　సయ్యాటలాడి చూడు
ఆ.　కళ్ళల్లో కళ్ళుపెట్టి చూసా
గుండెల్లో గుండెకలిపి చూసా
సందిట్లో బందినైపోతా　2　సయ్యాట వేళగాదు॥కళ్ల॥
చ)అ.　కానుకా ఇవ్వనా　ఆ.　వద్దులే దాచుకో
అ.　కోరిక చెప్పనా　ఆ.　తెలుసులే చెప్పకు
అ.　ఎందుకో సిగ్గులు　ఆ.　ఉండవా హద్దులు
అ.　కాదులే కలసిపో నవ్వరా నలుగురు
కావాలి కొంత చాటు
చ)ఆ.　నువ్వు నా జీవితం నువ్వు నా ఊపిరి
అ.　నువ్విలా లేనిచో ఎండలో చీకటి
ఆ.　పాలలో తేనెలా ఇద్దరం ఒకటై
లోకమే మరిచిపో ఏకమై కరిగిపో
యడబాటు మనకులేదు　॥కళ్ల॥

**పుట్టినిల్లు మెట్టినిల్లు**　**సిరిమల్లె జేసుదాసు,పి.సుశీల**

ప)ఆ.　సిరిమల్లె సొగసు జాబిల్లి వెలుగు నీలోనే చూసానులే
ఏ నోము ఫలమో ఏదేవి వరమో నీదాదనైనులే
చ)అ.　పానుపు మురిసింది మనజంట చూసి
జాబిలి మెరిసింది మనజంటచూసి
ఆ.　వలచిన ప్రియుని కలసినవేళ తనువంత పులకింతలే　॥సిరి॥
చ)ఆ.　దివిలో నెలరాజు దిగివచ్చినాడు

భువిలో కలువమ్మ చేయిపట్టినాడు 2
అ. నీతోటి చెలిమి నిజమైన కలిమి
నిలవాలి కలకాలము
ఆ. సిరిమల్లె సొగసు జాబిల్లి వెలుగు ఈ రేయి నీకోసమే

**నేను నాదేశం** కురిసెను జేసుదాసు, పి.సుశీల

అ. కురిసెను హృదయంలో తేనెజల్లులు
విరిసెను నాలోనే ప్రేమ మల్లెలు
ఆ. కురిసెను కన్నులలోన పూలవానలు
విరిసెను నాలోనే ప్రేమ మాలలు
అ. పగలే వెన్నెలమయము ఈ జగమే నందనవనము
నా తలపులు సందె వలపులు నిండే
మోజులు వేసే నాలో
మనసే ప్రేమాలయము అతి సుందర బృందావనము
తొలిచూపుల వలలో కలిసెను మనము

**ఇద్దరు మొనగాళ్ళు** కొంగున జేసుదాసు, జానకి

ప)అ. కొంగున కట్టేసుకోనా ఓ రాజా రాజా రాజా
గుండెలలో దాచేసుకోనా నిను గుండెలలో దాచేసుకోనా
అ. జతలోనే లాలించుకోనా ఓ రాణి రాణి రాణి
వడిలనే లాలించుకోవే ననువడిలోనే లాలించుకోవే
చ)అ. పిలిచే కమలం నీవే వలచిన తుమ్మెద నీవే
నే జుమ్మని వాలుతాను కడుకమ్మగ నవ్వుతాను
ఇద్దరు: పరిమళ మయ్యేది మనమే 2
చ) తీయని పండువు నీవే నాలో వాలే చిలుకను
నను కొసరుతు వూరించావు నవరసమున తేలించావు
ఇద్దరు: నడిరీతుల సోలెది మనమే ॥కొంగున॥





**చిరంజీవులు** కనుపాప ఘంటసాల,పి.లీల

ప)అ. కనుపాప కరువైన కనులెందుకొ
తనవారె పరులైన బ్రతుకెందుకొ
చ)అ. విరజాజిశిలపైన రాలేందుకే- మరుమల్లె కేంధూళికలిసెందుకే
మనసైన చినదాని మనసిందుకే- రగిలేందుకే ॥కను॥
చ)అ. చినదాని మురిపాలు కలలాయెనా- అలనాటి కలలన్ని
కథలాయెనా
తలపోసి తలపోసి కుమిలేందుకా- తనువిందుకా॥కను॥
చ)ఆ. తనవారు తనవారై విడిపోదురే- కనుమూసి గగనానకలిసేరులే
యేనాటికైననే నీ దాననే- నీ దాననే
అ. చిననాటి మనపాట మిగిలేనులే- కలకాల మీగాధ రగిలేనులే

**మల్లీశ్వరి** ఆకాశవీధిలో ఘంటసాల,పి.భానుమతి

ఆ. ఆకాశవీధిలో హాయిగా ఎగిరేవు- దేశదేశాలన్ని తిరిగిచూసేవు
ఏడ తానున్నాడో బావ జాడ తెలిసిన పోయిరావా
అందాల ఓ మేఘమాలా.. అందాల ఓ మేఘమాలా
అ. గగనసీమల తేలు- ఓ మేఘమాల మా ఊరి గుడిపైన
మసలి వస్తున్నావా... మల్లి మాటేదయిన నాతో
మనసు చల్లగ చెప్పిపోవా నీలాల ఓ మేఘమాలా
ఆ. మమత లెరిగిన మేఘమాలా నా మనసును బావకు చెప్పి రావా
ఇన్నాళ్లు నాకళ్లు దిగులుతో రేపగలుఎదురు తెన్నులుచూచెనో
బావకై కనులు కాయలు కాచెనే ॥అందాల॥
అ. మనసు తెలిసిన మేఘమాలా మరువులేనని చెప్పలేవా
మల్లితో మరువలేనని చెప్పలేవా- కళ్ళు తెరచినగాని-కళ్ళు
మూసినగాని మల్లిరూపే నిలిచెనే నా చెంత మల్లెమాటపలికెనే

ఆ. జాలిగుండెల మేఘమాలా- నా బావలేనిదే బ్రతుకుజాలా
కురియునా కన్నీరు గుండెలో దాచుకోని
వానజల్లుగ కురిసిపోవా కన్నీరు ఆనవాలుగా చావగ్రోల

**దేవదాసు** **చెలియలేదు** **ఘంటసాల, కె.రాణి**

ప)అ. చెలియలేదూ-చెలిమి లేదూ
వున్నదంతా చీకటైతే ఉంది నీవేలే- మిగిలిందీ నీవేలే ॥చెలి॥
అ. చెలిమి పోయే చెలువూ పోయే నెలవే వేరాయె
చేరదీసి సేవచేసే తీరూ కరువాయె- నీ దారె వేరాయె ॥చెలి॥
చ)అ. మరపురాని బాధకన్నా మధురమే లేదూ
గతము తలచి వగచేకన్నా సౌఖ్యమే లేదూ
అందరాని పొందుకన్నా అందమేలేదు ఆనందమేలేదు ॥చెలి॥
చ)ఆ. వరదపాలౌ చెరువులైనా పొరల పారేనే
శుగిలి పొగలౌ కొండలైనా పగిలిజారేనే
దారిలేని బాధతోనే ఆరిపోయెనా కథ తీరిపోయెనా ॥చెలి॥

**బాలమిత్రుల కథ** **గున్నమామిడి** **ఎస్.జానకి**

ప) గున్నమామిడి కొమ్మమీద గూళ్ళు రెండుండేవి 2
ఒక గూటిలోన చిలకుండేది ఒక గూటిలోన
కోయిలుండేది ॥గున్న॥
చ1) తీగలాగ అల్లిన చెలిమి తెగుతుందని దిగులుపడి
కొమ్మలిడిన ఆ జంట నక్కగూటే చేరింది
ఒక్కనాడు రామచిలుక ఉప్పు టీ నీడలు జడిసి
కోయిలతో చెప్పలేక గూడు విడిచిపోయింది..
జోడు చెడిపోయిందీ ॥గున్న॥
చ2) చిన్న చిలక ఏదని కన్నతల్లి అడిగితే





కోయిలేమి బదులిస్తుంది కుమిలి కుమిలి యేడుస్తుంది
కోనకోనలో తిరిగి కొమ్మకొమ్మను అడిగి
కొదమ చిలక కనరాకుంటే కోయిలగతి ఏమౌతుంది
గుండెపగలి చస్తుంది

**బావా మరదళ్ళు** **నీలిమేఘాలలో** **ఎస్.జానకి**

ప) నీలిమేఘాలలో గాలికెరటాలలో
నేను పాడే పాట వినుపించునేవేళ ॥నీలి॥
చ1) యే పూర్వపుణ్యమే నీ పొందుగా మారి 2
అపురూపమై నిలిచే నా అంతరంగాన ॥నీలి॥
చ2) నీ చెలిమిలోనున్న నెతాని మాధురులు
నా హృదయ సీమనే మరిపింపజేయు
చ3) అందుకోవాలని ఆనందమే నీవు
ఎందుకో చేరువై దూరమౌతావు ॥నీలి॥

**చందన** **పొన్నపూల** **ఎస్.జానకి**

ప) పొన్నపూల ఉయ్యాల కన్నె వయసే వూగాలా
ఆ పూవులో ఆకాశమే 2
అరికాలికే అందాల అందాల అందాల
చ1) చిలకాలు చిలకాలు చిలకలని అంటారే 2
కాని ఊ- ఆ చిలకలేమున్నాయి పలుకులే
ఉత్తుత్తి పలుకులే
కోయిలలు కోయిలలు కోయిలలు అని అంటారే
కాని- ఊ ఆ కోయిలల కేమున్నాయి పాటలే గాలిపాటలే
ఆ....ఆ....పలుకులనే మించిన కలికితనం ఆ పాటనే
మించిన కమ్మదనం
కలిగిఉన్న కన్నె ఈ వనానికే వన్నె ॥పొన్న॥

చ2 హంసలు హంసలు హంసలని అంటారే 2
కాని ఊ..... ఆ హంసల కేమున్నాయి నడకలే
బుడిబుడి నడకలే
నెమళ్ళు నెమళ్ళు నెమళ్ళు అని అంటారే
కాని ఊ.... ఆ నెమళ్ళకేమున్నాయి కుళుకులె
ఆ- ఆ నడకలనే మించిన వయ్యారం ఆ కులుకులనే
మించిన సింగారం
కలిగిఉన్న కన్నె ఈ వన్నెలకే వన్నె ॥పొన్న॥

**పూజా ఫలం** పగలే వెన్నెల ఎస్.జానకి

ప) పగలే వెన్నెల జగమే ఊయల
కదలే ఊహలకే కన్నులుంటె
చ1) నింగిలోన చందమామ తొంగిచూచె
నీటిలోన కలువభామ పొంగిపూచె
యీ అనురాగమే జీవనరాగమై 2
ఎదలో తేనెజల్లు కురిసిపోగా ॥పగలే ॥
చ2) కడలి పిలువ కన్నెవాగు పరుగుతీసె
మురళిపాట విన్ననాగు శిరసునూపే
యీ అనుబంధమే మధురానందమై 2
ఇలపై నందనాలు నిలిచిపోగా ॥పగలే॥

**రోజుల మారాయి** ఏరువాకా సాగాలోయ్ జిక్కి

ప) కల్లాకపటం కాననివాడా లోకం పోకడ తెలియనివాడా 2
ఏరువాకా సాగాలోయ్ రన్నో చిన్నన్నా
మీ కష్టమంతా తీరునురో రన్నో చిన్నన్నా

54



చ) నవధాన్యాలను గంపకెత్తుకుని చద్దిఅన్నము మూటగట్టుకుని 2
ముల్లుగర్రను చేతపట్టుకుని
ఇల్లాలును నీవెంటబెట్టుకుని ॥ఏరువాక॥
చ) పడమటి దిక్కున గుదేసే ఉరుములు మెరుపులు వానకురిసే
వాగులు వంకలు ఉరవడివేసే ఎండినబీళ్లు చిగుళ్ళువేచే ॥ఏరు॥
చ) కోలేరును సరిజూసి పన్నుకో ఎనపట యెడ్లై దోలుకో
చాలు తప&పక కొంటనుకో విత్తనమ్ము విసిరిసిరి చల్లుకొ
పొలాలమ్ముకుని పోయేవారు టౌన్‌లో మేడలు కట్టేవారు
బ్యాంకుల డబ్బును దాచేవారు నీ శక్తిని గమనించరు వారు
చ) పల్లెటూళ్లలో చెల్లనివాళ్ళు పొలటిక్సులో బ్రతికేవాళ్లు
ప్రజా సేవయని అరచేవాళ్ళు 2
ఒల్లు మరచి చాకిరికి మళ్ళరు ॥ఏరు॥
చ) పదవులు స్థిరమని భ్రమిసేవాళ్ళే ఓట్లు గుంజి
నిను మరిచేవాళ్ళే నీవేదిక్కని వత్తురు పదవోయి
రోజుల మారాయి రోజులు మారాయి
మారాయి మారాయి రోజులు మారాయి ॥ఏరు॥

**పెళ్ళి చేసి చూడు** యేడు కొండలవాడా

ప) యేడుకొండలవాడా వెంకటరమణా 2
సద్దుచేయక నీవు నిదురపోవయ్యా
చ) పాలసంద్రపుటలలు పట్టెమంచముగా
పున్నమి వెన్నెలలు పూలపానుపురా
కనుల నొలికే వలపు పన్నీరు జల్లుగా
అన్ని అమరించెనే అలువేలుమంగా 2
చ) నాపాలి దైవమని నమ్మకున్నానయ్య
నా భాగ్యదేవతా నను మరువకయ్య

బీబీ నాంచారమ్మ పొంచి ఉన్నాదయ్యా
చాటు చేసుకు యెదలో చెంత చెరెదనయ్యా
ఏడుకొండలవాడా వెంకటరమణా
సద్దుచేయక దొంగా నిదురపోవయ్యా

## అంతా మనమంచికే   నేనే రాధనోయీ   పి.భానుమతి

ప) నేనే రాధనోయీ గోపాల 3
అందమైన యీ బృందావనిలో ॥నేనే॥
చ) విరిసిన పున్నమి వెన్నెలలో చల్లని యమునా తీరమునా 2
నీ పెదవులపై వేణుగానమై
పొంగిపోదురా నేనే వేళ 2 ॥నేనే॥
చ) ఆడే పొన్నల నీడలలో నీ మృదు పదముల జాడలలో 2
నేనే నీవై నేనై ఆ... 3
అనుసరింతురా నేనే వేళా 2

## గృహలక్ష్మి   కన్నులే   ఘంటసాల,భానుమతి

ప)అ. కన్నులే నీకోసం కాచుకున్నవి
వెన్నెలలే అందుకుని వేచి యున్నవి
ఆ. ఆ కన్నులే నా కోసం కాచుకున్నవా
వెన్నెలలే అందుకని వేచియున్నవా
ఒంటరిగా నిన్నే నిదురించమన్నవి
కొంటెతనం నిన్నే నిదురించమన్నవి
చ2)అ.అందమైన ఆవేశం ఆగనన్నది
ఆ. ఆ హద్దులోన ఉంటేనే అందమన్నది ॥అంద॥
అ. ఆ తుళ్ళిపడే నా మనసే చల్లబడాలి
ఆ. ఆ చందురుడే నిన్నుగని జాలిపడాలి ॥కన్నులే॥



చ)అ. విరహంలో నా తనువే వేగుతున్నది
తీయని ఆ విరహంలో హాయి ఉన్నది ॥విరహం॥
అ. ఎందుకిలా నన్ను సతాయింతువు నేడు
ఆ. మాటలింక చాలులే మావ వున్నావు
చందమామ ఉన్నాడు

## మట్టిలో మాణిక్యం   శరణం   పి.భానుమతి

ప) శరణం నీ దివ్యచరణం నీ నామమెంతో మధురం
శ్రీ శేషశైలవాసా
చ) భక్తుల బ్రోచే స్వామిని నీవే పేదలపాలిటి పెన్నిధినీవే 2
సకల జీవులను చల్లగ చూసే2
కరుణామయుడవు నీవే ॥శరణం॥
చ) త్రేతాయుగమున శ్రీరాముడివై ద్వాపరమందున గోపాలుడవై
ఈ యుగమందున వెంకటపతివై ఆ ... 2
భువిపై వెలసితి నీవే
నీ ఆలయమే శాంతికి నిలయం నినుసేవించే
బ్రతుకే ధన్యం తిరుమలవాసా శ్రీ వేంకటేశా 2
మా ఇలవేలుపు నీవే ॥శరణం॥

## రాజమకుటం   సడిచేయకోగాలి   పి.లీల

ప) సడిచేయకోగాలి సడిచేయబోకే 2
కడలి ఒడిలో రాజు పవళించెనే ॥సడి॥
చ) రత్నపేటికలేని రారాజు నాస్వామి
మణికిరీటము లేని మహారాజుగా కేమి
చిలికి పరుగులమాని కొలుచుకోరాదే ॥సడి॥
చ) యేటి గల గలలకే ఎగసి లేచెనే

ఆకు కదలికలకే అతని చూసేనే
నిదుర చెదిరిందంటే నే నూరుకోనే ॥సడి॥
చ) పండువెన్నెల నడిగి పాన్పు తేరాదే
ఈద మబ్బులదాగు నిదుర తేరాదే
నిరుల నీవనిపూని విసిరి పోరాదె ॥సడి॥

**మానవుడు దానవుడు** **కంచెకాడ** **యల్.ఆర్.ఈశ్వరి**

ప) కంచెకాడ మంచెకాడ కందిచేమ గుబురుకాడ
యేటికాడ గున్నమామి తోటకాడ సందెకాడ
మాటు వేసాను పొంచి చూసాను దారి కాచాను హో
నీ కోసం నీషోకైన మగసిరి కోసం నీ కోసం 2
చ) చింతల రైక తొడిగి సింహాచలం నేను పోతే
గుంటనక్క గుర్రుమన్నది గుండెల్లోనే జల్లుమన్నది
అప్పుడు నేనేం చేసాను అన్ని దిక్కుల చూసాను
తళుక్కుమని ఒక మెరుపు మెరవగా దౌడుతీసి యిటువచ్చాను
చ) రంగురంగుల కోకగట్టి ఒంగోలుకు నేనుపోతే 2
పొట్లగిత్త ఎదురుపడ్డది గుబులు గుబులై నా మనసు చెడ్డది 2
అప్పుడు నేనేం చేసాను అమ్మమ్మను తలపోసాను
గిత్తను వంచే మొనగాడనని తత్తరపడి ఇటువచ్చాను ॥నీ॥
చ) కన్య సిగలో పూలు పెట్టి వరంగల్‌కు నేను పోతే
కొడెకాడే నన్ను కొట్టెనే వాడా వాడా నవ్వు కట్టెనే
అప్పుడు నేనేమయ్యాను ఆవిరావిరైపోయాను
ఈదోరవయసు నను జతకనివ్వదని ఊరివిడిచి ఊరికొచ్చాను

**ప్రతిజ్ఞాపాలన** **గాలిలోన** **ఎల్.ఆర్.ఈశ్వరి**

చ) గాలిలోన పైట చెంగు గంతులేసేనెందుకో

56



పైటతోటి పడుచుమనసు పరుగుతీసేనెందుకో
కో: వన్నెలచెలి వయ్యారపు చలి వసంతము నిన్నే వరించేనులే
చ) వెనుక ఎవరో నడచినటుల ఉలికి పడతావెందుకో
తిరిగి చూసి ఎవరులేరని కలత చెందుతావెందుకో
కో: అందుకే- అందుకే అందుకే హెూ
ఆ. మనసులోన మనిషి ఎవరు మెదలుతున్నారు ఎందుకో
కో: అందుకే
ఎన్నడెరుగని వింతకోరిక కలుగున్నది ఎందుకొ
అందుకే అందుకే అందుకే ॥గాలి॥

**కథానాయకుడు** **పళ్ళండి** **ఎల్.ఆర్.ఈశ్వరి**

ప) యా యహా పళ్ళండి పళ్లండి పళ్లు జామపళ్ళు
ఆహ పలకమారిన పళ్లు ఆహో చిలకకొట్టనిపళ్లు 2
కలకత్తా జామపళ్లు కంటికి ఇంపయిన పళ్ళు ॥పళ్లండి॥
చ) గట్టితనం తెలుసుకుని ఖరీదెట్టి కొనండి
మెత్తగ ఉన్నాయంటే బొత్తిగ నిలవుండవండీ ॥పళ్లండి॥
రాజమండ్రి నుండి ఇవి రోజు రోజు వస్తాయండి
రేపు మాపని చూస్తే రేటు పెరుగుతుందండి ॥పళ్లండి॥
చ) బత్తాయిలు వీటిముందు బలాదూరయ్యా
రంగుచూస్తే వెనకెవ్వడు పోలేడయ్యా
డాగులేమి పడనివయ్య టక్కులేమి చెప్పనయ్యా
పట్టుకుని చూడకుండా పరుగెత్తె రేమయ్యా ॥పళ్లండి॥

**శ్రీకృష్ణ పాండవీయం** **చాంగురే** **జిక్కి**

ప) చాంగురే చాంగురే బంగారు రాజా చాంగు చాంగురే బంగారురాజా

మజ్జారే మగరేడా మత్తయిన వగరాడా హయ్యారే
హయ్యారే నీకే మనసియ్యాలని ఉందిరా ॥చాంగురే॥

చ) ముచ్చటైన మొలకమీసముంది భళా అచ్చమైనసింగపొగరుంది
బిగిబిగి మేనుంది సొగసులొలుకు మోముంది
నేటి దొరపు అమ్మకునయ్య నీపాటి ఎవ్వరుండుట కల్ల ॥చాంగు॥

చ) పైకున్న మచ్చకంటిచూపు అది చూపుకాదు పచ్చలపిడిబాకు 2
పచ్చలపిడిబాకు విచ్చినపూవురేకు
గుచ్చుకుంటే తెలుస్తుందిరా మనసిచ్చుకుంటే తెలుస్తుందిరా ॥చా॥

చ) గుబులుకొనే కోడెవయలెస్స దాని గుబాళింపు ఇంకా హైలెస్సా
పడుచుదనపు గిలిగింత గడుసు గడుసు పులకింత
ఉండనీయకేమి చేతురా కైదండ లేక నిలువలేనురా ॥చాం॥

## జగదేకవీరుని కథ జలకాలాటలలో సుశీల,లీల,జిక్కి

ప) జలకాలాటలలో కలకలపాటలలో
ఏమిహాయిలే హలా అహ ఏమి హాయిలే హలా
ల ల లా లా లా అహహ

చ) ఉన్నది పగలైనా అహ వెన్నెల కురిసెనే 2
అహ వన్నెచిన్నెల కన్నెమనసులో కన్నెవలపువిరిసే2 ॥జల॥

చ) తీయని రాగమేదో మది హాయిగా పాడెనే 2
తరుణకాలమేలే అది వరునికొరకు పిలుపే 2
అది వరునికొరకు పిలుపే పిలుపే ॥జల॥

## అమాయకురాలు పాడెద పి.సుశీల

ప) పాడెద నీ నామమే గోపాలా హృదయములోనే





పదిలముగానే నిలిపితి నీ రూపమేరా ॥పాడెద॥

చ) మమతలతోనే మాలికలల్లి పిలిచితి నీకోసమేరా
ఆశలతోనే హారతిచేసి పదములు పూజింతురు ॥పాడెద॥

చ) నీ మురళిగానమే పిలిచెరా కన్నుల నీ మోము కదలెనురా
పొన్నలుపూచే బృందావనిలో వెన్నెలు కురిసే యమునాతటిపై
నీ సన్నిధిలో జీవితమంతా కానుక చేసేనురా ॥పాడెద॥

## మూగమనసులు గోదారి గట్టుంది పి.సుశీల

ప) గోదారి గట్టుంది గట్టుమీద చెట్టుంది
చెట్టుకొమ్మన పిట్టుంది పిట్టమనసులో ఏముంది హోయ్

చ) వగరు వగరుగా పొగరుంది పొగరుకుతగ్గ బిగువుంది
తీయతీయగా సొగసుంది సొగసును మించే మనసుంది ॥గో॥

చ) యెన్నలవుందీ యెండుందీ పువ్వుంది ముల్లుందీ
యెది యెవరికి యివ్వాలో యిడమరిసే ఆయిది ఉందీ

చ) పిట్టమనసు పిసరంతయినా ప్రపంచమంతా బాగుంది
అంతు దొరకని నిండు గుండెలో ఎంత తోడితే అంతుందీ

## మంచి మనసులు మావామావా ఘంటసాల, జమునారాణి

ప)అ. మావా(మావా(మావా(- మావా(మావా(మావా(
అప ఏమే ఏమే భామా.... ఏమే ఏమే భామా....

చ1)ఆ.పట్టుకుంటే కందిపోవు పండువంటి చిన్నదుంటె
చుట్టుచుట్టు తిరుగుతారు మరియాదా
తాళి కట్టకుండ ముట్టుకుంటె తప్పుగాదా

అ. వాలువాలు చూపులతో గాలమేసి లాగిలాగి
ప్రేమలోకి దింపుతారు మీరు గాదా
చెయ్యివెయ్యబోతే బెదురుతారు వింతగాదా ॥మావా।

చ2)ఆ. నీవాళ్ళు నావాళ్ళు రాకనే- మనకు
నెత్తిమీద అక్షింతలు పడకనే 2

సిగ్గుదాచి ఒకరినొకరు సిగలు సిగలు గట్టుకుని
టింగురంగమంటూ ఊరు తిరగొచ్చునా
లోకం తెలుసుకోక మగవాళ్లు మసలొచ్చునా ॥మవా॥

ఆ. కళ్ళుకళ్ళు కలుసుకోను రాకముందే
కప్పుకున్న సిగ్గుజారి పోకముందే
మాయచేసి- మరులుగొల్పి 2
మాటలోన మాటగలిపి
మధురమైన మా మనసు దోచవచ్చునా
నీవు- మర్మమెరిగి ఈమాటా అడగవచ్చునా ॥మావా॥

చ3)ఆ. పడుచుపిల్లకంటపడితే వెంటపడుదురు
అబ్బో- వలపంతా వలకబోసి ఆశపెడుదురు
పువ్వు పువ్వుమీద వాలు పోతుతేనెటీగలవంటి
మగవాళ్ల జిత్తులన్ని తెలుసులేవయా
మా పుట్టెముంచు కథలన్నీ విన్నామయ్యా

అ. క్రొత్త క్రొత్త మోజుల్ని కోరువారు
రోజూ- చిత్రంగా వేషాలు మార్చువారు
టక్కరోళ్లుంటారు- టక్కులు చేస్తుంటారు
నీవు చెప్పుమాటకూడ నిజమేనులే ॥ఏమే॥

ఆ. కట్టుబాటు ఉండాలి గౌరవంగ బ్రతకాలి
ఆత్రపడక కొంతకాల మాగుదామయ్యా
భళ్ళున పెళ్లయితే - ఇద్దరికి అడ్డులేదయ్యా ॥మావా॥

**జగదేకవీరుని కథ** **శివశంకరీ** **ఘంటసాల**





ఆ...ఆ....ఆ.....ఆ..... శివశంకరీ శివశంకరీ శివానందలహరి
శివ శంకరీ- శివా- నంద లహరి
చంద్రకళాధరీ ఈశ్వరీ.... కరుణామృతమును కురియజేయుమా
మనసు కరుగగా మహిమ చూపవా
దీనపాలనము సెయవే... శివశంకరీ
శివశంకరీ శివానంద లహరి, శివశంకరీ శివానంద లహరి
చంద్రకళాధరి ఈశ్వరీ, రిరిని ధనిస మపననిస
దనిస దనిస ఓం రీరిపని సనిస రీగసా.....
రీ రీ నిసా రిమపద మననరి నిపదస చంద్రకళాధరీ ఈశ్వరీ
దనిస మపదనిస సరిగమ రిమపని దనిస మపరిరి సరినిస
ముపనిసరీ సననిరిప రిపరిరీ నని
పని పనిమప గమా గనిసా నరిమపానిసా నిమా
చంద్రకళాధరి ఈశ్వరీ చంద్రకళాధరి ఈశ్వరీ....ఆ....
ఆ ఆ ఆ ఆ ॥శివశంకరి॥
దిరి దిరి పోరీయాన
దిరిదిరి దిరి దిరిది నాందిరి దిరిదిరి తోం దిరితోం దిరిదిరి
నాం దిరి దిరి దిరి తోం దిరి తోం
నినిని నినిని దనిస దస మనిస నిస పనిద నిరిరి సనినిసని
పగగ రిదిగనిస పనిని పని
నిసస నిసస నిద దనిని దస
రిరి దద దగరిరి రిదదద దగిరిరి 2 రీగధదద
రీరి రీరి రిరి నిని రీరీరీ నినిని గాగగన రీరీరీదామా....
రీనుని దనిస సనిస మపమరీగా
సారిపస ససమ సారిససస సారీదద పనీసపద సారీతదద
మప మామ పనిదద మపని 2 పదనస సరిదదపద పరిద
పదస సరిద మమమ పపస గగర నినిని ససస
రిరిరి సరి సరి...

**దేవదాసు** **జగమేమాయ** **ఘంటసాల**

సాకి: జగమేమాయ బ్రతుకేమాయ
వేదాలలో సారమింతేనయా ఈ వింతేనయా
చ) కలిమిలేములూ కష్టసుఖాలూ కావడిలో కుండలనీ
భయమేలోయి
కావిడి కొయ్యేనోయ్ కుండలు మన్నేనోయ్ ॥జగ॥
కనుగొంటే సత్యమింతేనయా ఈ వింతేనయా ॥జగ॥
చ) ఆశామోహములు దరిరానికోయీ
అన్యులకే నీ సుఖము అంకితమోయీ
బాధే సౌఖ్యమనే భావన రానీనోయీ
ఆ యెరుకే నిత్యానందము బ్రహ్మానందము ॥జగమే॥

**వెలుగు నీడలు** **పాడవోయి** **ఘంటసాల**

ప) పాడవోయీ - భారతీయుడా
ఆడి-పాడవోయీ విజయగీతిక
నేడే స్వాతంత్ర్యదినం - వీరుల త్యాగఫలం
నేడే నవోదయం- నీదే ॥పాడ॥
చ1) స్వాతంత్ర్యం వచ్చెనని సభలేచేసి
సంబరపడగానే సరిపోదోయి
సాధించినదానికి సంతృప్తి చెంది
అదే విజయమనుకుంటే పొరపాటోయి
ఆగకోయీ భారతీయుడా ॥పాడ॥
చ2) ఆకాశం అందుకొనే ధరలొక వైపు
అదుపులేని నిరుద్యోగ మింకొకవైపు
అవినీతి బంధుప్రీతి చీకటిబజారు
అలుముకొన్న నీదేశం యెటుదిగజారు?
కాంచవోయీ నేటి దుస్థితి





ఎదిరించవోయి ఈ పరిస్థితి
సర్కారునాది నెల్లూరునాది
అన్ని కలసిన తెలుగునాడు మనదే మనదేరా
చ) ప్రాంతాలు వేరైనా మన అంతరంగమొకటేనన్నా
జాతులు వేరుగనున్నా మన భాష తెలుగుభాషన్నా
వచ్చిందన్నా వచ్చాడన్నా ఆ ఆహహ
వరాల తెలుగు ఒకటేనన్నా ॥తెలుగు॥
చ) మహాభారతం పుట్టింది రాజమహేంద్రవరములో
భాగవతం వెలిసింది ఏకశిలానగరంలో
ఈ రెంటిలోనా యేదికాదన్నా 2
ఇన్నాళ్ళ సంస్కృతి నిండుసున్న ॥తెలుగు॥
చ) సిపాయి కలహం విజృంభించి నరసింహులై గర్జించాము
స్వతంత్ర భారత్‌కి జై
గాంధీ నెహ్రూల పిలుపునందుకుని సత్యాగ్రహాలు చేసాము
వందేమాతరం
స్వరాజ్యసిద్ధి జరిగిన పిమ్మట స్వరాష్ట్రమును సాధించాము
జై విశాలాంధ్ర
దేశభక్తిలో తెలుగువారికి ధీటే లేదనిపించాము ॥తెలుగు॥
చ) ఇంటిలోన అరమరికలుంటే ఇల్లెక్కి చాటాలా
కంటిలోన నలకతీయాలంటే కనుగ్రుడ్డు పెరికివేయాలా
పాలుపొంగు మన తెలుగుగడ్డను పగులగొట్టవద్దు
నలుగరిలో మనజాతిపేరును నవ్వులపాలుచెయ్యవద్దు ॥తెలుగు॥

**దేవత** **బొమ్మనుచేసి** **ఘంటసాల**

సాకి: బ్రతుకంతాబాధగా కలలోని గాధగా కన్నీటి ధారగా
కరిగిపోయే తలచేది జరగదూ జరిగేది తెలియదూ
ప) బొమ్మనుచేసి ప్రాణము పోసి ఆడేవు నీకిది వేడుకా

గారిడిచేసి గుండెను కోసి నవ్వేవు ఈ వింత చాలిక ॥బొ॥

చ) అందాలు సృష్టించినావు దయతోనీవు
మరలా నీ చేతితో నీవే తుడిచేవులే ॥అందాల॥
దీపాలు నీవే వెలిగించినావే గాడాంధకారాన నడిచేవులే
కొండంత ఆశ యడియాసచేసి 2
పాతాళలోకాన త్రోసేవులే

చ) ఒకనాటి ఉద్యానవనము నేడు కనము
అదియే మరుభూమిగా నీవు మార్చేవులే ॥ఒక॥
అనురాగ మధువు అందించి నీవు హలహలజ్వాల చేసేవులే
ఆనందనౌక పయనించువేళ 2
శోకాల సంద్రాన ముంచేవులే ॥బొమ్మ॥

## వెలుగునీడలు కలకానిది ఘంటసాల

ప) కలకానిది విలువైనది బ్రతుకు
కన్నీటి ధారలనే బలిచేయకు

చ) గాలివీచి పూవులతీగ నేలవాలిపోగా
జాలివీడి యటులే దాని వదలివైతువా ఓ
చేరదీసి నీరుపోసి చిగురించనీయవా ॥కల॥

చ) అలుముకున్న చీకటిలోనా అలమటించునేల
కలతలకే లొంగిపోయి కలవరించ నేల ఓ....
సాహసమును జ్యోతిని చేసుకుని సాగిపో

చ) ఆ గాధమౌ జలనిధిలోన ఆణిముత్యమున్నదిలే
శోకాల మరుగున దాగి సుఖమున్నదిలే ॥అగాధ॥
ఏది తనంతతానై నీ దరికి రాదు
శోధించి సాధించాలి యదియే ధీరగుణం ॥కల॥





## జరిగిన కథ భలేమంచిరోజు ఘంటసాల

ప) భలేమంచిరోజు పసందైన రోజు
వసంతాలు పూచే నేటిరోజు ఆ....

చ) గుండెలోన కోరికలన్ని గువ్వలుగా ఎగిరినరోజు
గువ్వలైన ఆ కోరికలే గూటిలోన చేరినరోజు
నింగిలోని అందాలన్ని ముంగిటలోనే నిలిచినరోజు॥గుండె॥

చ) చందమామ అందినరోజు బృందావని నవ్వినరోజు
తొలివలపులు చిలికినరోజు కులదైవం పలికినరోజు ॥చంద॥
కన్నతల్లి ఆశలన్ని సన్నజాజులై విరిసినరోజు ॥భలే॥

## అమరశిల్పి జక్కన్న ఈ నల్లని ఘంటసాల

ప) ఈ నల్లనిరాళ్ళలో ఏ కన్నులు దాగెనో
ఈ బండలమాటున ఏ గుండెలు మ్రోగెనో

చ) పాపాలకు తాపాలకు బహుదూరములో నున్నవి
మునులవోలె కారడవుల మూలలందు పడివున్నవి ॥ఈ॥

చ) కదలలేవు మెదలలేవు పెదవివిప్పి పలుకలేవు
ఉలియలికిడి విన్నంతనే-గల గలమని పొంగిపొరలు ॥ఈ॥

చ) పైన కఠినమనిపించును లోన వెన్న కనిపించును 2
జీవమున్న మనిషికన్న శిలలే నయమనిపించును ॥ఈ॥

## దేశద్రోహులు జగమే ఘంటసాల

ప) జగమే మారినది మధురముగా యీవేళ
కలలూ కోరికలూ తీరినవీ మనసారా

చ) మనసాడెనే మయూరమై
పావురములు పాడే యెలా పావురములు పాడె
అదె చేరెను గోరువంక రామచిలక చెంత
అది అందాల జంట

నెవరూ కూరిమి ఈనాడె పండెను
జీవితమంతా చిత్రమైన పులకింత ॥జగమే॥

చ) విరజాజులా సువాసన
స్వాగతములు పలుక సుస్వాగతములు పలుక
తిరుగాడెనే తేనెటీగ తీయదనము కోరి అనురాగాల తేలి
కమ్మని భావమే కన్నీరై నిండెను
ప్రియమగు చెలిమి సాటిలేని కలిమి ॥జగమే॥

## గుండమ్మ కథ మౌనముగా ఘంటసాల

చ) మౌనముగా నీ మనసు పాడిన వేణుగానమును వింటినే
తెలుపక తెలిపే అనురాగము నీ కనులలో కనుగొంటినే
నీ మనసు నాదనుకొంటిలే

చ) కదిలీ కదలని పెదవులలోనే వానలు కురిసెనులే
ఆనందముతో అమృతవాహిని ఒలలాడి మైమరిచితివే

చ) ముసిముసి నవ్వుల మోముగని నన్నేలు కొందునని మురిసితిలే
రుసరుసలాడుచు విసిరిన వాల్జడ వలపు భానమని బెదిరితిలే ॥మౌ॥

## దేవత ఆలయాన ఘంటసాల

ప) ఆలయాన వెలసిన ఈ దేవునిరీతి
ఇల్లాలే ఈ జగతికి జీవనజ్యోతి

చ) పతిదేవుని మరపించే నవ్వులవానా
జీవితమే పండించే పువ్వులతోవా
కష్టసుఖాలలో తోడూ నీడగా
తల్లిని మరిపించే ఇల్లాలి ఆదరణ
మగువేగా మగవానికి మధురభావనా

చ) సేవలతో అత్తమామ సంతసించగా
పదిమందిని ఆదరించు కల్పవల్లిగా ॥సేవ॥





తనయుని వీరునిగా పెంచే తల్లిగా
సతియే గృహసీమను గాచే దేవతగా
సృష్టించెను ఆ దేవుడు తనకుమారుగా ॥ఆల॥

## దాగుడుమూతలు గోరింక ఘంటసాల

ప) గోరింక గూటికే చేరావు చిలకా
భయమెందుకే నీకు బంగారు మొలక ॥గోరింక॥

చ) ఏసీమ దానవో ఎగిరెగిరి వచ్చావు
అలసి ఉంటావు మనసు చెదిరి ఉంటావు
మా మల్లెపూలు నీకు మంచి కథలు చెప్పులే ॥ఏ సీమ॥
ఆదమరచి ఈ రేయి హాయిగా నిదురపో ॥గోరింక॥

చ) నిలువలేని కళ్లు నిదురపొమ్మన్నాయీ
దాగని చిరునవ్వులు వద్దన్నాయీ అబ్బఉండన్నాయి॥నిలు॥
పైట చెంగు రెపరెపలు పదపద లెమ్మన్నాయీ 2
పలుకైనా పలుకవా బంగారు చిలక ॥గోరింక॥

## లక్ష్మినివాసం ధనమేరా ఘంటసాల

ప) ధనమేరా అన్నిటికి మూలం
ఆ ధనము విలువ తెలుసుకొనుట మానవధర్మం

చ) మానవుడే ధనమన్నది సృజియించెనురా
దానికి తానే తెలియని దాసుడాయెరా
ధనలక్ష్మిని అదుపులోన పెట్టినవాడే
గుణవంతుడు బలవంతుడు భగవంతుడురా

చ) ఉన్నవాడు తెలివిగలిగి పొదుపుచేయరా
లేనివాడు ఒడలు వంచి కూడబెట్టరా
కొండలైన కరిగిపోవు కూర్చొనితింటే ॥కొండ॥
అయ్యో కూలిపోవు కాపురాలు ఇది తెలియకుంటే

చ) కూలివాని చెమటలో ధనమున్నదిరా
పాలికాపు కండల్లో ధనమున్నదిరా
శ్రమజీవికి జగమంతా లక్ష్మీనివాసం
ఆ శ్రీదేవిని నిరసించుట తీరని దోషం ॥ధనమే॥

## తోడికోడళ్ళు కారులో షికారు ఘంటసాల

ప) కారులో షికారుకెళ్ళే పాలబుగ్గల పసిడిదానా
బుగ్గమీద గులాబిరంగు ఎలా వచ్చెనో చెప్పగలవా
నిన్ను మించిన కన్నెలెందరో మండుటెండలో మాడుతుంటె
వారి బుగ్గల నిగ్గు నీకు వచ్చి చేరెను తెలుసుకో
కారులో షికారు కెళ్ళే పాలబుగ్గల పసిడిదానా
నిలిచి విను నీ బడాయిచాలు తెలుసుకో ఈ నిజా నిజాలు
చ) చలువరాతి మేడలోన కులుకుతావె కుర్రదానా
మేడకట్టిన చలువరాయి ఎలావచ్చెనో చెప్పగలవా
కడుపుకాలే కష్టజీవులు ఒడలు విరచి గనులు తొలచి
చెమట చలువను చేర్చిరాళ్లను తీర్చినారు తెలుసుకో ॥కారు॥
చ) గాలిలోన తేలిపోయే చీరకట్టిన చిన్నదానా
జిలుగు వెలుగుల చీరశిల్పం ఎలా వచ్చెనో చెప్పగలవా
చిరుగుపాతల బరువు బ్రతుకుల నేతగాళ్ళే నేసినారు ॥కారు॥
చాకిరొకరిది సౌఖ్యమొకరిది సాగవింక తెలుసుకో ॥కారు॥

## బావా మరదళ్ళు పయనించే ఘంటసాల

ప) పయనించే ఓ చిలకా- పయనించే ఓ చిలుకా
ఎగిరిపోపాదైపోయెను గూడు
చ) తీరెను రోజులు నీకీ కొమ్మకు పొమ్మా యీ చోటు వదిలి 2
యెవరికివారే మేదోనాటికి ఎరగము ఎటకో ఈ బదిలీ
మూడు దినాల ముచ్చటయే ఈ లోకములో మనమజిలీ
నిజాయితీగా ధర్మపధాన చనుమా ధైర్యమేతోడు ॥పయ॥





చ) పుల్లాపుడకా ముక్కునకరచి గూడును కట్టితివోయీ 2
వానకు తడిసిన నీ బిగిరెక్కలు ఎండకు ఆరినయివోయి
ఫలించలేదని చేసిన కష్టము మదిలో వేదన వలదోయి
రాదోయీ సిరి నీ వెనువెంట- త్యాగమె నీచేదోడు ॥పయ॥
చ) మరవాలీ నీకులకుల నడుకే మదిలొ నయరాగాలే 2
తీరని వేదన తీయని ముచుగే శిరమున శింగారాలే
ఓర్వలేని ఈ జగతికి నీపై లేవే కనికారాలే
కరిగీ కరిగీ కన్నీరై కడతేరును నీ తలవ్రాతే ॥పయ॥
చ) గోడుమని విలపించేరే నీ గుణము తెలిసినవారు 2
జోడుగ నీలో ఆడిపాడి కూరుము లాడినవారు
ఏరులయే కన్నీరులతో మనసారా దీవించేరే
ఎన్నడో తిరిగి ఇటువిరాకా యెవడే తెలిసినవాడు ॥పయ॥

## పుట్టినిల్లు మెట్టినిల్లు ఇదేపాట ఎస్.పి.బాలు

ప) ఇదే పాట ప్రతిచోటా ఇలాగే పాడుకుంటాను
పలుకలేని వలపులన్ని పాటలో దాచుకుంటాను ॥ఇదే॥
చ) నా పాటవిని మురిసావు ఆపైన నను వలచావు
కలలాగ నను కలిసావు లతలాగ పెనవేసావు
ఒక గానమయి ఒక ప్రాణమయి జతగూడి మనమున్నావు
ఉన్నాము ఉన్నాము
నాడేమి ఉందని భ్రమసేవు నేడేమిలేదని విడిచేవు
ఆ మూడు ముళ్ళను మరచేవు మనసును విరిచేవు
ఈనాడు నను విడనాడిన యేనాటికైనా నను కలిసేవు ॥ఇదే॥

## సుఖదుఃఖాలు మేడంటే ఎస్.పి.బాలు

ప) మేడంటే మేడకాదు గూడంటే గూడూ కాదూ
పదిలంగా అల్లుకున్న పొదరిల్లు మాది 2

చ) నేనైతే ఆకూకొమ్మా తానైతే వెన్నెలరెమ్మ
పదిలంగ వేసి పూసిన పొదరిల్లు మాది ॥గుంత॥

చ)అ. కోవెల్లో వెలిగేదీపం దేవి మాతల్లి
కోవెల్లో తిరిగే పాలగువ్వ నాచెల్లి
గువ్వంటే గువ్వాకాదు గోరువంకగాని
వంకంటే వంకకాదు నెలవంకగాని ॥మేడంటే॥

చ) గోరింక పెళ్ళయిపోయి యే వంకకో వెళ్ళిపోతే
గూడంత గుబులైపోదా గుండెల్లో దిగులయిపోదా॥మేడంటే॥

**నేనంటేనేనే** **ఓ చిన్నదానా** **ఎస్.పి.బాలు**

ప) ఓ చిన్నదానా నన్ను విడిచి పోతావటే
ప్రక్కనున్న వాడిమీద నీకు దయరాదటె
ఒక్కసారి యిటుచూడు మనసువిప్పి మాటాడు
నిజం చెప్పవలెనంటే నీకు నాకు సరిజోడు
గుంతలకిడి గుంతలకిడి గుమ్మ 2

చ) నే చూడనిజాణలేదు భూలోకంలో
కంటికి నచ్చావే చెంతకు వచ్చావే 2
నిలవకుండ పరుగుతీస్తే నీవే చింత పడతావే ॥గుంత॥

చ) బెదిరి బెదిరి లేడిలాగ గంతులెయ్యకే
చేయిపట్టి అడిగినప్పుడు బిగువుచెయ్యకే
రంగుచీర లిస్తానే రవ్వల కమ్మలిస్తానే
దాగుడుమూతలు వదలికౌగలి యిమ్మంటానే ॥గుంత॥

చ) నీ కౌగిలిలో గుంగుమ్మగ రాగం తీస్తా
కారులోన ఎక్కిసా పాయ్.... పాయ్
జోరు జోరుగా నడిపేస్తా
చెంప చెంప రాసుకుంటూ జలసాగా గడిపేస్తా

63



**ఏకవీర** **ప్రతి రాత్రి** **ఘంటసాల,బాలు**

ప్రతిరాత్రి వసంతరాత్రి ప్రతిగాలి పైరగాలి
బ్రతుకంతా ప్రతి నిమిషం పాటలాగ సాగాలి
బ్రతుకంతా ప్రియా ప్రియా పాటలాగ సాగాలి

చ) నీలో నాపాట కదలి నాలో నీ అందె మెదలి
లోలోన మల్లెపొదల పూలెన్నో విరిసి విరిసి
మనకోసం ప్రతి నిమిషం మధుమాసం కావాలి
మన కోసం ప్రియా ప్రియా మధుమాసం కావాలి

చ) ఒరిగింది చంద్రవంక వయ్యారితారవంక
విరజాజి తీగచెంత జరిగింది మావిచెంత
ననుచూచి మనసంతా వనమంతా వలచింది
ననుచూసి ప్రియాప్రియా వనమంతా వలచింది
ప్రతిరాత్రీ వసంతరాత్రీ ప్రతిగాలి పైరగాలి

**గీత** **పూచే పూలలోన** **ఎస్.పి.బాలు**

ప) పూచే పూలలోన వీచే గాలిలోన నీ అందమె దాగెనే
నీ అందెలె మ్రోగేనే ఓ సఖి ఓ సఖి

చ) నా వూహలో నీవు నాలోన దాగేవు 2
నీ వూపిరై నీవు నాలోన సాగేవు
నీవు లేకున్న ఈ లోకము శూన్యమే

చ) ఎన్నో జన్మల బంధము మనది ఎవ్వరు యేమన్న ఇది
వీడనిది నీవు నా గానమే నీవు నా ధ్యానమే
నీవు లేకున్న యీ లోకమే శూన్యము ॥పూచే॥

**చెల్లెలి కాపురం** **చరణ కింకణులు** **ఎస్.పి.బాలు**

ప) చరణ కింకణులు ఘల్లుఘల్లుమన

కర-కంకణములు గలగలలాడగ
అడుగులందు కలహంస లాడగ
నడుములో తరంగములూగగ
వినీల కచబర విరాస బంధువ తనూలలిత చలించిపోగా
ఆడవే మయూరీ నటనమాడవే మయూరీ
నీ కులుకులు గని నా పలుకులు విరియ
నీ నటనను గని నవకవిత వెలయగా ఆడవే మయూరీ

చ) అది యమునా సుందరతీరము
అది రమణీయ బృందావనము
అది చల్లని సైకత వేదిక ఆట సాగెను విరహిని రాధిక
అది రాధమనసులో మాధవుడూదిన
రసమయ మురళీగీతిక
పాలనేత్ర సంప్రభవేత్ జ్వాలలు
ప్రసవరుని దహియింపగా
పతిని కోలువడి రతీదేవి దుఃఖమతియై రోదింపగా
హిమగిరీంద్ర శిఖరాగ్ర తాండవత్
ప్రమధ గణము కనిపించగా
ప్రణయకాల సంకల్పిత భయంకర జలధరాకృతుల
చలిత దిక్తటుల చంకిర దిక్కుల వికృత
కనులలో కనుబొమ్మలలోన
ఘంకృతుల సహస్ర పణసంచిత పూత్కృత్పుల
అధరమ్ములోనపదయుగమ్ములోన గళసీమలోకటికసీమలోన
కళయుగమ్ములోన పదయుగమ్ములోన
నీ తనువులోన అణువణువులోన





అనంత విధముల అభినయించి ఇక ఆడవే ఆడవే

**శ్రీవారు మావారు** **పూలుగుసగుస** **బాలు**

ప) పూలు గుసగుసలాడేనని జతగూడేనని
గాలి యీలలు వేసేనని సైగచేసేనని
అది ఈరోజే తెలిసింది ॥పూలు॥

చ) మబ్బు కన్నెలు పిలిచేనని
మనసు రివ్వున ఎగిరేనని
వయసు సవ్వడి చేసేనని యిప్పుడే తెలిసింది ॥పూలు॥

చ) అలలు చేతులు సాచేనని
మరులు నవ్వులు పూచేనని
నింగి నేలకు తాకేనని నేడే తెలిసింది

చ) పైరు పచ్చగ ఎదిగున్నది- పల్లెపడుచుల వయసున్నది
కొత్తసొగసే రమ్మన్నది- గుండె జల్లున్నది ॥పూలు॥

**ముహూర్తబలం** **బుగ్గగిల్లగానే** **బాలు**

ప) బుగ్గగిల్లగానే సరిపోయిందా
గిలిగిలి నవ్వగానే సరిపోయిందా
కోరుకున్న చిన్నదాని గుండెలోన
యేముందోకొంచమైన తెలుసుకున్నారా

ఆ. ముత్యాల పందిరివేసి రతనాల పీటవేసి
గిలిగిలి నవ్వగానే సరిపోలేదు

అ. మనసే ఒక పందిరి మమతలనే పీటవేసి
మురిపించే చేతులతో మూడు ముళ్లు వేస్తానే
నీ జోడు గూడవస్తానులే-

చ)ఆ. కన్నెపిల్ల వలపంటే వెన్నపూసలాంటిది
కాస్తవేడిసోకిందా కరిగిపోతానంటది బావా
అ. నల్లనల్లని కళ్ళల్లో మెల్లమెల్లగా దాసుకుంటా
వెన్నపూసలాంటి ఆ తలపే వేసి తగులుకుంటది
నా నీడలాగుంది ॥బుగ్గ॥

**తూర్పు పడమర** **శివరంజని** **బాలు**

ప) శివరంజని నవరాగిణీ వినినంతనే తనులోన
అణువణువు కరిగించే అమృతవాహిని
చ) రాగాల సిగలోన సిరిమల్లివి సంగీత గగనాల జాబిల్లివి
సురసురఝురీ తరంగానివి సంహృదయవీణావాణివి
చ) ఆ కనులు పండువెన్నెల గనులు
ఆ కనులు యింద్రనీలాలు జరులు
ఆ వదనం అరుణోదయ కమలం
ఆ అధరం సుమధుర మధుకలశం
చ) జనకుని కొలువున అల్లపసాగె జగన్మోహిని జానకి
వేణుధరుని రథమారోహించిన విదుషీమణి రుక్మిణి
రాశీకృత నవరసమయ జీవనరాగ చంద్రిక
లలిత లావణ్య భయద సౌందర్య లలిత చంద్రికా
రావే రావే నా శివరంజనీ నీవే
రంజనీ నా రంజనీ నా రంజినీ నీవే
నాలో కదిలే నాదావిని నీవే నాదానవి

**జ్యోతి** **సిరిమల్లె పువ్వల్లెనవ్వు** **బాలు**

ప) సిరిమల్లె పూవల్లెనవ్వు- చిన్నారి పాపల్లె నవ్వు
చిరకాల ముండాలి నీ నవ్వు
చిగురిస్తూ ఉండాలి నా నవ్వూ నా నవ్వూ
చ) సిరుగాలి తరగల్లె మెల్లమెల్లగా సెలయేటి నురగల్లె తెలతెల్లగా





చిననాటి కలల్లే తియ్యతియ్యగా
ఎన్నెన్నో రాగాలు రవళింపగా ॥సిరి॥
చ) నీ పెదవిపై నవ్వులే కెంపులు
నీ కనులలో నవ్వు తొలిమెరుపుగా
చెక్కిళ్లపై నువ్వు నునుసిగ్గుగా పరువాల్ని ఉడికించి
ఉడికించగా
చ) నీ నవ్వు నా బ్రతుకు వెలిగించగా
ఆ వెలుగులో నేను పయనించగా
వెలుగుతూ ఉంటాను ఆ దివ్వెగా నే మిగిలి ఉంటాను
తొలినవ్వుగా

**అంతులేని కథ** **తాళికట్టే శుభవేళ** **బాలు**

ప)అ. తాళికట్టు శుభవేళ మెడలో కళ్యాణ మాలా
ఏనాడు ఏ జంటకో రాసి ఉన్నాడు విధి ఎన్నడో
చ) వికటకవిని నేను- వినండి ఒక కథ చెపుతాను
కాకులు దూరని కారడవి- అందులో
కాలం యెరుగని మానొకటి
ఆ అందాల మానులో అ అద్భుతవనంలో
చక్కనీ చిలకలు అక్కాచెల్లెలు పక్కన గోరింకలు
ఓ గోరింకకు ఓ చిలకమ్మకు ఒద్దిక కుదిరేనమ్మా
బావా- రావా- నన్నేలుకోవా ॥తాళి॥
చ) మేళాలు తాళాలే మంగళ వాద్యాలు
మిన్నంటి మోగెనమ్మా
వలపు విమానాల తలపుల వేగాన
వచ్చాయి కాన్కలమా
ఊరేగుదారుల వయ్యారిభామలు వీణలు మీటిరమ్మ

సింగారి భామల ముంగాలి మువ్వలు
ఘల్లున మోగెనమ్మా
చ) గోమాత లేగతో కొండంత ప్రేమతో
దీవించ వచ్చెనమ్మా
గ్రీటింగ్స్ చెప్పిరమ్మా
నాలుగు వేదాలు వల్లించు హరిణాలు
మంత్రాలు చదివేనమ్మా
పట్టపుటేనుగు పచ్చగ నూరేళ్ళు
వర్ధిల్లమనెనమ్మా ॥తాళి॥
చ) చేయీ చేయిన చిలుకాగోరింక శయ్యకు తరలిరమ్మా
చెల్లెలికోసం త్యాగం చేసిన చిలకమ్మా తొలగెనమ్మా
అది చిలుకేకాదని నూతిలో కప్పని జావిగతలచెనమ్మా। ॥తాళి॥

## ఇదికథకాదు అటు ఇటు కాని బాలు

ప)ఆ. ఇటు అటుకాని హృదయంతోటి
ఎందుకురా ఈ తొందర నీకు
అటు ఇటు తానొక ఆటబొమ్మని
తెలిసే ఎందుకు వలచేవు
ఒడ్డున పెరిగే గడ్డిపోచవు
అ. గడ్డిపోచా? నేనా? నేనా హాహాహ
ఒద్దిక నదితో కోరేవు
అ. ఒడ్డున పెరిగే గడ్డిపోచకు
హృదయం ఎందుకు ఉండకూడదు?
ఉందని ఎందుకు ఒప్పుకోరాదు?
రబ్బరు బొమ్మకు రాగం తెలుసు
ఆటబొమ్మకు ఆశలు తెలుసు





అ. సాగరమున్న తీరనిది నీ దాహమురా
కోకిల గానం కాకిపాడితే ద్రోహమురా
అ. నీ మోహమురా
అ. తీగకు పందిరి కావలెగానీ తెలుసా నువ్వే పందిరని
అ. నీటిని చూసి దాహం వేస్తే తేనెకోసం తేటివస్తే
పాపం గీపం అనటం చాదస్తం
అ. నో ఇటీజ్ బ్యాడ్
అ. బట్ అయామ్ న్యూడ్
మోడు కూడా చిగురించాలి మూగమనసు కోరె కోర్కెను
మోసం ద్రోహం అనటం అన్యాయం ॥అటు॥
చ)ఆ. చైత్రములోన చినుకు పడాలని కోరేవు
మార్గశిరమున మండుటెండకయి చూసేవు
అ. బాన్‌లన్ నో సీజన్ ఈ వన్ రీజన్
అ. షటప్ ఉదయం కోసం పడమర తిరిగి
ఎదురు తెన్నులు కాసేరు
అ. ఎండా వానా కలిసొస్తాయి వెలుగు చీకటి కలిసుంటాయి
జరగని వింతలు ఎన్నో జరిగాయి
అ. ఇటీజ్ హైలీ ఇడియట్
ఆ. నో బాస్ ఈజ్ ఇస్‌లీ రొమాంటిక్
పాటపాడిన ముద్దుల బొమ్మ
పకపకనవ్వేవెందుకమ్మా మనసున ఉన్నది
చెప్పేనవ్వమ్మా ॥ఇటు॥

## కల్పన ఒకహృదయంలో బాలు

ప) ఒక హృదయంలో నా హృదయంలో 2
విరిసిన మందారం మెరిసిన సింధూరం
కల్పన అది ఒక కల్పన అది నా కల్పన ॥ఒక॥

చ) తార తారకీ నడుమ ఆవేశం ఎందుకో
పాట పాటకి నడుమ ఆవేశం ఎందుకో ॥తార॥
మనిషి మనిషికి ఆవేశం ఎందుకో
మనసే గుడిగా మనిషికి మడిగా మమత ఎందుకో
మమత ఎందుకో
తెలియని ఆవేదనే ఆలాపనా
తెలుసుకున్న వేదనే కల్పన- అదికల్పన

చ) దివ్వెదివ్వెలో వెలుగు నీరూపం పొందితే
పువ్వుపువ్వునా మధువు నీకోసం పొంగితే ॥దివ్వె॥
కవి మనస్సులో ఉషస్సు కారు చీకటవుతుంటె
మిగిలిన కథలో పగిలిన ఏదలో
ఈ కవిత లెందుకో కవిత లెందుకో ॥తెలి॥

**అమ్మకోసం** **గువ్వలా ఎగిరిపోవాలీ** **బాలు**

ప) గువ్వలా ఎగిరిపోవాలి ఆ తల్లి
గూటికే చేరుకోవాలి

చ1) ఇన్నాళ్ళు రగిలేను చెరసాలలో మూగ
కన్నీళ్ళు మిగిలెను కనుపాపలో
ఆ కన్నీరు తుడిచే పన్నీరు చిలికే
చల్లని ఆ చేయి కావాలి
ఆమె చరణాలపై వాలిపోవాలి ॥గువ్వలా॥

చ2) జగమంత ఒక వింత చదరంగము
పాడు విధియేమొ కనరాని సుడిగుండము
ఆ లోతులు చూసీ, రీతులు తెలిసీ





అలలాగ చెలరేగి పోవాలి నే
నమ్ముకున్న గమ్యం చేరాలి

**సంబరాల రాంబాబు** **మామా** **బాలు**

ప) మామా చందమామా వినరావా నాకథ
వింటే మనసు వుంటే కలిసేవు నా జత

చ) నీ రూపము ఒక దీపము గతిలేని పేదకు
నీ కళలే సాటిలేని మార్గాలు తేమకు
నువులేక నువురాక విడలేవు కలువలు
జాబిలి నీహాయి పాపలకు జోలలు ॥మామా॥

చ) మింటిపైన నీవు కొంటి జాబిలై
అందరికీ వెన్నెల పంచరేయంతా తిరగాలి
ఇంటిలోన నేను ఒంటరిగాడినై
అందరికీ సేవలు చేయ రేయి పగలు తిరగాలి
లేరు మనకు బంధువులు లేరు తల్లిదండ్రులు 2
మనని చూసి అయ్యో పాపం అనేవారు ఎవ్వరు 2 ॥మా

**శారదా** **శారదా** **వి.రామకృష్ణ**

ప) శారదా నను చేరవా2 ఏమిటమ్మా సిగ్గు ఎరుపెక్కేలేతబుగ్గ
ఓ శ్రావణ దీరదా శారదా ॥శారదా॥

చ) ఏమి రూపమిది ఇంద్రాచాపమది
ఏమీ కోపమది చంద్రాచాపమది
యేమి ఆహోయలు కులుకు సేలయేటి పిలుపు
అది ఏమి అడుగు కలహంస నడుగు
హోయ్ యేమి ఆయలు
కలగా కదిలే ఆ అందం

కావాలన్నది నా హృదయం

చ) నీలి కళ్ళతో నా నీడ చూసుకుని
పాలనవ్వులో పూలుదోచుకుని
పరిమళించేనా చెండువోలే విరిదండవోలె
నిను గుండె కద్దుకుని నిండు ముద్దుగొని
పరవశించేనా
అలలై పొంగే అనురాగం
పులకించాలి కలకాలం 2 ॥ఓ శారదా॥

**మనుషులంతా ఒక్కటే** ముత్యాలూ బాలు,సుశీల

చ)అ. ముత్యాలూ వస్తావా అడిగింది ఇస్తావా 2
ఊర్వశిలా ఇటురావే వయారి ఆ లాలాలాలా ॥ముత్యాలూ॥
ఆ. చలమయ్య వస్తాను ఆపైన చూస్తాను 2
తొందరపడితే లాభం లేదయా
చ)అ. నీ జారుపైట ఊరిస్తూ ఉంది నీ కొంటె చూపు కొరికేస్తు ఉంది2
కన్ను కన్ను ఎప్పుడో కలిసింది హో హో
ఆ. అయ్యో యేందయ్యాగోల సిగ్గేమిలేదా నాకెందుకు
ఊరోళ్ళువింటే ఎగతాళి కాదా ఏందయ్యో
నిన్ను నన్ను చూస్తే మరియాదా ॥ముత్యాలూ॥
చ)అ. పర్మినెంటుగాను నిన్ను చేసుకుంటాను అబ్బో
ఉన్నదంతా ఇచ్చేసి నిన్ను చూసుకుంటాను
ఇంటా బయటా పట్టుకుంటాను
ఆ. యేరుదాటి పొయ్యాకతెప్ప తగలవేస్తెను అమ్మమ్మ
ఊరంతా తెలిసాక వదిలిపెట్టి పోతేను
బండకేసి నిను బాదేస్తానయ్యో
రేవులోనా నిను ముంచేస్తానయా ॥ముత్యాలూ॥

68



**మనవూరి కథ** ఆడించు బాలు,సుశీల

ప)అ. ఆడించు ఆడించు జోరుగా అందాల పప్పునూనెగానుక 2
నీ సోకంతా నేను చూస్తుంటా
నీవు పొమ్మన్నా నేను పడిఉంటా అబ్బో
ఆ. ఆడిస్తా, ఆడిస్తా జోరుగా అందాల పప్పునూనె గానుగ 2
చ)అ. మట్టగోచి పెట్టుకుని దిమ్మమీద కూర్చొని
గిత్తమీద చెయ్యేసి తోలుతుంటే ॥మట్ట॥
రంభలాగున్నావు జంబలికిడి పంబలాగున్నావు ఒట్టు అమ్మా 2
కాని ఒకటి నిన్ను విడిచి బతకలేను
చూడకుండ ఉండలేను ॥ఆడించు॥
చ)ఆ. తలకు రంగువేసుకుని మొగలి సెంటు పూసుకుని
మందుకొట్టి నువ్వొచ్చి ఊగుతుంటె
అ. ఎలా ఉన్నానంటావు
ఆ. కోతిలాగున్నావు ముసలితాతలాగున్నావు
ఆశజాస్తి అసలు నాస్తి అరవకుండా ఊరుకో ॥ఆడిస్తా॥
చ)అ. ముత్యాల చెమటపట్టి మురిపాల రైకతడిసి
జారుతున్న కొప్పు నువు సర్దుతుంటే ॥ముత్యాలు॥
బొమ్మలాగున్నావు గుంతలకిడి గుమ్మలాగున్నావు 2
కాని ఒకటి
కస్సు బుస్సు లాడవద్దు నమ్మితేనే నాకు ముద్దు ॥ఆడిస్తా॥

**బుల్లెమ్మా బుల్లోడు** కురిసింది బాలు,సుశీల

ప)అ. కురిసింది వానా నా నాగుండెలోనా
నీ చూపులే ఇల్లుగా ॥కురి॥
అ. ముసిరే మేఘాలు కొసరే రాగాలు ॥కురి॥
చ)అ. అల్లరిచేసే ఆశలు నాలో పల్లవిపాడేను

అ. తొలకరి వయసు గడసరి మనసు నీ జతకోరెను
ఆ. చలిగాలి వీచే గిలిగింత తోచే ॥కురి॥
చ)అ. ఉరకలు వేసే ఊసులు నాలో గుసగుసలాడేను
ఆ. కథలను తెలిపే కాటుక కనులు కైపులు తీసేను
అ. బిగువు ఇంకేల దరికి రావేలా ॥కురి॥

## మట్టిలో మాణిక్యం రింజమ్ ఎస్.పి.బాలు

ప) రింజిమ్ రింజమ్ హైదరాబాద్ రిక్షావాలా జిందాబాద్
మూడు చక్రములు గిరగిర తిరిగితే మోటారు కారు బలాదూర్
చ) అటు చూస్తే చారుమినార్ ఇటు చూస్తె జుమ్మామసీదు
ఆ వంక అసెంబ్లీ హాలు ఈ వంక జూబిలి హాలు
తళతళమెరిసే 2 హుస్సేను సాగరు
దాటితే సికింద్రాబాద్ ॥రింజమ్॥
చ) ఒక తలపై రూమీ టోపి ఒక తలపై గాంధీటోపి 2
క్యాబోయ్ అని అంటాడొకడు యేమోయ్ అని అంటాడొకడు
మతాలు భాషలు వేరైనా 2
మనమంతా భాయి భాయి
చ) ఉన్నవాడికి తింటే అరగదు
లేనివాడికి తిండే దొరకదు
పరుపులున్నా పట్టదు నిదుర కరకు నేలను గురకలు నినరా
హెచ్చుతగ్గులు తొలిగేరోజు 2
ఎపుడొస్తుందో యేమో ॥రింజమ్॥

## మల్లెపూవు మరుమల్లెలకన్నా బాలు

ప) ఓ ప్రియా-మరు మల్లెలకన్నా తెల్లనిది
మకరందం కన్నా తియ్యనిది- మన ప్రణయం అనుకోని
మురిసితిని
అది విషమని చివరకు తెలిసినది ॥ఓ ప్రియా॥
చ) సఖియా ఎంతటి వంచన చేసావు

69



సిరిసందప కమ్ముడు పోయావు విడనాడుట నీకు సులభం
నిను విడువదులే నా హృదయం ॥ఓ ప్రియా॥
చ) తొలిప్రేమ ఫలితం కన్నీరు విరహానికి ఫలితం నిటూర్పు
చెలిచేసిన గాయం మానదులే చెలరేగే జ్వాల ఆరదులే
॥ఓ ప్రియా॥

## సువర్ణ సుందరి జగదీశ్వరా జిక్కిబృందం

కో: ఓం నమశ్శివాయ సిద్ధం నమః ఓం
ప) జగదీశ్వరా పాహి పరమేశ్వరా 2
దేవగిరిజ్వారా శశిధర శేఖరా
నిన్నే శరణంటిరా నీవే గతి అంటిరా ఓ.... ॥జగ॥
చ) భావింతురా పూజ గావింతుదా భక్తి సేవింతురా ఆ 2
వరమీయరా మమ్ము కరుణించరా మమ్ము కరుణించరా
నీదు చరణాలే నెరనమ్మి ఉన్నాముురా
నమ్ముకున్నారా ఓ...... ॥జగ॥
చ) రాగాము మీరా భోగము తీరా సొగసు నీ నటన
భోగులకు సుఖసారముగా శివయోగులకు శాంతి సారముగా
మధుర తర మంజులదిమా నాదము జగముదించగా
ఎలవేగల తలలూగించగా
తధిమి ధిమికి తకతయ్యని ధారితోంసుందరి నినుకవ్వించగా
తన ఉల్లలు ఆనందంచగా
కలిమిని మీరని సుఖం డోలలు ఊగాడగా 2 ॥రాగము॥

## రేచుక్క ఎక్కడిది జిక్కి

ప) ఎక్కడిది అందం ఎవ్వరిని ఆనందం 2
వెలిగే అందం చెలరేగే ఆనందం ॥ఎక్కడిది॥

చ) లోకంలో కన్నెలకు లోపాలులేే చిన్నది 2
మారుని జవరాలికైనా వంకలు జిగివన్నెది 2
వెన్నెల తేవల్లె మెరుపు తేవల్లె 2
యేడు మల్లె పూవు లెత్తుతూగే బంగారు పాప ఎవరో
యేలెవారెవరో యేలే వారెవరో

చ) ఎన్నెన్నో వూహలు కొసరే కోరికవేళ 2
మేల్మేల్ నెయ్యమును మిడిసే వేడుకవేళ 2
చిక్కని మమతల చక్కని గిలిగింతలవేళ 2
ఊహల ఉయ్యాలలో ఊగే బంగారుపాప ఎవరో
యేలె వారెవరో కలలేలే వారెవరో య్లేవారెవరో

## నమ్మిన బంటు తెలతెల జిక్కిబృందం

ప) ఆ తెలతెలవారెను లేవండమ్మ చెలియల్లారా రారండమ్మా2
చ) హే కామాక్షి ఓ మీనాక్షి ఓ విశాలాక్షి
ఓ ముద్దులు చిలికి ముచ్చట గొలిపే
ముగ్గులు తీర్చి దిద్దండమ్మ ॥ముద్దలు॥
చేయి తిరిగిన ఈ విశ్వంలో మన స్త్రీ జాలికి సరి ఎవరమ్మ 2
చ) ఓ - రెక్కలు పటపట కొట్టుచుకోళ్ళు
కొక్కొరొకో అని కూసినవి కో... రెక్కలు
అంబా అంటూ తల్లిపాలకై ఆవుదూడలల్లాడుచున్నవి ॥తెల॥
ఆ. అందెలు మ్రోయగా బిందెతో నీలాటి రేవుకు తరలిరండి
చ) తూరుపుదిక్కున బాలసూర్యుడు
తొంగితొంగి చూచేనమ్మా దొంగచూపు చూచేనమ్మా ॥తూరుపు॥
కలవరపాటున దాగియున్న ఆ కథయేమో అడగండమ్మ ॥తెల॥

## భలే అమ్మాయిలు ఓహో బంగారు జిక్కి

ప) ఓహొ బంగారు చిలకా ఆహా ఎందుకే అలుక
ఇలా మాటాడవు మాటాడవు





చ) చెరువుమీద అలకైతే చెడేదెవ్వరు
ఫలహారం మాని బాధ పడేదెవ్వరు ॥చెరు॥
చిరునవ్వు నవ్వితే రతనాలు రాలునా
ఒక మాటకు వరహాలు ఒలిగిపోవునా
వరా లొలికిపోవునా ॥ఓహొ॥
చ) ఓ.... కనికారం లేదా కన్నెదుట నిలిచినా
అనురాగం రాదా నోరార పిలిచినా
చిరునవ్వు నవ్వితే రతనాలు రాలునా 2
ఒకమాటకు వరహాలు ఒలిగిపోవునా
వరా లొలికిపోవునా ॥ఓహొ॥

## రాజమకుటం ఏటి ఒడ్డున జిక్కి

ప) హేయ్ యేటి ఒడ్డున మావూరు ఎవ్వరులేరు మావారు
యేరుదాటి మావూరుకి వస్తె వెనక్కిపోలేరు
ఇక వెనక్కి పోలేరు హొయ్ ॥ఏటి॥
చ) ముసి ముసినవ్వుల మురిపిస్తా ముద్దల వర్షం కురిపిస్తా 2
వన్నెల చిన్నెల మెరిపిస్తానురా
వస్తాడు మావా కుస్తీ లమావా
నే వలపుల పంటలు పండిస్తానురా ॥హొయి ఏటి॥
చ) ఎక్కడెక్కడో చూడకరా ఈ చక్కని చుక్కను వీడకురా 2
రెక్కలు కట్టుకుని రివ్వున వాలితిరా
ఓ చక్కని మావా ఓ చక్కని మావా
నీ టక్కరి చూపులవల్లో చిక్కితిరా హొయ్ ॥ఏటి॥

## బండరాముడు పూలను కొనరండి జిక్కి

ప) పూలను కొనరండీ ఓ అమ్మల్లారా మాలలు కొనరండి
చ) ఓ.... అమ్మల్లారా పెళ్ళికుమార్తెకు పేరంటాళ్ళకు

విందులు కూర్చే సిరిచేమంతి
సీమంతాలకు సింగారాలకు వరాలిచ్చే పూలసరాలు
నీ విరాళీతీర్చే మల్లెసరాల ॥పూలను॥

చ) ఓ అమ్మల్లారా అల్లరిచేసే చెల్లెలి చేసే చెల్లెవి జడలో 2
ఈ ముళ్ళ గులాబి
అమ్మలు తీర్చిన బొమ్మల కొలువుకు
కలగలిపికట్టిన కదంబమాల ॥పూలను॥

చ) ఓ అమ్మల్లారా తెల్లని నవ్వుల మల్లికలు 2
ఇవి తీయని కలలకు అల్లికలు
పంతాలాడే దంపతులా పొంతలు తీర్చే వన్నెలజాజి
మిము చెంతకుచేర్చే కన్నెగులాబి ॥పూలను॥

## అభిమానం తల్లిని మించిన జిక్కి

ప) తల్లిని మించి ధారుణి వేరేదైవము లేనేలేదుగా
చల్లనితల్లి దీవెనలున్న ఇల్లే స్వర్గముగా ॥తల్లినీ॥

చ) చేరగవచ్చే మేఘునుచూసి కోరిక తీరగా
దరిచేరగవచ్చే మేఘునుచూసి కోరిక తీరగా ।
కడుతీయని పాలు తాగించి గోమాతమాజనని ॥తల్లినీ॥

చ) తీగలనిండే పూచినతల్లి పూవుల తాలితో
అనురాగములొలికే ఆనంద మొసగే భూమాత మా జనని ॥తల్లి॥

చ) ఇంటను వెలసి కంటను మెరిసే ఈశల చీకటి
మా ఇంటను వెలసి కంటెను మెరిసే ఈశుల చీకటి
కలకాలం తాకే నష్టాలు మాకే పాలించు మాజనని

## బ్రహ్మచారి ఏ తోటలో ఘంటసాల,సుశీల

ప) ఏ తోటలో విరబూసెనో ఈ పువ్వు
నా యింటిలో విరజల్లెను చిరునవ్వు

చ) నీ చిరుత నవ్వులు యేమంట పంటలో

71



ఈ చిలిపి కనుల అవి యే వలపు కలలో ॥ఏతోట॥

చ) బ్రహ్మచారినే నాన్నను చేసి పకపక కొంటెగ నవ్వేవు
నీ నవ్వులో యేమున్నదో మైకం

చ) పసిపాపంటే దేముడురా సత్యానికి నువు సాక్ష్యమురా
యెవరో అల్లిన లతకు నువు ఎందుకు పందిరైనావు ॥ఏతోట॥

చ) బ్రహ్మచారినే నాన్నను చేసి పకపక కొంటెగ నవ్వేవు
నీ నవ్వులో యేమున్నదో మైకం

చ) పసిపాంటే దేముడురా సత్యానికి నువు సాక్ష్యమురా
యెవరో అల్లిన లతకు నువు ఎందుకు పందిరైనావు ॥ఏతోట॥

చ) ఈ తోటలో ఒక మాలిక మాలతి
ప్రేమించినది తన దేవుని నమ్మినది
ఈ చిరుత నవ్వులు ఆ జంట పంటలె
ఈ చిలిపి కన్నులు ఆ వలపు కలలే

## సిపాయిచిన్నయ్య నా జన్మ ఘంటసాల

సాకి: నా జన్మభూమి.... భూమి.... భూమి.... 2
నా జన్మభూమి ఎంత అందమైన దేశము
నా యిల్లు అందులోన కమ్మని ప్రదేశము
నాసామి రంగ హొయ్ హొయ్ నాసామిరంగ 2

చ) నడిచే దారిలో నవ్వే పువ్వులు
శాంతి నాదాలతో ఎగిరేపిట్టలు
పచ్చని పంటలు వెచ్చని జంటలు
చల్లని జీవనం ఇదే నవభారతం

చ) బ్రతకాలందరు దేశం కోసము
దేశమంటేను మట్టికాదోయ్ మనుష్యులోయి
స్వార్ధము వంచనా లేనిదే పుణ్యము

త్యాగమూ రాగమూ మిళితమే ధన్యమూవోయ్
నా సామిరంగా ॥జన్మ॥

**మాయా బజార్** **నీవేనా** **ఘంటసాల,పి.లీల**

ఆ. నీవేనా- నీవేనా నను తలచినది నీవేనా నను పిలిచింది
నీవేనా నామదిలో నిలిచి హృదయం కలవరపరచినది
అ. నీవేలే నను తలచినది నీవేలే నను పిలిచినది
నీవేలే నామదిలో నిలిచి హృదయం కలవరపరచినది
చ)ఆ. కలలోనే ఒక మెలుకువగా ఆ మెలుకువలోనే ఒక కలగా
కలయో నిజమో వైష్ణవమాయో
తెలిసీ తెలియని అయోమయంలో
చ) కన్నుల వెన్నెల కాయించి నా మనసున మల్లెలు పూయించి
కన్నులతో మనసును కరిగించి మైమరపించి
నన్నలరించే ॥నీవే॥

**ఇద్దరుమిత్రులు** **పాడవేల** **పి.సుశీల**

పాడవేల రాధికా- ప్రణయసుధాగీతికా
ఈ వసంత యామినిలో- ఈ వెన్నెల వెలుగులో
జీవితమే పులకించగ- ఈ వీణను సరించగ ॥పాడవే॥
గోపాలుడు నిను వలచి- నీ పాటను మది తలచి
యే మూలనో పొంచి పొంచి- వినుచున్నాడని యెంచి
వేణుగానలోలుడు నీ- వీణా మృధురవము వినీ
ప్రియామారగ నిను చేర- దయచేసెడి శుభవేళ ॥పాడవే॥

**జమిందారుగారి అమ్మాయి** **మ్రోగింది** **పి.సుశీల**

మ్రోగింది వీణా- పదే పదే
హృదయంలోన- ఆ దివ్యగానం
అనురాగమై- సాగిందిలే





అధరాలమీద- ఆడింది నామం
కనుపాపలందు- కదిలింది రూపం
ఆ రూపమే- మరీ మరీ నిలిచిందిలే
సిరిమల్లి పువ్వు- కురిసింది నవ్వు
నెలరాజు అందం - వేసింది బంధం
ఆ బంధమే మరీ మరీ ఆనందమె ॥మ్రోగింది॥

**చదువు- సంస్కారం** **దీపానికి** **పి.సుశీల**

ప) దీపానికి కిరణం ఆభరణం
రూపానికి హృదయం ఆభరణం
హృదయానికి ఏనాటికి
తరగని సుగుణం ఆభరణం ॥దీపానికి॥
చ) నిండుగాపారే యేరూ తన నీటిని తానే తాగదు
జగతిని చూసే కన్ను తన ఉనికిని తానే చూడదు
పరులకోసం బ్రతికే మనిషి తన బాగు తానే
కోరడు తనబాగు తానే కోరడు ॥దీపానికి॥
చ) తాజ్‌మహలుతో కురిసే వెన్నెల
పూరిగుడిసెపై కురియదా
బృందావనిలో విరిసే మల్లియ
పేదముంగిట విరియదా
మంచితనమూ- పంచేవారికి
అంతరాలతో పని ఉందా ॥దీపానికి॥
చ) వెలుగున ఉన్నంతవరకే
నీ నీడ తోడుగా ఉంటుంది
చీకటిలో నీవు సాగితే
అది నీకు దూరమౌతుంది
ఈ పరమార్థం తెలిసినవాడే

బ్రతుకు సార్థక మౌతుంది ॥దీపానికి॥

**మంచికుటుంబం** మనసే పి.సుశీల

మనసే అందాల బృందావనం- వేణు
మాధవుని పేరే మధురామృతం
కమ్మని నగుమోము కాంచుటె తొలినోము
కడగంటి జూపైన కడుపావనం ॥మనసే॥
రాధను వకవంక లాలించి- సత్య
భామను మురిపాల తేలించునే
మనసార నెనమ్ము తనవారిని కోటి
మరులందు సుధలందు తనియించునే

**ప్రేమలు- పెళ్ళిళ్ళు** ఎవరున్నారు పి.సుశీల

ఎవరున్నారు పాపా మీ కెవరున్నారు
చీకటి కమ్మిన కళ్ళున్నాయి- కళ్ళలో
కావలసినన్ని కన్నీళ్ళున్నాయి ॥ఎవ॥
చ) కన్నతల్లి వెళ్ళిపోయింది బంధాలన్ని
తెంచుకుని తననుతానే వంచించుకుని
ఉన్న తండ్రి పడి ఉన్నాడు మనసున
చేదు నింపుకుని తనని తానే చంపుకుని
ఈ ఇంటిలోన నేనొక ఇల్లాలినైనా
మీ తల్లిని కాలేనమ్మా, కన్నతల్లిని కాలేనమ్మా ॥ఎవ॥
చ) ఉదయించే కిరణాలై ఎదుగుతున్న పాపలు మీరు
ముసిరే పొగమంచులోన మసకేసి పోతున్నారు
ఏ యింటనైనా ఈ కలతలువున్నా
ముందబలి అయ్యేది పిల్లలే
ఏ పాపమెరుగని పాపలె...... ॥ఎవ॥

73



**మూగనోము** తల్లివినీవె పి.సుశీల

తల్లివి నీవే తండ్రివి - నీవే చల్లగ కరుణించే దైవము నీవే
వేడుకున్న దయదలిచే - వెంకటరమణా।
తోడునీడవై మాపై- చూపుము కరుణా
నీకన్నా మాకెవరూ లేనేలేరు- నీ దీవెనలే మాకు చాలు
వెంకటరమణా, వెంకటరమణా, వెంకటరమణా
గాలిలోన దీపంలా ఉన్నామయ్యా
జాబిల్లి వెలుగులో నిలిచామయ్యా
నీ పూజ కొరకు పూచిన పువ్వులమయ్యా
నీ పాదాలే మాకు శరణు- వెంకటరమణా
వెంకటరమణా- వెంకటరమణా!

**పుట్టినిల్లు-మెట్టినిల్లు** చిన్నారి పి.సుశీల

చిన్నారి కన్నయ్యా- నా ఆశ నీవయ్యా
తొలగాలి మా కలతలు- నీవే
కలపాలి మా మనసులు ॥చిన్నారి॥
మెట్టినింట నిందలపాలై పుట్టినింట చేరాను
కట్టుకున్న పతికే బరువై కన్నీరై కరిగేను
యెంతకాలమో- ఈ వియోగము
ఇంతేనా ఈ జీవితం బాబూ
పంతాలా పాలాయెనా
రామయ్యకు దూరమైన సీతలాగ ఉన్నాను
చిక్కు ప్రశ్న లెన్నో వేసి చిక్కులలో చిక్కాను
బోసినవ్వుతో బుంగమూతితో
మార్చాలి మీ మామను బాబూ
చేర్చాలి మీ నాన్నను ॥చిన్నారి॥

**గాంధీపుట్టిన దేశం** గాంధీపుట్టిన పి.సుశీల

గాంధీ పుట్టిన దేశం
రఘురాముడు యేలిన రాజ్యం
ఇది సమతకు మమతకు సంకేతం
ఇది సమతకు మమతకు సంకేతం
రఘుపతి రాఘవ రాజారాం పతీతపావనసీతారాం
ఈశ్వర అల్లా తేరే నామ్
సభకో సన్మతిదే భగవాన్
భేదాలన్ని మరచి- మోసం ద్వేషం విడిచి
మనిషి మనిషిగా బ్రతకాలి
ఏనాడూ నీతికి నిలవాలీ ॥గాంధీ॥
బాపూ! ఈ కమ్మని వరమే మాకివ్వు
అవినీతిని గెలిచే బలమివ్వు
అవినీతిని గెలిచే బలమివ్వు ॥రఘుపతి॥
ప్రజలకు శాంతి సౌఖ్యం కలిగించే దేశమె దేశం
బానిసభావం విడనాడి యేజాతి నిలుచునో అది జాతి
బాపూ నీ చల్లని బలమివ్వు ॥గాంధీ॥
నీ బాటను నడిచే బలమివ్వు ॥రఘుపతి॥

**బడిపంతులు** మీ నగుమోమూ పి.సుశీల

మీనగుమోమూ నా కనులారా
కడదాకా కననిండూ
ఈ సూత్రముతో ఈ కుంకుమతో
ననుకడతేరీ పోనీండూ
చ) ఉపచారాలే చేసితివో యెరుగక
అపచారాలే చేసితివో





ఒడుదుడుకులలో తోడైఉంటినీ
మీ అడుగున అడుగై నడచితినీ ॥మీ నగు॥
రెక్కలువచ్చి పిల్లలు వెళ్లారూ
రెక్కలు అలసి మీరున్నారూ
పండుటాకులము మిగిలితిమీ
ఇంకెన్ని పండుగలు చూడనుంటిమీ
ఏ నోములు నేనోచితినా
ఈ దేవుని పతిగా పొందితిని
ప్రతిజన్మా మీ సన్నిధిలోనా
ప్రమిదగ వెలిగే వరమడిగితిని ॥మీ నగు॥

**పండంటి కాపురం** మనసా పి.సుశీల

మనసా!కవ్వించకే నన్నిలా యెదురీదలేక కుమిలేను నేనూ
సుడిగాలిలో చిక్కిన నావనూ
ఆనాడు వెన్నెలనై కరిగాను కౌగిలిలోనా
యీనాడు చీకటిలాగా మిగిలాను చీకటిలోనా
నే నోడిపోయి గెలుపొందినామా
గెలిచానని నవ్వానా? యేడ్వనా? ॥మనసా॥
ఎగిసింది కడలికెరటం ఆ నింగి స్నేహం కోసం
యేనాటికైన అవి చేరువౌనా
కెరటానికి నింగికి స్నేహమా ॥మనసా॥
మోముపై ముంగురులేమా పసివాడి మల్లియలాయే
గుండెలోన కోరికలన్నీ కన్నీటి చారికలాయే
యే తీగకయినా కావాలి తోడు
నా జీవితం శాపమా పాపమా ॥మనసా॥

**సతీఅనసూయ** ఆలయమేలా పి.సుశీల

ప) ఆలయమేలా అర్చనలేలా ఆరాధనలేలా
పతిదేవుని పదసన్నిధి మించినది వేరే కలదా
అదే సతి పెన్నిధికాదా అదే పరమార్ధముకాదా ॥ఆలయ॥
చ) యే కొండ కొమ్మపైనో- రాతి బొమ్మలోనో
దైవము దాగెనంటూ తపిచించవేలా
ఆ దైవము నిజముగ ఉంటే- అడుగడుగున
తానే ఉంటే గుడులేల యాత్రలేల ॥ఆలయ॥
చ) పైపైని మెరుగులకోసం భ్రమచెందు గుడ్డిలోకం
మదిలోన వెలిగే అందం గమనించునా
ఈ లోకులతో పనియేమి- పలుగాకులు
యేమంటేమి- నాస్వామి తోడురాగా ॥ఆలయ॥

## పవిత్రబంధం గాంధీపుట్టిన ఘంటసాల

ప) గాంధీ పుట్టిన దేశమా ఇది నెహ్రూ కోరిన సంఘమా ఇది
సామ్యవాదం రామరాజ్యం సంభవించే కాలమా
చ) సస్యశ్యామలదేశం అయినా నిత్యం క్షామం
ఉప్పొంగే నదులు జీవజలాలు ఉప్పు సముద్రం పాలు
యువతుల శక్తికి భవితవ్యానికి ఇక్కడ తిలోదకాలు
ఉన్నది మనకు ఓటు బ్రతుకుతెరువుకే లోటు ॥గాంధీ॥
చ) సమ్మె ఘొరావు దొమ్మిబస్సుల దహనం లూటీ
అధికారంకై పెనుగులాటలో అన్నాదమ్ముల పోటీ
హెచ్చె హింసాద్వేషం ఏమవుతుంది దేశం
చ) వ్యాపారాలకు పర్మిట్ వ్యవహారాలకు లైసెన్స్
అర్హతలేని ఉద్యోగాలకు లంచం యిస్తే ఓ యస్
సిఫార్సు లేనిదే స్మశానమందు దొరకదు రవ్వంత చోటు





పేరుకు ప్రజలకు రాజ్యం పెత్తందార్లకు భోజ్యం ॥గాంధీ॥

## గుండమ్మ కథ ప్రేమ ఘంటసాల,పి.సుశీల

ప) ప్రేమయాత్రలకు బృందావనము నందనవనము ఏలనో
కులుకులొలుకు చెలి చెంతనుండగా వేరే స్వర్గములేలనో ॥ప్రేమ॥
ఆ. తీర్థయాత్రలకు రామేశ్వరమూ కాశీప్రయాగలేలనో
ప్రేమించిన పతి ఎదుటనుండగా వేరే దైవము లేలనో
చ)అ. చెలినగుమోమే చంద్రబింబమై పగలే వెన్నెలకాయగ
సఖినెరచూపుల చల్లదనంతో జగమునే ఊటీ చేయగా
ప్రేమయాత్రలకు కొడైకెనాలు కాశ్మీరాలు ఏలనో ॥కులు॥
చ)ఆ. కన్నవారినేమిరువచేయుచు అన్ని ముచ్చటలు తీర్చగ
పతి ఆదరణే సతికి మోక్షమని సర్వశాస్త్రములు చాటగ
తీర్థయాత్రలకు కైలాసాలు వైకుంఠాలు యేలనో
ఇద్దరు: అన్యోన్యంగా దంపతులుంటే భువికి
స్వర్గమే దిగిరాదా ॥ప్రేమ॥

## విచిత్రదాంపత్యం శ్రీగౌరి గౌరి పి.సుశీల

శ్రీగౌరి శ్రీగౌరియే శివుని శిరమందు
ఏగంగ చిందులు వేసినా ॥శ్రీ॥
సతిగా తన మేను చాలించి
పార్వతిగా మరుజన్మ ధరియించె
పరమేశునిపై తపియించి
ఆ హిరు మేన సగమై బరవశించిన ॥శ్రీ॥
నాగకన్యగా తాను జనియించినా
జగదంబయైనది హైమావతి
సురలోకమున తాను ప్రభవించినా
తరళాత్మయైనది మందాకిని

ఒరిగి ఒరిగి పతిపదములందు
నివసించియుండు గౌరి
ఎగిరి ఎగిరి పతిసిగనుదూకి
నటియించుచుండు గంగ
లలితారాగ కవితాంతరంగ గౌరి
చలిలీజీవన తరంగ రంగ రంగ
ధవళాంశు కీర్తిగౌరి- నససేనమూర్తి గంగ
కల్పాంతమైన- భువనాంతమై
క్షుతియెరుగని మృతియెరుగని నిజమిది
శ్రీగౌరి శ్రీగౌరియే

**ఆత్మబంధువు** **అనగనగా** **ఘంటసాల, సుశీల**

ప) అనగనగా ఒకరాజు అనగనగా ఒక రాణి
రాజు మనసు వెన్న రాణి మనసు మిన్న
అ. ఆ రాజుకు ఏడుగురు కొడుకులున్నారు
వారు చదువు సంధ్యలుండి కూడ చవటలయ్యారు
వట్టి చవటలయ్యారు ॥ఆ రాజుకి॥

చ) పడకమీద తుమ్మముల్లు పరిచెనొక్కరు
అయ్యో ఇంటిదీప మార్పివేయ నెంచెనొక్కడు
తల్లి తండ్రి విషమని నెంచెనొక్కడు
పడుచుపెళ్ళామే బెల్లమని
భ్రమసె నొక్కడు ॥అనగా॥

చ) కొడుకులతో పాటు రాజు కుక్కను పెంచి
ప్రేమతోనే పాలుపోసి పెంపుజేసెను





కంటిపాపకంటె ఎంతో గౌరవించెను
దానిగుండెలోని గూడుకట్టి ఉండసాగెను
తాముండ సాగెను ॥అనగా॥

చ) నాది నాది అనుకున్నది నీదికాదురా
నీవు రాయన్నది ఒకనాటికి రత్నమవునురా
కూరిమిగల వారంతా కొడుకులేనురా

**జీవితం** **మామిడి** **ఎల్.ఆర్.ఈశ్వరి**

మామిడితోపుల్లోనా- మాపటేల మాటేసి
చిక్కుడు పాదూకాడా- చీకటేల పట్టెసి ॥మామిడి॥
చెప్పలేని రుచులెన్నో - చిటికెలోన చూపించి
చెప్పలేని రుచులెన్నో- చిటికెలోన చూపించి
చూపించి?
మాయచేసి పోతివిరో నాగులూ-
నా మాట మరచిపోతివిరో నాగులూ
ఓలమ్మో- ఓలమ్మో-
నినేకావాలని యెన్నుకొంటిని నీ చుట్టూ
నా మనసే అల్లుకొంటిని
రేయైతే నా సొగసే నీకు ముడుపు కడితిని
ఇన్నీ చేసినదాన్ని యేమెరుగని చిన్నదాని
మాయజేసి పోతివిరో నాగులూ
ఓలమ్మో- ఓరినాయనో-
నట్టింట వొంటరిగా కాచుకొంటిని
నడిరాతిరి ఉసురుమంటూ వేచియుంటిని
ఆకుచప్పుడైనా నీ అడుగులే అనుకొంటిని
నిన్నే నమ్మినదాని నీకే- వచ్చినదాన్ని

కాదుమరి
మాయజేసి పోతివిరో నాగులూ-
నా మాట మరచిపోతివిరో నాగులూ
వోలమ్మో- వోరి నాయనో-
తొలినాటి తొందరలు యేమాయెరా
ఆ బులిపాలు మురిపాలు కరువాయెరా
నిద్దరపోతూ ఉన్నా- ఆ ముద్దలే గురుతాయెరా
చిగురాకులాంటిదాన్ని- వగలేని లేనిదాన్ని
మాయజేసి పోతివిరో నాగులూ
నామాట మరచిపోతివిరో నాగులూ
వోలమ్మో- వోరి నాయనో ॥మామిడి॥

## మూగమనసులు ముద్దబంతి ఘంటసాల

ప) ముద్దబంతి పూవులో మూగకళ్ళ ఊసులో
వెనకజనమ బాసలు ఎందరికి తెలుసులే ॥ముద్ద॥

చ) పూలదండలో దారం దాగుందని తెలుసు
పాలగుండెలో ఏది దాగుందో తెలుసునా
నవ్వినా యేడ్చినా కన్నీళ్ళే వస్తాయి
యేకన్నీ టెనకాల యేముందో తెలుసుకో ॥ముద్ద॥

చ) మనసు మూగదేగాని బాసున్నది దానికి
చెవులుండే మనసుకే వినిపిస్తుందా అది
ఎదమీద ఎదపెట్టి సొదలన్నీ ఇనుకో
యినుకొని మనసు ఇంపుగా దిద్దుకో ॥ముద్ద॥

చ) ముక్కోటి దేవతలు మురిసి చూస్తుంటారు





ముందు జనమ బంధాలు ముడియేసి పెడతారు
కన్నీళ్ళ కన్నీళ్ళు కడుపుతీసి దీవెనలు
ఈ మూగమనసుబాసలు మీ ఇద్దరికి సేవలు ॥ముద్ద॥

## అమాయకుడు పట్నంలో ఎల్.ఆర్.ఈశ్వరి

పాట: పట్నంలో శాలిబండ- పేరైనా గోలకొండ
సూపింతు సూపునిండ- ఫిసల్ పిసల్ బండ ॥పట్న॥
అది వంగి వుంటె బలే ఇంపు ఆ హ హ హ
అబ్బా అబ్బా ఆగి వంగి ఉంటె బలె ఇంపు
ఓరచూపు వలవేసి దోరవయసు దోచేసి- ఓర
గులరాళ్ళ నీటిలోన సెలయేటి బాటలోన... గులక
ఒక్కసారి జూదాల సంబరాల చాటుబండ- ఫిసల్
చేపకనుల చిన్నదోయి నీ చేతికైతే చిక్కెనోయ్
అల్లిబిల్లి ఆయినిండా బల్లపరుపు ఆలబండా
అయ్యో అయ్యో బలపరువు ఆలబండా
ఓ బల్లపరవు ఆలబండా ॥పట్న॥

## రౌడీలకు రౌడీలు కలలో ఎల్.ఆర్.ఈశ్వరి

కలలో కనిపించావులే
కసిగా కవ్వించావులే
నీలో ఉషారు తలచుకుంటే
అమ్మామ్మో ఏక సుఖం- అబ్బబ్బో యేం సుఖం ॥అమ్మమో॥
చ) ముద్దముద్దగా నన్ను నిద్దురలేపావు
నా వొళ్ళంతా ఝల్లనిపించీ
ఆహ నవ్వావు
చెంత చేరావు మెల్లగా- చెంపమీటావు చల్లగా

చేయి తగిలింది వలపు రగిలింది
వేడి పెరిగింది హెూ ॥కలలో॥

చ) ఊసులు చెప్పి భాసలతో ఊరించావు
అహా రివ్వున ఎగిరే యవ్వనమంతా దోచావు ॥ఊ॥
లొంగదీశావు తెలివిగా
పొంగిపోయాను ఆశగా
తేనెలూ రేపు తీపి ఘడియల్లో
తెలవారిందహో

## జీవనతరంగాలు నందామయా ఎల్.ఆర్.ఈశ్వరి

ప) నందామాయా
గురుడ నందామయా
ఉందామయా
తెలుసుకుందామయా

చ) మెరిసే సంఘం మేడిపండు - దాని
పొట్టవిప్పి చూస్తెపురుగులుండు
ఆ కుల్లులేని చోటూ యిక్కడే
అనుభవించు రాజా- యిప్పుడే
ఆనందసారం యింతేనయా... నందా

చ) పుట్టినప్పుడూ బట్టకుట్టలేదు
పోయేటప్పుడు అది వెంటరాదు
నడుమ బట్టకడితే నగుబాటు
నాగరీకం ముదిరితే పొరపాటు
వేదాంతసారం యింతేనయా ॥నందా॥

## టక్కరి దొంగ చక్కని చుక్క కిల్లా డి.ఎల్.ఆర్.ఈశ్వరి

ప) కిల్లాడి మావయ్యా నావల్ల కాదయ్యా





అల్లాడి పోతున్నాను చిల్లరి మూకల అల్లరితో

చ) పువ్వులే ముస్తాబై పోతుంటే
గువ్వలే ఎగిరెగిరి వస్తుంటే
కొంటె సోగ్గాడు వెంటపడినాడు
కొంటె సోగ్గాడు వెంటపడినాడు- ఆ తర్వాత...
అయ్యబాబో- అయ్‌బాబో....
చెప్పలేని సిగ్గాయ్యా ॥కిల్లాడి॥

చ) కళ్ళలో అందాలు కనలేవా
గుండెల్లో నాదాలు వినలేవా
జతలేక నిదురయేరాక
ఆయ్‌బాబో ఆయ్‌బాబో నేను

## కంచుకోట అర్ధరేతిరికాడ ఎల్.ఆర్.ఈశ్వరి

ఆ. అర్ధరేతిరి అత్తయ్య నాకు- కలలోకి వచ్చింది మామో
అ. ఎట్టా? మాయమ్మా?
అ. ఆ కలలో నన్ను అనరాని మాటలతో
అదరగొట్టేసింది మామో
అ. కొట్టదూ మరీ?
ఆ: నీ యబ్బ నువ్వున్ను నా కన్న బాబునీ
నట్టేట ముంచారు అంది
అ. నిలువున ముంచారు గదే
అ. ఆ ఉసురు ఫలితంగా నా దేవుడూ నాకు దక్కడంది
అ. పీడాపోయె
ఆ. నా దేవుడూ నాకు దూరమయ్యాడంటే
నాకు దిక్కెవరయ్యో మామో
అ. నే ఉన్నా

ఆ.	కడసారి చూపుగా చూసొస్తా నీదయ నాకుంటె మామో
నువ్వు తలుపులు తీయించు మామో ॥అర్థ॥

**మాయాబజార్** **భళిభళిదేవా** **మాధవపెద్ది సత్యం**

ప)	భళిభళి దేవా బాగున్నదయా నీమాయ
బహు బాగున్నదయా నీ మాయ
చ)	ఒకరికి భేదం ఒకరికి మోదం
సకలము తెలిసిన నీకు వినోదం
నీ వారెవరో పై వారెవరో
ఆ విధికైననూ తెలియదయా
బాగున్నదయా నీ మాయ
చ)	సుఖదుఃఖాలతో గుంజాటనపడు
లోకము నీ చెలగాటమయా
లీలలు మాయలు నీ గుణగాధలు **2**
తెలిసినవారే ధన్యులయా
బాగున్నదయా నీ మాయ ॥భ॥